Pubilshed from Vijayawada
PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




విజయవాడ VIJAYAWADA | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 292 Issue No : 292 | బుధవారం Wednesday | మార్చి 18, 2026 18 MARCH 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

### డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ

# ఏకైక ఎంపీ పుట్టానే..

## ఎక్కడా డ్రగ్స్ నియంత్రించలేదు..

- జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై చర్యలేవి..
- ఆముదాల వలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్
- సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఒక మహిళ మీద దారుణమైన లైంగిక దాడికి పాల్పడితే చర్యలు శూన్యం
- బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్ తీసుకుంటూ హైదరాబాద్‌లో పట్టుబడితే నో యాక్షన్.
- టీటీడీ చైర్మన్ ఒక మహిళను మోసం చేసి వీడియోతోనూ, ఫొటోలతోనూ అడ్డంగా దొరికిపోయినా నో యాక్షన్
- అమ్మాయి కనబడితే కడుపైనా చేయాలి. లేదా ముద్దు అయినా పెట్టాలని బాలకృష్ణ అంటే నో యాక్షన్..
- ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే
- ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను
- అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటాను
- అంతా కలిసికట్టుగా పోరాడుదాం. మనదే విజయం
- జగన్ 2.ఓలో పార్టీ కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం
- సమావేశంలోవైసీపీ అధినేత వైయస్ జగన్

ప్రజాభూమి ప్రతినిధి, తాడేపల్లి : రాష్ట్రానికి సంబంధించిన ఏ ఆదాయం రావడం లేదని లిక్కర్ మాఫియాతో మొదలు పెడితే ఇసుక, మట్టి, మద్యం, సిలికా, క్వార్ట్జి?జ, ల్యాటరైట్, గ్రానైట్, అన్ని వనరులు దోచేస్తున్నా రని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు.



2 పేజీలో..



## ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం భోజనం

### ఆరోపణలు రావడంతో లోకేశ్ ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : మైలవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తారక రామానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. 'భోజనం రోజూ బాగోవడం లేదా? ఆ ఒక్క రోజే బాగోలేదా?' అంటూ విద్యార్థులను ఈ సందర్భంగా ప్రశ్నించారు.

2 లో..

# శభాష్ ఐపీఎస్‌లు..!

- ఇక్కడ కోడిని కోసి రక్తం చల్లితే జైల్
- అక్కడ డ్రగ్స్ వాడినా బెయిల్
- ఐపిఎస్ అంతా ఇండియన్ పోలీస్ సర్వీసే కదా...
- తెలుగు రాష్ట్రాలలో ఈ తేడా ఏమిటీ...!
- భూతులు టిడితేనె నో బెయిల్...
- అక్కడ బాగా బలిసిన పనులకు బెయిల్...
- పార్లమెంట్ సమావేశాలు కాబట్టి బెయిల్ ...
- ఎంపీ అయితే ఎన్ని చేసినా ఏమి కాదా...
- బలిసి నోడు బరితెగించిన బెయిల్ వస్తుంది
- బక్కచిక్కినోడు బాధ చెప్పుకోవాలన్నా భయమే..
- డబ్బున్నోడు ఎన్ని దుర్మార్గపు పనులు చేసినా డోకాలేదు
- పేద వాడు ప్రశ్నించిన కేసులు అరెస్టులు
- ఇదే కదా నేటి బీఎన్ ఎస్ చట్టం
- ఈ దేశ న్యాయశాస్త్రమెంత గొప్పదో
- ఇక డ్రగ్స్ పై దండయాత్ర దండగే కదా..
- చట్టాలు చేసేవారు చల్లటి ప్రాంతాల్లో డ్రగ్స్ సేదతీరవచ్చు
- వారికి ఓటు వేసే వాడు సేద తీరితే సంకెళ్లు..
- ఇదెక్కడి న్యాయం రా అయ్యా..
- మనిషికో న్యాయం ఉంటుందా..
- డబ్బు,హోదా బట్టి న్యాయం మారుతుందా..
- చట్టం, న్యాయం అంగడిలో సరుకు కాదు కదా..
- ఓ ఓటరన్నా మీరు మారాలన్నా..
- ఓ చట్టమా ఏమిటీ ఈ చుట్టరికపు పనులు..

(రామమోహన్ రెడ్డి)

"చట్టానికి కళ్ళు లేవు తమ్ముడు న్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడు చట్టానికి కళ్ళు లేవు తమ్ముడు న్యాయానికి ఇల్లు లేదు ఎప్పుడు ఇక్కడున్నదొక్కటే కొట్టి బ్రతకడం దొంగ దొరై తిరగడం ఋజువయ్యిందే ఇక్కడ సత్యమట వాదమాడి గెలిచిందే వేదమట పిల్లి ఎలుకల నడుమ ఎందుకు సాక్ష్యంఎలుకే పిల్లిని తిందని పెద్దల వాదం..పెద్దల వాదం గుడిసెలోన దొరికిందా సానిదట మేడలోని ఆట నాగరీకమట కూడులేక ఒప్పుకుంటే నేరమట తప్పతాగి విప్పుకుంటే నాట్యమట..అది నాట్యమట ఒకరు నమ్ముకున్న దారి రాదారి ఒకరు ఎంచుకున్న దారి పెడదారి మార్గాలే వేరుగాని గమ్యం ఒకటే



2 పేజీలో..




## అమరావతి గుత్తేదారులకు సులభరీతిన కంకర, ఇసుక, మట్టి

### భూగర్భ వనరులు, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి : అమరావతి పనుల పురోగతిలో అంతర్భాగమైన కంకర , ఇసుక, మట్టి వంటివి గుత్తేదారులకు సులభరీతిన లభించేలా ప్రభుత్వం

2 లో



## క్యూబాలో 5.8 తీవ్రతతో భూకంపం

ప్రజాభూమి ప్రతినిధి, హవానా : క్యూబాలో మంగళవారం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 5.8 తీవ్రతతో నమోదైందని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యుఎస్‌జిఎస్) వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..

2 లో

# టెలికాం 'మాయాజాలం'.. సామాన్యుడి జేబుకు కన్నం!


- ఏడాదికి 12 నెలలు.. రీఛార్జ్‌లు మాత్రం 13..ఇది దోపిడీ కాదా?
- పార్లమెంట్‌లో గళమెత్తిన ఎంపీ రాఘవ్ చద్దా..కంపెనీల గుట్టురట్టు
- ఇన్‌కమింగ్ కాల్స్ నిలిపివేయడంపై ఆగ్రహం..ప్రభుత్వ జోక్యం కోసం డిమాండ్






ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి : దేశంలో ఏడాదికి 12 నెలలు ఉంటాయని మనకు తెలుసు.. కానీ టెలికాం కంపెనీల లెక్క ప్రకారం ఏడాదికి 13 నెలలు! టెలికాం కంపెనీలు సామాన్యుడిని ఏ విధంగా దోచుకుంటున్నాయో ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా పార్లమెంట్ సాక్షిగా ఎండగట్టారు. రాజ్యసభలో ఆయన చేసిన ప్రసంగం ఇప్పుడు కోట్లాది మంది మొబైల్ వినియోగదారుల గొంతుకగా మారింది. డిజిటల్ ఇండియాలో మొబైల్ అనేది విలాసం కాదు, కనీస అవసరమని..కానీ కంపెనీలు దానిని ఆదాయ వనరుగా మార్చుకుని ప్రజలను పీడిస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

2 లో



## దివ్యాంగులకు దివ్యమైన కానుక

- నేడు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్రమంతటా దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం
- 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు
- 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' విస్తరణ
- వెంట వచ్చే సహాయకులకు ఛార్జీల్లో 50 శాతం రాయితీ
- 12.76 లక్షల మంది దివ్యాంగులు, సహాయకులకు లబ్ది
- ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.207 కోట్ల వ్యయం
- ప్రతీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల చేతుల మీదుగా పథకానికి శ్రీకారం

వివరాలు 2లో..


# నది గర్భంలోకి రహదారి

ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి : గోదావరి నదిలోకి నేరుగా రహదారులు నిర్మించి యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని ప్రజలు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ కేంద్రం కొవ్వూరు లోను, కొవ్వూరు రూరల్ , తాళ్లపూడి మండలాల్లో నిర్వహిస్తున్న ఇసుక రీచ్ లలో జరిగే అక్రమాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా మైనింగ్, ఇరిగేషన్

- రాత్రి పగలు ఇసుక అక్రమ రవాణా
- ఇసుక అక్రమాలు ఆపండి,
- మద్యం అధిక ధరలు నియంత్రించండి
- పీ.జీ.ఆర్.ఎస్.ద్వారా ఫిర్యాదులు

2 పేజీలో..



ప్రజాభూమి

బుధవారం, మార్చి 18, 2026 

# సంపాదకీయం

## సమాజానికి చీడలా.. డ్రగ్స్ మహమ్మారి !



ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది.గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఏ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికి తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌశిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశచర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

## అమరావతి గుత్తేదారులకు సులభరీతిన కంకర, ఇసుక, మట్టి

అన్ని చర్యలు తీసుకుంటున్నదని భూగర్భ వనరులు, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి , తిరుపతి ఆర్థిక మండలి సిఇఓ ముఖేష్ కుమార్ మీనా అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు అదేశాల మేరకు అన్ని రకాల మైనింగ్ అనుమతుల విషయంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనల సరళీకరణను కూడా చేపట్టామన్నారు. సిఆర్డిఎతో కలిసి అమరావతి నిర్మాణ పనులకు సంబంధించి ప్రధాన గుత్తేదారులుగా ఉన్న ఎల్ అండ్ టి, మేఘా, ఎన్ సిసి, బిఎస్ సిపిఎల్, ఆర్ విఆర్ సంస్థల ప్రతినిధులతో మీనా మంగళవారం సచివాలయం వేదికగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ గుత్తేదారుల ఆకాంక్షల మేరకు సాధ్యమైనంత తక్కువ దూరంలోనే ఈ వనరులు లభించేలా చర్యలు చేపట్టామన్నారు.రానున్న రోజుల్లో ఇంకా ఎంతమేర గ్రావెల్ , మట్టి, ఇసుక వంటివి అవసరం అవుతాయన్న దానిపై అంచనాలు సమర్పిస్తే తదనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేస్తామని వివరించారు. కృష్ణా జిల్లాలో అటవీ అనుమతుల పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుత్తేదార్లు మీనా దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ బాలాజీ నుండి వివరాలు తీసుకున్నారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపవలసిందేనని, సమస్యల పేరిట పనులు అగేందుకు వీలు లేదని స్పష్టం చేసారు. కలెక్టర్ల సదస్సులో సిఎం ఏమి సూచించారన్న దానిని పరిగణన లోకి తీసుకోవాలని, సమస్యలకు పరిష్కారం చూపేందుకే మనం ఉన్నామన్న విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. సిఆర్ డిఎ కమీషనర్ కన్నబాబు మాట్లాడుతూ మంచి మెటిరియల్ లభించాలంటే కొన్ని సందర్భాలతో దూరం వెళ్లవలసి రావాచ్చని గుత్తేదార్లు సహకరించాలని తెలిపారు. గుత్తేదార్లు మాట్లాడుతూ గతంతో పోల్చితే అనుమతులు వేగవంతం అయ్యాయని సంతోషం వ్యక్తం చేసారు. తమకు అవసరమైన కేటాయింపులు జరుగుతున్నాయని వివరించారు. సమావేశంలో భూగర్భ వనరులు, గనుల శాఖ సంచాలకులు చంద్రశేఖర్ , సమీప జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు ఈ హైబ్రిడ్ సమావేశంలో పాల్గొన్నారు.

## క్యూబాలో 5.8 తీవ్రతతో భూకంపం

క్యూబాలో మైసి పురపాలక సంఘానికి దక్షిణ- నైరుతి దిశలో సుమారు 49 కిలోమీటర్ల దూరంలో 11.6 కిలోమీటర్ల (7.2 మైళ్ల) దూరంలో మంగళవారం తెల్లవారుజామున 12.28 గంటలకు భూకంపం సంభవించినట్లు యుఎస్‌జిఎస్ తెలిపింది. ఈ ఘటనలో ఆస్తి, ప్రాణ నష్టాలకు సంబంధించి సమాచారం లేదు. అయితే యుఎస్‌జిఎస్ ఆస్తి, ప్రాణ నష్టాలకు సంబంధించిన స్థాయిని గ్రీన్‌గా పేర్కొంది. అంటే నష్టం స్థాయి తక్కువ అని అర్థం.

# డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఏకైక ఎంపీ పుట్టానే..

మంగళవారం వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ" అధిక ధరలకు పీపీఏలు. అమరావతిలో రూ.11 వేలకు చదరపు అడుగు నిర్మాణం చేస్తున్నారు. ఇక ప్రభుత్వ భూములను పప్పు బెల్లాలకు ఇచ్చేస్తున్నారు. మరి ప్రభుత్వానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది? అంతా వారి జేబు నింపుకోవడం తప్ప అందుకే రాష్ట్ర ఖజానా దిగజారిపోతూ, రాష్ట్ర పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ఈ మధ్య కాలంలో చూశాం. టీడీపీ ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్. డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఏకైక ఎంపీ. ఆయనే మొదటి సభ్యుడు. పార్లమెంటు చరిత్రలో గతంలో అది లేదు.

ఇది చంద్రబాబు అనుసరించే వైఖరితో మొదలైంది కాదు. ఇది కేవలం పుట్టా మహేష్‌తో మొదలు కాలేదు. గతంలో చాలా జరిగాయి. చంద్రబాబు ఏం చర్యలు తీసుకున్నాడు? ఏం చేశాడు? అని చూస్తే, ఎక్కడా డ్రగ్స్ నియంత్రించలేదు. అందుకే విపరీతంగా అరాచకాలు. రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్.. తనపై అత్యాచారం చేశాడని, ఆపై మోసం చేశారని బాధితురాలు నేరుగా ముఖ్యమంత్రికి, పోలీసులకు స్వయంగా ఫిర్యాదు చేసింది. చంద్రబాబూ ఏం చర్యలు తీసుకున్నావు అని అడుగుతున్నా. నో యాక్షన్. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్ మీద వేధింపులకు పాల్పడ్డ ఆముదాల వలస టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్ మీద చంద్రబాబూ ఏం చర్యలు తీసుకున్నావు?. నో యాక్షన్. మహిళలతో అశ్లీలంగా వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ మీద ఏం చర్యలు తీసుకున్నావు?. నో యాక్షన్. టీడీపీకి చెందిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఒక మహిళ మీద దారుణమైన లైంగిక దాడికి పాల్పడితే ఈ చంద్రబాబుగారు ఏం చర్యలు తీసుకున్నారు?. నో యాక్షన్. మహిళా ఉద్యోగి మీద లైంగిక వేధింపులకు పాల్పడ్డ మంత్రి సంధ్యారాణి పీఏ. అక్కడా నో యాక్షన్. ఎమ్మెల్యేలు, ఈ లీడర్ల కథ దేవుడెరుగు.. కనీసం పీఏల మీద చర్యలు తీసుకోలేకుండా ఉన్నాడు. పైగా బాధితురాలు మీద కూడా తప్పుడు కేసు, ఉల్టా కేసు పెట్టారు. అంతెందుకు ప్రస్తుత టీటీడీ చైర్మన్ ఒక మహిళను మోసం చేసి వీడియోతోనూ, ఫొటోలతోనూ అడ్డంగా దొరికిపోయినా చంద్రబాబు ఏం చేశాడు?. నో యాక్షన్. బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్ తీసుకుంటూ హైదరాబాద్‌లో పట్టుబడితే నో యాక్షన్.

చంద్రబాబు కొడుకు స్విమ్మింగ్‌పూల్ వద్ద తాగుతూ, అమ్మాయిలతో డ్యాన్స్. నో యాక్షన్. ఇంకా చంద్రబాబునాయుడు బావమరిది, బాలకృష్ణ ఏమన్నాడు. అమ్మాయి కనబడితే కడుపైనా చేయాలి. లేదా ముద్దు అయినా పెట్టాలి. ఆయన అంత దారుణంగా మాట్లాడితే, చెంప పగలగొట్టకుండా.. హాహా అని నవ్వుకున్నారు.

వీటన్నింటి మీద తగిన చర్య తీసుకోని చంద్రబాబుగారు ఇంకా ఏమన్నారు? తాను అవన్నీ చిన్నప్పుడే చేశానని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వ మైండ్‌సెట్ సరిగ్గా లేదు. విద్యా రంగాన్ని నాశనం చేశారు. ఇంగ్లిష్ మీడియమ్ తీసేశారు. విద్యాదీవెన, వసతి దీవెన లేవు. రైతులకు పెట్టుబడి సాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు. గిట్టుబాటు ధర లేదు. పేదలకు ఉచిత వైద్యం లేదు. ఆరోగ్యశ్రీ గాలికెగిరిపోయింది. నెట్‌వర్క్ ఆస్పత్రులు వైద్యం చేయడం లేదు. రూ.6 వేల కోట్లకు పైగా బకాయి పడ్డారు. వీరి మైండ్‌సెట్ పేదలు,

అక్క చెల్లెమ్మలకు మంచి చేయాలని కాదు. చివరకు మహిళలకు సున్నా వడ్డీ కూడా చంద్రబాబు ఎగ్గొట్టాడు. మనం అమలు చేసిన చేయూత, ఆసరా, సున్నా వడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, తోడు, చేదోడు ఏదీ కనిపించడం లేదు. 31 లక్షల ఇళ్ల పట్టాలు, 20 లక్షల ఇళ్ల మంజూరు. 10 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం. ఇప్పుడు ఏవీ లేవు. అంతా దోచుకో. తినుకో. పంచుకో. ఎక్కడికక్కడ యథేచ్ఛ దోపిడి తప్ప. ఈ ప్రభుత్వంలో చూస్తుండగానే మూడు బడ్జెట్లు అయిపోయాయి. ఇంకా మిగిలింది రెండు బడ్జెట్లు మాత్రమే. ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబును తిడుతున్నారు. చూస్తుండగానే మరో ఏడాదిన్నర గడుస్తుంది. ఆ తర్వాత నా పాదయాత్ర మొదలవుతుంది. ఏడాదికి పైగా నేను ప్రజల్లో ఉంటాను. మీరూ ప్రజలతో మమేకం కండి. వారి సమస్యలపై పోరాడండి.

రాబోయేది మనందరి ప్రభుత్వం. జగన్ 2.ఓ లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని, ప్రతి ఒక్కటీ వారి ద్వారానే అమలు చేస్తామని" వైయస్ జగన్ వివరించారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పార్టీ ఇంఛార్జ్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఎమ్మెల్యే. ఒంగోలు నియోజకవర్గం పార్టీ ఇంఛార్జ్ చుండూరి రవిబాబుతో పాటు, జిల్లాలో పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శభాష్ ఐపీఎస్‌లు..!

"అని ఆనాడే ఐదు దశాబ్దాల క్రితం సినిమా పాట రూపంలో పేద ధనిక మధ్య సహజ న్యాయం ఏ విధంగా ఉంటుందని చూపించారు ఆనాటి దర్శక నిర్మాతలు. నేడు అది నిజము కాదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎందుకిలా చెప్పాల్సిన అవసరం ఉందని అంటే ఉభయ తెలుగు రాష్ట్రాల లోనే కాకుండా జాతీయ మీడియా సైతం కోడై కూస్తున్న మొయినా బాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ పార్టీ లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ వ్యవహారం పట్ల తెలంగాణ పోలీసు వ్యవహరించిన తీరే అందరిని సంబ్రమాచ్చర్యం కలిగిస్తోంది. ఈ యావత్ దేశం డ్రగ్స్ కొకయిన్ ఇంకా అనేక ప్రమాదకరమైన మత్తు పదార్థాల పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఈ దేశ ప్రజానీకానికి అవసరమైన చట్టాల రూప కల్పనలో క్రియాశీలక పాత్ర పోషించాల్సిన ఒక పార్లమెంటీరియన్ పామ్ హౌస్ లో తప్ప తాగి డ్రగ్స్ సేవిస్తుండగా పోలీసులు దాడి చేయబోగా పోలీసులపైనే ఎదురు కాల్పులకు దిగిన సంఘటన లో భాగస్వామ్యం అయ్యినందుకు ఈ దేశం సిగ్గుతో తలదించుకునేలా ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తమ ప్రాంత ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో లేవనెత్తి ఫలితాలను అందించి తమ ప్రాంత అభివృద్ధి కి బాటలు వేస్తారని కలలు గన్న ప్రజలకు ఈ ప్రజాప్రతినిధులు ఏమని సమాధానం చెబుతారన్న ప్రశ్న మేధావి వర్గాల నుండి వ్యక్తమవుతోంది. తాను ఏ తప్పు చేయలేదని తనను కావాలనే ఇరికించారని చెప్పుకొస్తున్నప్పటి పుట్టా మాటలలో నిజమెంత అన్న ప్రశ్న కూడా ఉత్పన్నమవుతోంది. తాను ఉన్నత చదువులు చదివి వేల కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించిన మేధావి ఒక పార్లమెంట్ సభ్యుడు గా ఎన్నిక కాబడిన తరువాత కూడా తన తప్పేమీ లేదని అనడం నిజమని నమ్మడానికి వీలవుతుందా అన్న కొత్తరకపు ఆలోచనలు పుట్టుకొస్తున్నాయి. మరి ఈ దేశ అత్యున్నత సర్వీస్ ద్వారా ఎంపిక కాబడిన ఐపీఎస్ లు అడ్డదారులు తొక్కుతున్నట్లేనా అంటే అది ఎంత మాత్రం కరెక్ట్ అని చెప్పేదేవరు అన్న విషయం కూడా ఇక్కడ చర్చ కు దారి తీస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో భూతులు తిట్టినందుకు బెయిల్ కూడా రానివ్వకుండా కేసులు నమోదు ఆవుతున్నాయి. కోడి రక్తంతో పోస్టర్లకు పూస్తే వెన్నుపూస విరిగే విధంగా లాఠీకి పనిచెబుతున్న సంఘటనలు బోలెడు ఉన్నాయి. ఒక పేదవాడు ఒక చిన్న తప్పు చేస్తే నే పెద్ద శిక్ష వేస్తున్న నేటి పరిస్థితులలో ఒక బలిసినోడు బలు పెక్కి బరితెగించి భయంకరమైన తప్పులు చేస్తే బెయిల్ ఇచ్చి పంపితే న్యాయమన్నది అంగడిలో సరుకు అయ్యిందా అన్న మీమాంసకు ప్రజలు ఎందుకు రాకూడదో ఈ ప్రభుత్వ పెద్దలు సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చట్టం, న్యాయం, ధర్మం వేర్వేరు అర్థాలను కలిగి ఉన్నా, సమాజ నియంత్రణకు అవసరమైన మూలస్తంభాలు. చట్టం అనేది ప్రభుత్వం రూపొందించిన నియమాలు, న్యాయమంటే చట్ట ప్రకారం జరిగే వాస్తవిక తీర్పు, ధర్మమంటే నైతికతతో కూడిన సరైన ప్రవర్తనను సూచిస్తాయి. చట్టం మనిషి ప్రవర్తనను నియంత్రిస్తే, న్యాయం హక్కులను కాపాడుతుంది, ధర్మం మానవత్వాన్ని నిలబెడుతుంది. మరి చట్టం ధర్మం,న్యాయం అనేవి ఎక్కడ పనిచేస్తున్నాయన్నదే డాలర్ల ప్రశ్న. నేరం చేసిన వాడు లేదా తప్పు చేసిన వ్యక్తిని నేరస్థుడు అపరాధి, లేదా దోషి అని పిలుస్తారు. చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడిన వ్యక్తి, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తించిన వ్యక్తిగా వీరు పరిగణించబడతారు. నేరం చేసిన వారు ఎంతటివారైనా చట్టం నుండి తప్పించుకోలేరని, వారికి శిక్ష పడుతుందని చట్టపరమైన నియమాలు ఉన్నాయి. వంద మంది దోషులు తప్పించు కున్నా ఒక నిర్దోషి కి శిక్ష పడకూడదన్న భారతీయ న్యాయ శాస్త్రం ప్రకారం ఇక్కడ నేరం చేయక పోయిన నేరమయ పాత్రలో ఉండటం కూడా పెద్ద నేరమే కదా. ఇన్ని కోణాల్లో ఉన్నా ఈ కేసు రాజకీయ, ఆర్థిక, అంగ బలం తో ఎటువైపు తిరుగుతుందో వేచి చూడాల్సిందే.

# దివ్యాంగులకు దివ్యమైన కానుక

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు ఉగాది కానుక ప్రకటించింది. ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకానికి బుధవారం అమరావతిలో శ్రీకారం చుడతారు. అలాగే ప్రతీ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే దివ్యాంగ శక్తిని ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అండగా ఉంటుందని మరోసారి నిరూపించింది. గతేడాది డిసెంబర్ 3న నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మాటిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఈరోజు ఆ మాట నిలబెట్టుకున్నారు.

**'స్త్రీశక్తి' బస్సులే 'దివ్యాంగ శక్తి'కి వర్తింపు**

ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లకు, 100 శాతం మూగ, చెవిటి వారికి, అలాగే 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్నవారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది. అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం, లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అంటే దివ్యాంగులు ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేసే వెసులుబాటు లభించింది. అంతేకాదు, వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.

**4 నుంచి 21 వర్గాలకు పథకం విస్తరణ**

ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించింది. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది. ప్రస్తుతం 1.71 లక్షల దివ్యాంగులకే లబ్ది చేకూరుతుండగా... పథకం విస్తరణతో ఇకపై 11.16 లక్షల మంది దివ్యాంగులకు ప్రయోజనం కలుగుతుంది. వీరిలో పురుషులు 6.86 లక్షల మంది ఉన్నారు. అలాగే ఇప్పటివరకు 33,800 మంది సహాయకులకే రాయితీ లభిస్తుండగా... ఇకపై 1.60 లక్షల మంది సహాయకులకు 50 శాతం రాయితీ లభించనుంది. దీంతో ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందే మొత్తం లబ్దిదారుల సంఖ్య 2.05 లక్షల నుంచి 12.76 లక్షలకు పెరిగనుంది.

**7,264 బస్సుల్లో ఉచిత ప్రయాణం :** ఈరోజు నుంచి స్త్రీ శక్తి పథకం వర్తించే 7,264 బస్సుల్లో దివ్యాంగులు కూడా ఉచితంగా ప్రయాణించవచ్చు. ఏపీఎస్ ఆర్టీసీలో సుమారు 73 శాతం బస్సులకు ఈ పథకాన్ని వర్తింప చేశారు. ఇప్పటికే దివ్యాంగులు, వారి సహాయకులకు 3 సంవత్సరాల కాలానికి ఇచ్చిన పాసులు ఈ కొత్త పథకం ద్వారా ఉచిత ప్రయాణం చేసేందుకు ఉపయోగపడతాయి. ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్లలోని 134 కౌంటర్లలో దివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్స్‌ను సదరం యాప్‌తో అనుసంధానిం చినందున ఫిజికల్ సర్టిఫికేట్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారు.

**ఏడాదికి రూ.207 కోట్ల వ్యయం :** ఈ పథక అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం రూ.207 కోట్లు సబ్సిడీ అందిస్తుంది. దివ్యాంగుల్లో సామాజిక భాగస్వామ్యాన్ని పెంచేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ఇది. స్త్రీ శక్తి పథకంతో రాష్ట్రంలో మహిళలకు ఆర్థిక వెసులు బాటు, సాధికారత కల్పించింది. గతేడాది ఆగస్ట్ 15న స్త్రీశక్తి పథకం ప్రారంభిస్తే... ఈ మార్చి 15 నాటికి... అంటే 7 నెలల్లో 52 కోట్ల ప్రయాణాలు మహిళలు ఉచితంగా చేశారు. దీనికి ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1,826 కోట్లు రాయితీ భరించింది. మహిళల ఉచిత ప్రయాణాలకు రోజుకు ప్రభుత్వం రూ.8.57 కోట్లు ఖర్చు పెడుతోంది. సగటున 24.38 లక్షల మంది స్త్రీ శక్తిని రోజూ వినియోగించుకుంటున్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే ప్రతీ వందమందిలో 37 మంది మగవాళ్లు ఉంటే, 63 మంది మహిళలే ఉంటున్నారు. ఇది స్త్రీ శక్తి పథకం ఎంతలా సూపర్ హిట్ అయ్యిందో చెబుతోంది. దివ్యాంగ శక్తి కూడా ఇంతే ఆదరణ పొందుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. దివ్యాంగులకు సమాజంలో సరైన స్థానం, గుర్తింపు, గౌరవం కల్పిస్తామన్న మాటను ముఖ్యమంత్రి చంద్రబాబు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రవేశ పెట్టడం ద్వారా మరోసారి నిలబెట్టుకున్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో నాసిరకం భోజనం

పాఠశాలలో భోజనం బాగుంటుందంటూ మంత్రికి బదులిచ్చారు విద్యార్థులు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆ తర్వాత సమీపంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం ఆయన సందర్శించారు. అందులోని చిన్న పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఆ తర్వాత పాఠశాల స్థితిగతులపై మైలవరం ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో లోకేశ్ మాట్లాడారు. ఆ క్రమంలో తనతో పాటు తెచ్చిన నివేదికపై ఎంఈఓతో లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది. న్నతాధికారులు, పార్టీ శ్రేణులుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే మంత్రి లోకేశ్ ఈ పాఠశాలను సందర్శించారు. లోకేశ్ పర్యటనపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కూ ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తోంది. మంత్రి లోకేశ్ రాకను తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు మైలవరానికి పరుగులు తీశారు.

## టెలికాం 'మాయాజాలం'.. సామాన్యుడి జేబుకు కన్నం!

**28 రోజుల 'స్కామ్' వెనుక అసలు రహస్యం :** సాధారణంగా నెల అంటే 30 లేదా 31 రోజులు. కానీ టెలికాం కంపెనీలు తెలివిగా 'మొత్తం నెల' పేరుతో కేవలం 28 రోజుల వ్యాలిడిటీనే ఇస్తున్నాయి. ఈ రెండు రోజుల వ్యత్యాసం వల్ల వినియోగదారులు ఏడాదికి ఒక అదనపు రీఛార్జ్ (13వ రీఛార్జ్) చేయాల్సి వస్తోంది. ఇలా దేశంలోని 125 కోట్ల మొబైల్ వినియోగదారుల నుంచి కంపెనీలు ఏటా వేల కోట్ల రూపాయలను అదనంగా గుంజుతున్నాయని రాఘవ్ చద్దా గణాంకాలతో సహా నిరూపించారు.

**ఇన్‌కమింగ్ కాల్స్ బంద్.. ఇదెక్కడి న్యాయం?**

రీఛార్జ్ ముగియగానే అవుట్‌గోయింగ్ కాల్స్ ఆపివేయడం అర్థం చేసుకోవచ్చు.. కానీ ఇన్‌కమింగ్ కాల్స్ మరియు ఎస్ఎంఎస్ సేవలను కూడా నిలిపివేయడం ఏంటని ఆయన నిలదీశారు. ప్రస్తుతం బ్యాంకింగ్ నుంచి ప్రభుత్వ సేవల వరకు అన్నీ ఓటీపీల మీద ఆధారపడి ఉన్నాయి. రీఛార్జ్ లేదని ఇన్‌కమింగ్ ఆపేస్తే సామాన్యుడు అత్యవసర పరిస్థితుల్లో ఏమైపోవాలని ప్రశ్నించారు.

**ఏడాది పొడవునా ఇన్‌కమింగ్ :** కనీసం ఒక్కసారి రీఛార్జ్ చేస్తే ఏడాది పాటు ఇన్‌కమింగ్ కాల్స్ వచ్చేలా నిబంధనలు మార్చాలని డిమాండ్ చేశారు. ఎంపీ చద్దా ప్రధాన డిమాండ్లు: రీఛార్జ్ ప్లాన్లు కచ్చితంగా 30 రోజులు లేదా నెల ప్రాతిపదికన ఉండాలి. . కేవలం నంబర్ యాక్టివ్‌గా ఉంచుకోవాలనుకునే వారి కోసం అతి తక్కువ ధరకే 'ఇన్‌కమింగ్ ఓన్లీ' ప్లాన్లు తీసుకురావాలి. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించకుండా, కంపెనీల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయాలి..డిజిటల్ విప్లవం రావాలంటే ఇంటర్నెట్, కాలింగ్ సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని, కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం సామాన్యుడి బతుకు భారడు చేయవద్దని రాఘవ్ చద్దా హెచ్చరించారు. ఈ ప్రసంగంపై దేశవ్యాప్తంగా నెటిజన్ల నుంచి భారీ మద్దతు లభిస్తోంది.

## నది గర్భంలోకి రహదారి

అధికారులకు, అలాగే మద్యం బాటిల్స్ పై 20 రూపాయలు అధికంగా, బెల్ట్ షాపుల వద్ద 50 రూపాయలు అధికంగా విక్రయిస్తు న్నారని వీటిపై చర్యలు తీసు కోవాలని కోరుతూ జిల్లా ఎక్సయిజ్ అధికారులకు తాళ్లపూడి, వేగేశ్వరపురం, ప్రక్కిలంక గ్రామస్థులు ఫిర్యాదులు చేశారు. ఒకే సారి అటు ఇసుక, ఇటు మద్యం పై ఫిర్యాదులు చేసిన సంఘటన అధికారుల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ ఒక్కసారిగా గందర గోళాన్ని సృష్టించింది. తాళ్లపూడి లో జరిగిన కొన్ని సంఘటనలు టీడీపీ లో గల వర్గ విభేదాలు వెల్లడి కాగా, ఈ పిర్యాదులతో మరో సారి వర్గ విబేధాలు బయటపడ్డాయి. ఇసుక వ్యాపారం, మద్యం వ్యాపారం చేసేది మొత్తం టీడీపీ లోని వర్గాల వారే. ఎన్డీయే కూటమి లోని బిజెపి, జనసేన, ప్రతిపక్షం వై.సిపి నిశ్శబ్దం గానే ఉన్నాయి. టీడీపీ లోని వర్గాలే వైరానికి ఆజ్యం పోస్తున్నాయని పార్టీ లోని సీనియర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**తాళ్లపూడి మండలం లోనే పుట్టిన ముసలం :** గత కొంత కాలంగా తాళ్లపూడి లో వర్గ విబేధాలు అనేక సంఘటనల్లో బయటపడ్డాయి. తాజాగా మరో సారి నేడు వీధి కెక్కాయి. వేగేశ్వరపురం లో ఎత్తి పోతల పదకం అధ్యక్ష పదవి, కోడి పందాలు విషయాల్లో కైగాల బ్రదర్స్ మధ్య వివాదం ఏర్పడింది. ఆపై స్థానికంగా ఉన్న ఇసుక రీచ్ లో జనసేన నాయకులు ఎంపిటిసి హరిబాబు, తైలం బాబ్జి ల ఫిర్యాదులు తో విభేదాలు, వివాదం ముదిరింది. వేగేశ్వరపురం తన రీచ్ పై ఫిర్యాదులు చేస్తున్న నేపథ్యం లో కైగాల శ్రీను రాత్రి సమయం లో తానే మండలం లోని మిగతా రీచ్ లలో జరిగే అక్రమాలు ను అడ్డుకుంటానని పర్యవేక్షించటం, మిగతా మూడు రీచ్లు నిర్వాహకులు కైగాల రాంబాబు, నామన పరమేశ్వరరావు, కొప్పాక కోట్నిస్ లు నాయకుల పర్యవేక్షణను విభేదించారు. ఈ నేపథ్యం లోనే జిల్లా అధికారులు వద్దకు గ్రామస్థులు నేరుగా ఫిర్యాదులు చేశారు. 43, 49 నిబంధనలకు విరుద్ధంగా అటు కొవ్వూరు నుండి ఇటు తాళ్లపూడి మండలం తాడిపూడి వరకు గల రీచ్ లలో జరిగే అక్రమాలు అడ్డు కోవాలంటూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీనితో తాళ్లపూడి వివాదం కాస్తా కొవ్వూరుకు పాకింది. ఇసుక మీదే జరిగిన వివాదం తో పాటు గుండుబోగుల వీర ప్రసాద్ వ్యక్తి మద్యం షాపుల్లో 20 రూపాయలు అధికంగా అమ్ము తున్నారని, ఫోన్ పే చేసిన ఆధారాల్ని చూపి తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వివాదం పార్టీ అగ్ర నాయకులకు, జిల్లా అధికారులకు తల నొప్పి గా మారింది.

**తెదేపా ఇసుకాసురుల పై ఎమ్మెల్యే ఆగ్రహం :** ఈ ఫిర్యాదులు తో గుప్పుమన్న విభేదాలు పై కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు వద్ద మీడియా ప్రస్తావించగా, ఇసుక రీచ్ నిర్వాహకులు చర్యల పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తుల మధ్య విభేదాలుతో టీడీపీ పార్టీ ని వీధిన పడేస్తున్నారని, ఇద్దరి మధ్య ఏర్పడ్డ విభేదాలు కూర్చిన చర్చించుకోవాలని, ఇలా వీధిన పడటం సరైన పద్ధతి కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఒక ఎమ్మెల్యే వద్దో, ఓ నాయకుని వద్దో సరి చేసుకోకుండా వీధిన పడితే ఇసుక రీచ్ లు మూత పడతాయని అయన అభిప్రాయపడ్డారు. జిల్లా స్థాయి కి చేరిన ఫిర్యాదులు తో ఈ వివాదం ఎలా దారి తీస్తుందో నని టీడీపీ నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. తాళ్లపూడి మండలం లో మద్యం, ఇసుక రెండు వ్యాపారాలు కూడ తెదేపా వర్గాలకు చెందినివే కావడం గమనార్హం.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

బుధవారం, మార్చి 18, 2026



# జీజీహెచ్‌లో యూత్ టైం బ్యాంక్



## వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం - సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లా యువజన సర్వీసులు, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూత్ టైం బ్యాంకు సేవలను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం న్యూ జీజీహెచ్‌లో యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి చేయూతతో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఓపీడీ బ్లాక్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ, స్కానింగ్ బ్లాక్ తదితర ప్రాంతాల్లో యూత్ టైం బ్యాంక్ విధానం కింద యువత అవసరమైన వారికి సేవలు అందించనుంది.

వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులు తదితరులు అవసరమైన వైద్య సేవలు పొందడంలో జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన 20 నుంచి 30 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా రోజూ సేవలు అందిస్తారు. టైం బ్యాంకు విధానంలో సేవలు అందించే వారికి ఇంటర్న్‌షిప్‌లో ప్రత్యేక మార్కులు కూడా ఇచ్చేందుకు మార్గదర్శకాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యువత అవసరమైన వారికి సేవలు అందించేందుకు సామాజిక బాధ్యతతో ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. యూత్ టైం బ్యాంక్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సేవాభావం పెంపొందడమే కాకుండా, సమాజంలో పరస్పర సహకారం బలపడుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం వచ్చే వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరక్షరాస్యులకు ఈ సేవలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని చెప్పారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు చూపుతున్న సేవాస్ఫూర్తి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డా. ఏడుకొండలు, ఆర్ఎంవో డా. పద్మావతి, ఆంధ్ర లయోలా కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విజయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వాసవ్య మహిళా మండలి సభ్యులు, యువజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభి స్మారక భవన నిర్మాణానికి తక్షణమే అనుమతులు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ కు బ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి**
**హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతరు చేయడం దురదృష్టకరం**
**ఈనెల 19న గొడుగుపేట శంకరమఠంలో ఉగాది వేడుకలు .. కరపత్రాల ఆవిష్కరణ**
**బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఏ.ఆర్.కె. మూర్తి డిమాండ్**



మచిలీపట్నం (ప్రజా భూమి) ప్రతినిధి

స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంక్ వ్యవస్థాపకుడు డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి మచిలీపట్నం నగర కార్పొరేషన్ తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఏ.ఆర్.కె. మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం ఈడేపల్లిలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాజకీయ కారణాలతోనే అడ్డంకులు:కులాతీతంగా ప్రజలందరికీ ఉపయోగపడే పట్టాభి స్మారక భవన నిర్మాణంపై గత వైసీపీ పాలకవర్గం కక్షపూరితంగా వ్యవహరించిందని ఆయన విమర్శించారు. గౌరవ హైకోర్టు ఉత్తర్వులను కూడా అమలు చేయకుండా మేయర్, కార్పొరేటర్లు అడ్డుతగలడం విచారకరమన్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ పాలకవర్గ గడువు ముగిసినందున, జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణానికి తక్షణమే అనుమతులు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా "శ్రీ పరాభవ నామ సంవత్సర" ఉగాది వేడుకల కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు.19న వైభవంగా ఉగాది వేడుకలుఈనెల 19వ తేదీన గొడుగుపేటలోని శంకరమఠంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు మూర్తి తెలిపారు. * కార్యక్రమాలు: ఉదయం నుంచి సంగీత గానామృతం, చిన్నారులకు వివిధ పోటీలు ఉంటాయి. * పంచాంగ శ్రవణం: బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ (ఘనాపాటి) వారిచే పంచాంగ శ్రవణం జరుగుతుంది. * సన్మానాలు: వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులను ఈ సందర్భంగా సన్మానించనున్నారు.ప్రజాప్రతినిధుల మద్దతు:బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ మాట్లాడుతూ.. పట్టాభి భవనం కోసం మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జనసేన ఇన్చార్జి బండి రామకృష్ణ, బిజెపి ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ తదితరులు ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రజల ఆకాంక్షను గౌరవించి పనులు త్వరగా ప్రారంభించాలని కోరారు.ఈ సమావేశంలో బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు మోపర్తి సుబ్రహ్మణ్యం, పి.ఎస్.ఎస్.ఆర్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్, నిమ్మగడ్డ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**
**అవనిగడ్డ జడ్పీ హైస్కూల్లో పథకం అమలు పరిశీలించిన ఎమ్మెల్యే**

అవనిగడ్డ/ ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం సమర్థవంతంగా అమలు చేస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం అవనిగడ్డలోని జిల్లా పరిషత్ హైస్కూ లు ను ఎమ్మెల్యే సందర్శించారు. హై స్కూల్లో మధ్యాహ్న భోజన పథ కం అమలు తీరు పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధం చేసిన పులిహోర, చెట్నీ, ఉడికించిన కోడిగుడ్డు పరిశీ లించా రు. మెనూ అమలు, నాణ్యత పరిశీలించారు. ఆహారం నాణ్యత ఎలా ఉం టోంది? అని ఎమ్మెల్యే



విద్యార్థులను ప్రశ్నిం చగా వారు బాగుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థులకు భోజనం వడ్డించి వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యత స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరతాన్నధాత్రిగా ఖ్యాతి పొందిన డొక్కా సీతమ్మ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సన్న బియ్యంతో నాణ్యమైన ఆహారం, రుచికరమైన పదా ర్థాలతో వడ్డిస్తున్నట్లు తెలిపారు. మెనూ ఖచ్చితంగా అమలు చేయటం ద్వారా విద్యార్థులకు పోషకాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, ఎంఈఓ అన్నపరెడ్డి పిచ్చేశ్వరరావు, హెచ్ఎం మత్తి నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

**రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధికారిక ఇఫ్తార్**

**రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి మైనారిటీ.. బాజీ బాబా**



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ లో జరిగిన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ.బుధవారం 18 3 .2026 సాయంత్రం 5. గంటలకు బందర్ రోడ్ లో గల వైవి రావు హాస్పటల్ రోడ్డు ఎస్ ఎస్ కళ్యాణ మండపం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇఫ్తార్ ఏర్పాటు చేసినది. ఈకార్యక్రమంలో.రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుమాజీముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ మంత్రివ ర్యు లు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నియోజకవర్గాల సంయనకర్తలు అందరూ పాల్గొంటారు , పవిత్ర రంజాన్ ఉపవాసదీక్షవిరమణరాష్ట్రజిల్లాలోనియోజకవర్గాలలోఉన్న మసీదులు కమిటీల వారికి మౌలానాలకి ఇమామ్లకి మరియు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులకు కార్యకర్తలకు అందరికీ .. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ప్రతి ఒక్కరిని ఆహ్వానించి అందరం ఒక్కటని, అందరం సోదర భావంతో మెలగాలనే ఆలోచనతోనే ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు.సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందువల్ల మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగాభావిస్తారన్నారు.అలాగే ముస్లిం సోదరులందరూ ఎంతో నిష్టగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ అల్లామన్ననలుపొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు.

# జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం. ప్రజాభూమి

జిల్లాలో గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని మీకోసం సమావేశ మందిరంలో గృహ నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి మండలాలు, పురపాలికల వారీగా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత 20 రోజులుగా గృహ నిర్మాణ పనులు పురోగతి పరిశీలిస్తే 844 గృహాలు దశల వారి మార్పు జరిగాయని, అందులో 306 గృహాలు పైకప్పు స్థాయి నుండి రూఫ్ క్యాస్ట్ స్థాయికి చేరుకున్నాయన్నారు. ఆ ప్రకారం 16,515 ఇళ్లకుగాను ఇంకను 16,209 ఇల్లు నిర్మించాల్సి ఉందన్నారు.గృహ నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలన్నారు. దశలవారీగా పనులు పూర్తయిన తర్వాతనే సంబంధిత గృహ నిర్మాణాల బిల్లులు లబ్ధిదారులకు చెల్లించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో పనులు కాకుండానే ముందుగా చెల్లించరాదని స్పష్టం చేశారు. గృహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి వెంకటరావు, ప్రత్యేక అధికారులు జెడ్పి డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, మత్స్యశాఖ జేడీ అయ్యా నాగరాజా, ఐసిడిఎస్ పి డి ఎం ఎన్ రాణి, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, సమగ్ర శిక్ష ఏపిసి కుమిదిని సింగ్, టిడ్కో పీవో చిన్నోడు, మచిలీపట్నం, గుడివాడ, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, మనోహర్, నజీర్, గృహ నిర్మాణ సంస్థ ఈఈలు బుచ్చిబాబు, శివప్రసాద్ పలువురు ఎంపీడీవోలు, డిఈఈలు, ఏ ఈ లు పాల్గొన్నారు.





# పంచాయతీ కార్యదర్శులు మెరుగైన సేవలందించాలి

**77 మందికి గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి**
**కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం. ప్రజాభూమి

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ పంచా యతీ కార్యదర్శులకు తెలియజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మొత్తం 77 మంది గ్రేడ్ -4 పంచా యతీ కార్యదర్శులను గ్రేడ్ -3 గా పదోన్నతులు కల్పించారు. జిల్లా కలెక్టర్ డి. కె బాలాజీ చేతుల మీదగా పదోన్నతుల ఉత్తర్వులు అందజేశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా లో వివిధ మండలాల్లో పని చేస్తున్న గ్రేడ్ -4 పంచాయతీ కార్యదర్శులకు సీనియారిటీ ప్రకారం 77 మంది అర్హత పొందగా వారందరికీ పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ పదోన్నతి బాధ్యత మరింత పెంచుతుందని ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి తదనుగుణంగా లక్ష్యాలు అందుకునే దిశగా సమర్థవంతంగా ముందుకు సాగాలని సూచించారు. పదోన్నతులు పొందిన అర్హులకు జిల్లా పంచాయతీ అధికారి డా. జె. అరుణ అభినందనలు తెలియజేసారు. అనంతరం నూతనంగా పదోన్నతులు పొందిన కార్యదర్శులు అంగన్వాడీ కేంద్రాల్లోన్ని చిన్నారులకు రంగు పెన్సిల్స్ (క్రేయన్స్ ) వితరణగా అందజేశారు.





# మంగినపూడి తీరంలో ఉపాధి హామీ పనుల జోరు కూలీలకు అండగా ప్రభుత్వం

మచిలీపట్నం (ప్రజాభూమి) రూరల్

కృష్ణా జిల్లా మచిలీపట్నం రూరల్ మండలం తాళ్లపాలెం పంచాయతీ పరిధిలోని మంగినపూడి బీచ్ సమీపంలో ఉపాధి హామీ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు మందగించిన నేపథ్యంలో, కూలీలకు స్థానికంగానే పని కల్పించే లక్ష్యంతో అధికారులు ఈ పనులను ముమ్మరం చేశారు.తీర ప్రాంతంలో అభివృద్ధి పనులుమంగినపూడి బీచ్ సమీపంలో ఉన్న కాలువల పూడికతీత, పిచ్చిమొక్కల తొలగింపు మరియు రహదారుల వెంట మట్టి పనులను ఉపాధి హామీ కూలీలతో చేయిస్తున్నారు. బీచ్ సందర్శనకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం పరిసరాలను శుభ్రం చేయడం, వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారుకూలీల హర్షంప్రస్తుతం ఎండలు పెరుగుతున్న తరుణంలో, ఉదయాన్నే పనులు ప్రారంభించి మధ్యాహ్నానికల్లా పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టారు.తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.వృద్ధులకు, మహిళలకు వారి శారీరక సామర్థ్యానికి తగ్గట్టుగా పనులు కేటాయిస్తున్నారు.తాళ్లపాలెం పంచాయతీ అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారు. కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా మస్టర్లు నమోదు చేస్తున్నామని, ప్రతి కూలీకి గరిష్టంగా పనిదినాలు కల్పించడమే తమ లక్ష్యమని అధికారులు తెలిపారు. బీచ్ పరిసరాల్లో జరుగుతున్న ఈ పనుల వల్ల అటు కూలీలకు ఉపాధి దొరక డమే కాకుండా, పర్యాటక ప్రాంతం కూడా మెరుగుపడుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వివేకానందుని జీవితాన్ని అధ్యయనం చేయాలి

**విద్యార్థులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు**

ప్రజాభూమి ప్రతినిధి,అవనిగడ్డ:



ప్రతి ఒక్కరూ వివేకానందుని జీవితాన్ని అధ్యయనం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. మంగళవారం అవనిగడ్డలోని గాంధీ క్షేత్రంలో "స్వామి వివేకానంద జీవితం -సందేశం" అంశంపై వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ వివేకానందుని బోధనలు చదివితే వ్యక్తిత్వం వికసిస్తోందన్నారు. పరులకు సేవ చేసే ఆలోచనా శక్తి లభిస్తుందన్నారు. భారతదేశ ప్రజలను చైతన్య పరిచిన మొట్టమొదటి వ్యక్తి వివేకానంద అని తెలిపారు. మహోన్నత సాంస్కృతిక వారసత్వానికి నిలయమైన భారతదేశం పరతంత్ర పాలనలో విజ్ఞానం, సంస్కృతి ధ్వంసమై అజ్ఞానం, అవిద్య తాండవిస్తున్న సమయంలో స్వామి వివేకానంద దేశ ప్రజలను జాగరూకులను చేశారన్నారు. కుల, మతాలకు అతీతంగా సర్వ మానవాళి సమానం అనే భావనను వివేకానంద వ్యాప్తి చేశారన్నారు. వివేకానందుని బోధనలతో స్ఫూర్తి పొందిన భారతీయులను ఏకం చేసి మహాత్మాగాంధీ దేశానికి స్వతంత్రం సాధించారని తెలిపారు. నరేంద్రుడు వివేకానందునిగా మారిన క్రమాన్ని నేటితరం తెలుసుకోవాలన్నారు. రామకృష్ణ మఠం ద్వారా 1977 దివిసీమ ఉప్పెన ప్రభావిత గ్రామాల్లో వెయ్యి పక్కా



గృహాలు నిర్మించారని తెలిపారు. విజయవాడ రామకృష్ణ మఠం కార్యదర్శి స్వామి శితి కంఠానంద మహారాజ్ సందేశం ఇస్తూ గొప్ప విజయాలు సాధించేందుకే జన్మించామనే ఆత్మ విశ్వాసమే విజయానికి మార్గం అన్నారు. కష్టాన్ని ఎదుర్కోవాలని సంకల్పిస్తేనే కష్టాన్ని ఎదుర్కోగలమన్నారు. ఆత్మవిశ్వాసం కోల్పోయిన వాళ్ళు మాత్రమే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. దేశంలో అపార మేధస్సు ఉన్నప్పటికీ సమిష్టితత్వం లోపించిందన్నారు. విదేశీయులు సమిష్టిగా పురోగతి సాధిస్తున్నారని తెలిపారు. వివేకానంద బోధనలు చదివితే మహనీయ వ్యక్తిత్వం బయటకు వస్తుందన్నారు. ఇతరుల కోసం జీవించని వారు జీవన్మృతులతో సమానం అన్నారు. వివేకానంద బోధనలు వివరించారు. ఈ సందర్భంగా ఆయనను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్, కార్యదర్శి యలవర్తి సతీష్ ఘనంగా సత్కరించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్పన భాను, గ్రామీణ యువజన వికాస సమితి సభ్యులు పాల్గొన్నారు.

# మండలి ఎం వి కృష్ణారావు కి నివాళులు

**అర్పించిన లింగారెడ్డిపలం పి ఏ సి ఏస్ చైర్మనే కోట సుబ్బారావు,**
**విశ్వనాథపల్లి మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ తోట రాంబాబు**



కోడూరు, ప్రజాభూమి ప్రతినిధి

ఈ రోజు కోడూరు ప్రధాన సెంటరలో ఎం వి కృష్ణారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిచటం జరిగింది.దివిసీమ గాంధీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, ఎం వి కృష్ణారావు శత జయంతి ఉచ్చవాలు ఆగస్టు 4 నుంచ్చి నిర్వీరామంగా కొనసాగుతున్నాయి.ఈ కార్యక్రమం లోజన సేన పార్టీ కోడూరు టౌన్ అధ్యక్షులు, కోట రాంబాబు, అప్పికట్ల వినోద్, కోడూరు పి ఏ సి ఎస్ డైరెక్టర్ మల్లా వెంకటేశ్వరావు, పుతబోయిన రత్నకుమార్ పరిశే వెంకటేశ్వరావు, పెద్ది బాబురావు, కోడూరు నీటిసంఘాల వైస్ ప్రెసిడెంట్, బచ్చు పూర్ణచంద్రరావు, బడే కృష్ణ, వడ్డీ రామారావు, కోనపరెడ్డి చిరంజీవి, విషంశెట్టి సాయిబాబు,రాగం కోటేశ్వరావు, గురివిశెట్టి విరయ్య, దావు బాబురావు, చెన్ను శ్రీనివాసరావు, పడమాట నాగారాజు,పుట్టి శాశిగిరి ,గుంటూరు కృష్ణా,కాగిత నాగేశ్వరావు, మాజీ డిసి వైస్ చైర్మన్, కాగిత రామారావు, మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# గుండేరులో పడి యువకుడు మృతి

చల్లపల్లి/ ఘంటసాల ప్రజాభూమి ప్రతినిధి



ఘంటసాల మండల పరిధిలోని దేవరకోట గ్రామం వద్ద ఉన్న గుండేరు కాలువలో పడి యువకుడు మృతి చెందిన విషాద సంఘటన జరిగింది. చల్లపల్లి మండల పరిధిలోని పుచ్చగడ్డ గ్రామానికి చెందిన గొరిపర్తి రాము సోమవారం రాత్రి గుండేరులో పడి మృతి చెంది ఉండగా, మంగళవారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. స్థానికుల సాయంతో మృత దేహాన్ని వంతెన పైకి తీసుకురాగా, ఘంటసాల ఎస్ఐ వేమన చందన సంఘటన ప్రదేశాన్ని సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. మృతుడు అవివాహితుడు. టీవీ మెకానిక్ గా పని చేస్తున్నట్లు స్థానికులు తెలిపారు. రాము మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 18, మార్చి 2026


## ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన

-ఘన స్వాగతం పలికిన ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు జిల్లా సమీక్ష కమిటీ సమావేశం కార్యక్రమాల నిమిత్తం మంగళవారం ఏలూరుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు ఏలూరు జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు మంత్రి నాదెండ్ల కి ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి వారికి ఘన స్వాగతం పలికారు. ఇంకా స్వాగతం పలికిన వారిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు (చినబాబు , ఉంగుటూరు ఎమ్మెల్య పత్సమట్ల ధర్మరాజు , పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జేసి అభిషేక్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర వడ్డీల సంక్షేమ అభివృద్ధి కార్పోరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, జనసేన నాయకులు నారా శేషు, కొఠారు ఆదిశేషు పలువురు ఉన్నతాధికారులు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పనిలో సౌలభ్యం కోసం సిబ్బందికి కంప్యూటర్ల పంపిణీ

-ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంట పద్మశ్రీ.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ నిర్వహణ సౌలభ్యం కోసం జిల్లా పరిషత్ నిధులతో కొనుగోలు చేసిన 12 కంప్యూటర్లను అన్ని సెక్షన్లకు సెక్షన్‌కు రెండు చొప్పున ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పంపిణి చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరికరాల వినియోగంతో జిల్లా పరిషత్ కార్యాలయ పనులు మరింత వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.కంప్యూటర్లు అందజేయడంతో జిల్లా పరిషత్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది తరఫున చైర్ పర్సన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి భీమేశ్వరరావు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయానిది చెక్కులు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి



తాళ్లపూడి మండలంలో ముఖ్యమంత్రి సహాయానిది నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులు తాడిపూడి గ్రామానికి చెందిన తిగిరిపల్లి గంగవేణి రూ. 23,920 లు, రాగోలపల్లి గ్రామానికి చెందిన సర్రెడ్డి పోసిబాబు రూ. 41,084 లకు అందజేసిన కొవ్వూరు నియోజకవర్గం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ మెంబెర్స్ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, బిషప్ గెడ్డం విలియమ్స్, నామా కొండబాబు, సిద్దా దుర్గాప్రసాద్, నామన పరమేష్, అనపర్తి ప్రసాద్, చలపాటి ప్రకాష్, ఇందుగుల రామకృష్ణ, చెన్నా సత్యనారాయణ, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ, నామా నరేంద్ర మరియు అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

### దళిత సేన డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

రాష్ట్రంలో అర్హులైన వారికి సంక్షేమ పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని దళిత సేన డిమాండ్ చేసింది. మంగళవారశీ నాడు నగరంలోని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ విగ్రహం వద్ద దళిత సేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షుడు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాల కింద డప్పు కళాకారుల పెన్షన్లు, చర్మకారుల పెన్షన్లు,వృద్ధాప్య పెన్షన్లు,వితంతు పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు,ఒంటరి మహిళల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం సంక్షేమ పెన్షన్ల విడుదల విషయంలో చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షుడు చిలి మోహనరావు, తూర్పు గోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షుడు దిరిసి పాము కృష్ణమూర్తి, ఏలూరు జిల్లా దళిత సేన ఉపాధ్యక్షుడు పెదపాటి ఏసురత్నం,జిల్లా ప్రధాన కార్యదర్శి పింగుల ఈదియా, పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉండ్రాజు వరపు కృష్ణ, ఏలూరు జిల్లా మహిళా కార్యదర్శి ముత్యాల ఝాన్సీ రాణి,తాడేపల్లిగూడెం మండల ఉపాధ్యక్షుడు కిలాడి రవి,ఎర్రంపల్లి గ్రామ అధ్యక్షుడు పింగుల నాగేశ్వరరావు,పెదవేగి మండల అధ్యక్షురాలు రేమల్లె స్వర్ణకమలం, తిమ్మాపురం గ్రామ అధ్యక్షురాలు కేసరి సుధారాణి, తిమ్మారావుగూడెం గ్రామ అధ్యక్షుడు సువా తంబి రవిబాబు దళిత సేన కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో త్వరలో జరగనున్న

## జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రస్తుత పరిస్థితులపై సమగ్రంగా సిద్ధం కావడానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ల,జిల్లాలో ఉన్న శాసన సభ్యులు తో కలిసి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు స్థితి, పెండింగ్ సమస్యలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యమంత్రి సమీక్షలో ప్రాధాన్యంగా తీసుకెళ్లాల్సిన అంశాలను సమగ్రంగా సిద్ధం చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే ప్రజలకు అందుతున్న సేవలపై మరింత దృష్టి సారించి, సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## నూకాలమ్మ తల్లి సన్నిధిలో జడ్పీ చైర్పర్సన్ దంపతులు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు నగరంలోని 43వ డివిజన్ కొత్తపేటలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ నూకాలమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు ఘన స్వాగతం పలికారు.జాతర సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, ఘంటా పద్మశ్రీ దంపతులు భక్తి భావంతో పాల్గొని నూకాలమ్మ తల్లి ఆశ్చర్య వచనాన్ని ప్రధాన అర్చకులు అందించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి జాతరలు ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకలని తెలిపారు. నూకాలమ్మ తల్లి జాతర ప్రాంత ప్రజలకు శాంతి, సుభిక్షాలు కలిగించాలని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం స్థానిక ప్రజలతో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆమె, కమిటీ సభ్యులను అభినందించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ జాతర ఎంతో విశిష్టమని కొనియాడారు.

## రైతన్న మీ కోసం.. కార్యక్రమ లక్ష్యాలను సాధించాలి

### వ్యవసాయ శాఖ జె డి హబీబ్ బాషా.



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

రైతన్న మీకోసం కార్యక్రమం లక్ష్యాలను సాధించే వ్యవసాయ శాఖ సిబ్బంది కృషి చేయాలని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు హబీబ్ భాషా అన్నారు.. మండలంలో బుట్టాయగూడెం, సీతప్పగూడెంలలో జరుగుతున్న రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని మంగళవారం జెడి హబీబ్ బాషా, కోట రామచంద్రపురం వ్యవసాయ శాఖ ఏడిఏ బుజ్జిబాబుతో కలిసి పర్యవేక్షించారు,, ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యం 6 సూత్రాలు గురించి మండలంలో ప్రతి రైతుకు చెప్పడం జరుగుతుందని అన్నారు. 1.నీటి భద్రత, 2.డిమాండ్ ఆధారిత పంటలు,3.అగ్రిటెక్,4.ఫుడ్ ప్రాసెసింగ్, 5,ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు, 6.సంక్షేమం నుంచి సంపద సృష్టించే దిశగా అవగాహన కల్పించాలన్నారు.వ్యవసాయ శాఖ పథకాలు గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతు సంపదలో ( ఆన్లైన్ మార్కెటింగ్ ) రిజిస్టర్ చేయబడిన బుసరాజుపల్లికి చెందిన రైతు కుంజా రాజా ఓల్డ్ అండ్ కోల్డ్ ప్రెస్సెడ్ ఆయిల్స్ షాప్ ను పర్యవేక్షించి, రైతుల నుంచి ఎక్కువ ఆర్డర్స్ ఇప్పిస్తాం అని హామీ ఇచ్చారు. రైతన్న మీ కోసం కార్యక్రమం మార్చి-16, 17, 18, 23, 24, 25 వ తేదీలలో 6 రోజులు మండలం లో ప్రతి గ్రామం లో డోర్ టు డోర్ కాంపెయిన్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవ కేంద్రం అసిస్టెంట్ లు ఉదయభాను, సౌజన్య, హేమంత్, వీఆర్వో మోహనకృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకై మానవతా ఆర్థిక సహకారం



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

గుండె జబ్బుతో బాధ పడుతూ మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న ప్రక్కిలంక వాసి జుట్టా పద్మావతికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయలు అంకెం సురేష్ వెయ్యి రూపాయలు, కాలినేని ప్రదీప్ వెయ్యి రూపాయలు కలిపి మొత్తంగా 8 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. సంస్థ అధిక మొత్తం విద్య, వైద్య సేవల కోసం ఖర్చు పడుతుందని తెలిపారు.వీరవల్లి శివకృష్ణ మాట్లాడుతూ కష్టాల్లోనూ ఆపదలోనూ ఉన్నవారు మానవతను ఆశ్రయిస్తే తగు సహాయం చేస్తామని అన్నారు. సంస్థ ఫౌండర్ రామచంద్రారెడ్డి ఆశయాల మేరకు మానవులకు సేవ చేయడమే సంస్థ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగుబంటి శ్రీనివాస్, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతురావు, అంకెం సురేష్, పెమ్మాడి దుర్గాప్రసాద్, తైలం పోచారావు, కొప్పాక వెంకటేశ్వరరావు, వీరవల్లి శివకృష్ణ, సొలస గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## జీలుగుమిల్లి లో నూతనంగా నిర్మాణం కాబోతున్న అన్నా క్యాంటీన్ పనులను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలించారు.



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలో నిర్మాణం కాబోతున్న అన్నా క్యాంటీన్ స్థలాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో కలిసి నిర్మాణ పనుల వివరాలను తెలుసుకుని పనులు వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు, కార్మికులు, రోజువారీ కూలీలు, ప్రయాణికులకు తక్కువ ధరలో పోషకాహార భోజనం అందించడమే అన్నా క్యాంటీన్‌ల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అన్నా క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించి మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తోందన్నారు. ఈ క్యాంటీన్ ప్రారంభం ద్వారా జీలుగుమిల్లి ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండబోతుందని చెప్పారు.అన్నా క్యాంటీన్ పూర్తయ్యాక ప్రతి రోజు వందలాది మంది పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రతి అర్హుడికి చేరేలా తాము కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## పాముకాటుతో బాలుని మృతి శోకసంద్రంలో కుటుంబం



ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

నిద్రిస్తున్న మూడేళ్ల బాలుడిని పాము కాటు వేయడంతో మృత్యువాతకు గురైన సంఘటన మంగళవారం ఉదయం 11 గంటలకు మండలంలోని జన్నెలగూడెం గ్రామంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తురసం లక్ష్మి, రవి దంపతులకు ముగ్గురు సంతానం ఇద్దరు అమ్మాయిలు, లాస్ట్ అబ్బాయి బాలుని పేరు తురసం ధనుష్( 3 )నిద్రపోతుండగా తాచు పాము కాటు వేయడంతో చనిపోవడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కాటు వేసిన పాముని బాలుని కుటుంబీకులు చంపేయటం జరిగింది. అభం శుభం తెలియని మూడేళ్ల బాలుడు నిద్రలోనే పాముకాటుకు గురై మృతి చెందడంతో ఆ కుటుంబీకుల రోదన మిన్నంటింది.



## జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి బాటలో నిలిపేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

- ప్రభుత్వ సేవలపట్ల ప్రజలకు మరింత మేలు జరిగేలా, ప్రజల సంతృప్తి స్థాయి మరింత పెంచడంపై ప్రత్యేక దృష్టి
- జిల్లాలో టెంపుల్ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు
- ఏలూరు కార్పొరేషన్ లో పారిశుద్ధ్యానికి అదనంగా 50 మంది సిబ్బంది
- రాష్ట్రంలో గృహ వినియోగదారులకు గ్యాస్ పంపిణీలో ఎటువంటి కొరతా లేదు
- పీడీఎస్ రైస్ బ్లాక్ మార్కెట్ కు తరలించే వారిపై కేసులు
- నియోజకవర్గ స్థాయిలలో 'సదరం' క్యాంపుల నిర్వహణ
- పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాలలోనూ అభివృద్ధి బాటలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులందరూ కలిసికట్టుగా ఒక ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళతామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్ లో మంగళవారం జిల్లాలోని ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అధికారులతో జిల్లా అభివృద్ధికి తీసుకోవలసిన అంశాలపై సమీక్షించిన అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ జిల్లా పరిస్థితులకు అనుకూలమైన ఉద్యానవన పంటలపై ప్రత్యేక దృష్టి కేంద్రేకరించి వాటి అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో జిల్లాను అభివృద్ధిలో 5 నుండి 3వ స్థానంలో నిలిపామన్నారు జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు జరిగేలా, ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజల నుండి ఐవిఆర్ఎస్ విధానం ద్వారా అభిప్రాయాలను తెలుసుకుంటున్నదన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధిపై సమీక్షించనున్న దృష్ట్యా ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచేందుకు, ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించడం జరిగిందన్నారు. వేసవిలో త్రాగునీటి కొరత లేకుండా తీసుకోవలసిన చర్యలు, జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి



కనెక్షన్లు, పంచాయతీ రోడ్లు, ఆర్ అండ్ బి రోడ్లు, ఆర్టీసీ బస్టాండ్లు, అన్న కేంటీన్ల నిర్వహణ, పెన్షన్ నమోదు, పాఠశాలలు, వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులతో చర్చించామన్నారు. జిలాల్లో ప్రజల సంతృప్తి స్థాయి తక్కువగా ఉన్న ప్రభుత్వ సేవల విభాగంలో ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచడంపై తీసుకోవలసిన చర్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. రైతాంగానికి అవసరమైన సాగునీటికి సంబంధించి పంట కాల్వలు మరమ్మత్తులు, నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలల నిర్మాణాలను పూర్తి చెసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి సమాన ప్రాధాన్యతను ఇస్తున్నారని, జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి బాటలో నిలిపేందుకు పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశ్రమలు ఏర్పాటు చేసే పారిశ్రామికవేత్తలు భూములు గుర్తించడం, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు, ఎంఎస్ఎంఈ పార్కులు, యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో ఆ ప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు ఆ ప్రాంత యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందుతాయన్నారు. అదేవిధంగా జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు "టెంపుల్ టూరిజం సర్క్యూట్" ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పాపికొండల ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి, ఐ.ఎస్. జగన్నాథపురంలోని లక్ష్మి నరసింహస్వామి కి వెళ్లే రహదారిని 2 లైన్ల నుండి 4 లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య అందేందుకు ఆసుపత్రులకు అవసరమైన ఆధునిక వైద్య పరికరాలు సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలందేలా వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ తో చర్చించామన్నారు.

వంట గ్యాస్ కొరత లేదు, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం- మంత్రి నాదెండ్ల మనోహర్

రాష్ట్రంలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరతా లేదని, ప్రజలు ఆందోళనతో అవసరానికి మించి గ్యాస్ బుక్ చేసుకుంటున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. రాష్ట్రంలో సగటున 2. 8 లక్షల వంట గ్యాస్ బుకింగ్లు నమోదైతే, ప్రస్తుతం 3 లక్షల వరకు బుకింగ్లు జరుగుతున్నాయన్నారు. ఏలూరు జిల్లాలో సగటున 12 వేల నుండి 14 వేల వంట గ్యాస్ బుకింగ్లు ఉంటె, 50 వేల వరకు గ్యాస్ బుకింగ్ నమోదయ్యాయన్నారు. ఈనెల 20వ తేదీన విశాఖపట్టణం నకు పోర్ట్ నకు వంట గ్యాస్ నౌక చేరుకుంటున్నదన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నపై మంత్రి స్పందిస్తూ పీడీఎస్ బియ్యాన్ని అక్రమ రవాణా చేసేవారిపై 6ఏ కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలలో కూడా మార్పు రావాలని, ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం ప్రజలకు అందించేందుకు కేజీకి 52 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నదని, ప్రజలు ఆ బియ్యాన్ని వినియోగించుకోవాలని, అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో వంట నూనె, టీ పొడి వంటి ఆహార పదార్థాల కల్తీలపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలపై మంత్రి స్పందిస్తూ ఇప్పటికే విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి ప్రధాన నగరాలలో ఆహార పదార్థాలు కల్తీలపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 59 ఫుడ్ ఇన్స్పెక్టర్ పోస్టులను భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రాలకు వ్యయప్రయాసలతో రానవసరం లేకుండా జిలాల్లో నియోజకవర్గాల స్థాయిలో సదరం క్యాంపులు నిర్వహించి విభిన్న ప్రతిభావంతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తామన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పెన్షన్లు, ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, సొంగ రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, డా. కామినేని శ్రీనివాస్, చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు, రాష్ట్ర సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ మందలపు రవి, వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
బుధవారం 18, మార్చి 2026

# మంత్రి కందుల దుర్గేష్ ఆకస్మిక తనిఖీ

- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల పరిశీలన
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనంపై ఆరా..కూటమి ప్రభుత్వ విద్యా సంస్కరణలను వివరించిన మంత్రి దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు నియోజకవర్గ పర్యటనలో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ మంగళవారం డి.ముప్పవరంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల మరియు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల సందర్శనలో భాగంగా మంత్రి కందుల దుర్గేష్ తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో సరదాగా గడిపారు. స్వయంగా పాఠ్యపుస్తకాన్ని చేతబూని విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి విద్యా సామర్థ్యాన్ని పరీక్షించారు. "కందుల దుర్గేష్ అంటే ఎవరు? ఈ నియోజకవర్గానికి ఆయన ఏమవుతారు?" అని చమత్కరిస్తూ విద్యార్థుల్లో స్నేహపూర్వక వాతావరణాన్ని నింపారు. తాను కూడా సామాన్యంగా చదువుకుని పైకి వచ్చిన వాడినేనని, ఎవరూ కంగారు పడకుండా బాగా చదువుకోవాలని హితబోధ చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై మంత్రి దుర్గేష్ ప్రత్యేక దృష్టి సారించారు. వంట గదిని తనిఖీ చేసి, వంట ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా? రాగి జావ రుచిగా ఉందా? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన మెనూలో ఏవైనా పదార్థాలు తక్కువైతే ధైర్యంగా అడిగి తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖకు ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో వస్తున్న విప్లవాత్మక సంస్కరణలను ప్రస్తావించారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా అందుతున్న ఆర్థిక సాయంపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఆరా తీశారు.





విద్యార్థి మిత్ర కిట్ ను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణపై వివరాలు ఆరా తీసిన మంత్రి దుర్గేష్ తక్షణమే సొంత భవనంలోకి మార్చేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఐసీడీఎస్ పీడీని ఫోన్ ద్వారా ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల నూతన భవన నిర్మాణాలను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల బోధనా తీరుపై విద్యార్థుల నుంచి సానుకూల స్పందన రావడంతో వారిని మంత్రి దుర్గేష్ వారిని అభినందించారు.డి.ముప్పవరం ప్రజలతో మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా మాట్లాడారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. డి. ముప్పవరం గ్రామ అభివృద్ధికి దాదాపు రూ.కోటి రూపాయలు ఖర్చు చేశామన్నారు. గ్రామానికి అంతర్గత రోడ్లు, వాటర్ ట్యాంక్ కావాలని ప్రజలు అడిగారు. వీధి దీపాల సమస్యలను ప్రస్తావించారు. ప్రభుత్వంతో చర్చించి స్థానికంగా పదో తరగతి వరకు ఉండేలా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్ పాఠశాలగా మార్పు చేశామన్నారు. విద్యార్థుల బాగోగులే తమకు ముఖ్యమన్నారు. ఉగాది నాటికి రోడ్డు పనులు ప్రారంభమవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, విద్యాశాఖ అధికారులు మరియు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రేకపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులను సిపిఎం నాయకుల పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలంలో మారుమూల గ్రామాల్లో ప్రజలు తున్న జ్వరాలు స్థానిక ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి, ఈ క్రమంలో గులేటివాడ గ్రామానికి చెందిన పలువురు తీవ్ర జ్వరంతో రేకపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేరడంతో, విషయం తెలుసుకున్న సిపిఎం నాయకులు మంగళవారం ఆసుపత్రికి వెళ్లి జ్వరంతో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. గుల్లేటివాడ గ్రామానికి చెందిన సున్నం మౌనిక, శ్యామల వెంకట్ లక్ష్మి, మరియు వంజం రాము గత కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో బాధపడుతూ, గ్రామంలో ప్రాథమిక చికిత్స పొందినప్పటికీ ఫలితం లేకపోవడంతో, మెరుగైన వైద్యం కోసం వారు రేకపల్లి ప్రభుత్వ



ఆసుపత్రిలో చేరారు. బాధితులను పరామర్శించిన సి పి ఎం బృందం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది అని అడిగి తెలుసుకొని, అనంతరం వైద్యులతో మాట్లాడి చికిత్స అందుతున్న తీరును సమీక్షించారు. టైఫాయిడ్ నిర్ధారణ వైద్యులను అడిగి తెలుసుకోగా, బాధితులకు నిర్వహించిన రక్త పరీక్షల్లో టైఫాయిడ్ సోకినట్లు నిర్ధారణ అయిందని వారు తెలిపారు. బాధితులకు అవసరమైన మందులు, ఇంజక్షన్లు ఇస్తున్నామని, ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. కలుషిత నీరు, ఆహారం వల్ల టైఫాయిడ్ వ్యాపిస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు ఈ సందర్భంగా సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు గ్రామాల్లో పారిశుధ్య లోపం, మంచినీటి కలుషితం కారణంగానే ఇటువంటి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలం ముగిసిన తర్వాత లేదా వాతావరణ మార్పుల సమయంలో ఏజెన్సీ ప్రాంతాల్లో జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉంటోందని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, మారుమూల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందేలా చూడాలని సిపిఎం బృందం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా వర్గ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల కార్యదర్శి నాయకులు గుండెపూడి లక్ష్మణరావు, ప్రజానాట్య మండలి సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మరణించిన బాధితుల కుటుంబాలకు మంత్రి దుర్గేష్ పరామర్శ

మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా

ప్రజాభూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం/నిడదవోలు

ధవళేశ్వరం గ్రామానికి చెందిన బర్రి పైడారావు విద్యుత్ షాక్‌కు గురై ప్రమాదవశాత్తు మృతి చెందిన వార్త విన్నవెంటనే రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి దుర్గేష్ వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని పైడారావు భౌతిక కాయానికి ఘన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అదేవిధంగా, ధవళేశ్వరం శాంతి రామ్ హాస్పిటల్ సమీపంలో ఆర్టీసీ బస్సు, మోటార్ సైకిలును ఢీకొన్న దుర్ఘటనలో మద్దూరు లంక గ్రామానికి చెందిన దంపతులు యర్రంశెట్టి శ్రీనివాసు, యర్రంశెట్టి బేబీ అక్కడికక్కడే మృతి చెందడంపై మంత్రి దుర్గేష్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి భౌతిక కాయాలను సందర్శించి నివాళులర్పించిన మంత్రి దుర్గేష్ ఆ కుటుంబానికి ఎదురైన తీరని లోటు పట్ల ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.అనంతరం నిడదవోలు పట్టణ 10వ వార్డు కౌన్సిలర్ ఆరుగొల్లు వెంకటేశ్వరరావు సతీమణి ఆరుగొల్లు అన్నపూర్ణ గారు (72) మరణించారన్న విషయం తెలుసుకున్న మంత్రి కందుల దుర్గేష్ విచారం వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, శోకతప్త హృదయంతో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు.

జెకెసి ట్రస్ట్ ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు ఏర్పాటు.

ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

నిమ్మలగూడెం గ్రామంలో త్రాగునీటి ఎద్దడి కారణంగా ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు వారి అభ్యర్థన మేరకు జేకేసీ సీటీ ట్రస్ట్ ఆధ్వర్యంలో జమాల్ ఖాన్ త్రాగునీటి బోరును ఏర్పాటు చేశారు. వేసవికాలం నీటి ఎద్దడి అధికంగా ఉండటంతో ప్రజలు త్రాగునీటి ఇబ్బందులకు గురికాకుండా బోరును ఏర్పాటు చేశామని త్రాగునీటి పారులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని నీటి వృధాను అరికడుతూ దీర్ఘకాలంగా బోరు పనిచేసేలా గ్రామస్తులందరూ వారి సహకారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని ఆయన ఈ సందర్భంగా గ్రామస్తులను కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు నిమ్మలగూడెం గ్రామస్తులు ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇనుమూరు గ్రామస్తులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలి

- ఆదివాసి గిరిజన సంఘం.
- రెండు రోజులు పాదయాత్ర పాదయాత్ర

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఇనుమూరు గ్రామస్తులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆదివాసి గిరిజన సంఘం బుట్టాయగూడెం మండల కమిటీ డిమాండ్ చేసింది. మండలం లోని ఇనుమూరు నుండి కోట రామచంద్రపురం, ఐటీడీఏ వరకు మార్చి 17 ,18 రెండు రోజుల పాదయాత్రను మంగళవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో మొడియం నాగమణి ఆదివాసి గిరిజన జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తెల్లం రామకృష్ణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.రవి మాట్లాడుతూ ఇనుమూరులోని సుమారు 100



ఎకరాలు ఏ డబ్ల్యు డి ప్రభుత్వ భూములను ఇనుమూరు గిరిజనులే తరతరాలుగా సాగు చేస్తూ ఉండగా, గిరిజనేతరులు ఇచ్చిన లంచాలు తీసుకుని తహసిల్దార్ మొక్కజొన్న పంటలను ధ్వంసం చేశారన్నారు. గిరిజనులు సాగులో ఉన్న భూములను ఆర్ ఎ ఆర్ పేరిట కొనుగోలు చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70, ఎల్ టి ఆర్ చట్టం ప్రకారం గిరిజన భూములు 55 వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని అసెంబ్లీ సాక్షిగా అప్పటి గిరిజన శాఖ మంత్రి రెడ్యానాయక్ ప్రస్తావించారని గుర్తు చేశారు. అదేవిధంగా, వివాదాల్లో ఉన్న భూములను, 1/70 చట్టం భూములను ఆర్ అండ్ ఆర్ లో కొనుగోలు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు.ఇనుమూరు గ్రామస్తులు, నాయకులు 20 మంది నిర్వాసితులపై నమోదైన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. గత ఆర్డిఓ ఇచ్చిన ప్రొటెక్షన్ ఆర్డర్ ను రద్దు చేయాలని గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోలోజు నాగేశ్వరరావు, కారం భాస్కర్ ,చంద్రు బుల్లమ్మ, కారం ముత్యాలరావు, భీమరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి వెంకట్రావు, మడివి చలపతిరావు, ఎం శ్రీదేవి, పి అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఎదగాలి

ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ యువత తమ జీవితాలను ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. యువతకు ఎక్కువగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.మంగళవారం ఏలూరు అశోక్‌నగర్‌లోని కేపీడీటీ హైస్కూల్ ఆడిటోరియంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ ప్రాంతాలకు చెందిన



21 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు జాబ్‌మేళాలో పాల్గొని అభ్యర్థుల ఎంపిక చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా మంత్రి నారా లోకేష్ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో ఉద్యోగాల కోసం యువత వెతుక్కుంటూ వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం అర్హత కలిగిన అభ్యర్థులను కంపెనీలే వెతుక్కుంటూ వస్తున్నాయని అన్నారు.ఈ జాబ్‌మేళాలో మొత్తం 1496 ఉద్యోగాలకు అవకాశం ఉండగా, 352 మంది అభ్యర్థులు తమ వివరాలను నమోదు చేసుకున్నారు. అందులో 175 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయి. అనంతరం ఎమ్మెల్యే వారికి నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి కె. ప్రవీణ్, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,టిడిపి నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, సీనియర్ నాయకులు బెల్లపుకొండ కిషోర్,లంకపల్లి మాణిక్యాలరావు, ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# పునఃసర్వేపై రైతులతో ముఖాముఖి

## సమస్యలు తెలుసుకున్న జిల్లా భూసర్వే అధికారి అన్సారి

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలంలోని అడవి నెక్కలం గ్రామంలో నిర్వహిస్తున్న నాల్గవ దశ పునఃసర్వే కార్యక్రమాన్ని జిల్లా భూసర్వే అధికారి ఎస్.కె.యం.డి. అన్సారి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఆయన స్థానిక రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, పునఃసర్వే ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూమి సరిహద్దుల నిర్ధారణ, పట్టాదారు పాస్ పుస్తకాల సవరణలు, సర్వే సమయంలో తలెత్తుతున్న ఇబ్బందులు వంటి అంశాలపై రైతులు వ్యక్తం చేసిన సందేహాలకు ఆయన స్పష్టమైన సమాధానాలు ఇచ్చి, పునఃసర్వే



విధానంపై పూర్తి అవగాహన కల్పించారు. అలాగే, గతంలో ఆడపిల్లలకు 'పసుపు కుంకుమ' కింద ఇచ్చిన భూములు, అన్నదమ్ముల మధ్య భాగస్వామ్యంగా విభజించిన (పార్టిషన్) పొలాలకు సంబంధించిన దస్తావేజులు ఉన్నట్లయితే వాటిని సమర్పించాలని సూచించారు. అటువంటి అంశాలను పరిశీలించి పరిష్కారం చేయడం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఎలాంటి సందేహాలు ఉన్నా నిర్భయంగా అధికారులను సంప్రదించాలని, పునఃసర్వే ప్రక్రియను సక్రమంగా పూర్తిచేయడంలో సహకరించాలని అన్సారి కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రామకృష్ణ, ఆగిరిపల్లి మండలం రీ సర్వే అధికారి మరియన్న, గ్రామ సెక్రటరీ లక్ష్మి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ముంపుకు గురైన మా భూములకు భూమికి-భూమి లేదా నష్టపరిహారం ఇప్పించాలని వినతిపత్రం

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



పోలవరం ప్రాజెక్ట్ వలన ముంపుకు గురైన మా భూములకు భూమికి-భూమి లేదా నష్టపరిహారం ఇప్పించాలని, గుర్రంపేట, నూతిగూడెం, సున్నం వారి గూడెం, ఉమ్మడి వరం, పెద్ద మట్టపల్లి, చిన్న మట్టపల్లి గ్రామ నిర్వాసిత ప్రజలు, మంగళవారం పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ధవళేశ్వరం వారికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నిర్వాసిత ప్రజలు మాట్లాడుతూ మండలంలోని చింతలగూడెం రెవెన్యూ గ్రామ పరిధిలోని ఇందిరా సాగర్ (పోలవరం) ప్రాజెక్ట్ నిర్మాణం కొరకు 41.15 కాంటూరు లెవల్లో ముంపుకు గురయ్యే మా భూముల భూసేకరణ ప్రక్రియ డి.16.08.2007న నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వం వారు భూమిని సేకరించి ఉన్నారని అన్నారు. మా నివాస గ్రామాలు 45 కాంటూరు లెవల్లో ఉన్నాయి, అట్టి భూములకు ఎ. 6-15 సెంట్లు పైబడిన భూమికి భూమి ఆనాటి జి.ఒ ప్రకారం నష్టపరిహారం (నగదు) చెల్లించినారు. ఎ. 6-15 సెంట్లకు తక్కువగా ఉన్న భూములకు భూమికి భూమి ఇస్తా మని ప్రభుత్వం వారు చెప్పినట్లుగా తెలిపారు. 2007 సంవత్సరం నుండి ఇనాటి వరకు అట్టి భూములకు ఎటువంటి భూమిని మా రైతులకు ఇవ్వలేదని, అలా మినహాయించిన మిగులు భూములకు వ్యవసాయ సాగుకు అనుకూలంగా ఉండి, రైతులు కోరిన చోట భూమికి భూమి ఇప్పించాలని లేదా, కొత్త నోటిఫికేషన్ ద్వారా 2013 భూసేకరణ చట్టప్రకారం నష్టపరిహారం (నగదు) మా రైతులకు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దగా పడ్డా రైతన్నకు ఎన్డీయే కూటమి అండ




ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

గత వైకాపా ప్రభుత్వంలో దగా పడ్డ రైతన్నకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అండగా నిలబడి వ్యవసాయానికి, సాగు నీటి అవసరాలకు అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన మంగళ వారం తాళ్లపూడి మండలం లోని తాడిపూడి, పోచవరం గ్రామాల్లో ఇంటింటికి రైతన్న కోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల ప్రభుత్వం రైతు ఖాతాలోకి జమ చేసిన ఆర్థిక సహాయం అందిందా లేదా, అన్న విషయాన్ని అరా తీస్తూ పర్యటించారు. వ్యవసాయ శాఖ ద్వారా రైతన్నా - మీకోసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్య క్రమంలో భాగంగా తాడిపూడి గ్రామంలో డోర్ టూ డోర్ పర్యటించారు. టుమెన్ కమిటీ మెంబర్ ప్రకాశరావు, కొవ్వూరు తండ్రగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, మండల టీడీపీ అధ్యక్షుడు సిద్ధా దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు నామన పరమేష్, నామా శ్రీరాములు, తాడిపూడి సొసైటీ అధ్యక్షులు నామా కొండబాబు, చెన్నా సత్యనారాయణ, మండల బిజెపి నాయకులు ఇందుగుల రామకృష్ణ, నామా రంగనాయకులు, తిరుమల శెట్టి కృష్ణ, కోటా రు వెంకట్రావు, చలపతి ప్రకాష్, అనపర్తి ప్రసాద్, కూచిపూడి గణపతి, ఆడపాకల శేఖర్, సిద్ధన రాధాకృష్ణ, అన్నమరెడ్డి రమణ, నామా నరేంద్ర, చెన్నా సత్య నారాయణ మరియు అగ్రికల్చర్ అధికారులు ఏ.డి శ్రీనివాస్, హార్టీ కల్చర్ అధికారి శ్రీనివాస్, తాళ్లపూడి ఏ.ఓ రుచిత, తదితర ఎన్డీయే కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పోచవరంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్డీయే కూటమి నాయకులతో పాటు బిషప్ విలియమ్స్, మనసా కూడా పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

విద్య శాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని నిర్వహిస్తున్న తీరు పరిశీలించారు. పిల్లతో కలిసి భోజనం చేశారు. ఆయన పిల్లలతో మాట్లాడుతూ మెనూ ప్రకారం రుచిక భోజనం పెడుతున్నారని పిల్లలని అడిగి తెలుసుకున్నారు. ఇక అందరికి భోజనం చేసే ప్లేట్లు సరిపడనన్ని లేవని తెలిసి అక్కడకు హాజరైన బిషప్ విలియమ్స్, ఆయన కుమారుడు మనష్ స్పందించి భోజనం ప్లేట్ 200 కి పైగా అందిస్తామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్కూల్ బోధ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వాకర్స్ క్లబ్, పాలకొల్లు తరపున పలు సేవా కార్యక్రమాలు



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

నిస్సహాయులకు సాయం చేయడం అంటే సమాజం పట్ల మన బాధ్యతను నెరవేర్చడమేనని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. మంగళవారం క్లబ్ సభ్యులతో కలిసి పలువురికి సాయం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం జనవరాజు, కోశాధికారి పోతుల ఉమా శంకర్ రావు, జవ్వాజి కల్యాణ్, నేతల రమేష్ తదితరులు పాల్గొన్నారు. జిన్నూరు గ్రామానికి చెందిన పేద యువతి కాటం శుభశ్రీ కి ఉపాధి నిమిత్తం 8 వేల రూపాయల విలువైన కుట్టు మిషన్, యలమంచిలి గ్రామానికి చెందిన కోటిపల్లి పూజిత శారీరక ఎదుగుదల సమస్యతో బాధపడుతుండడంతో వైద్య ఖర్చుల నిమిత్తం 6 వేల రూపాయల ఆర్థిక సాయం, పెదమామిడిపల్లి గ్రామానికి చెందిన కుక్కల వేపాలస్వామి అనారోగ్యం తో బాధపడుతుండడంతో అతనికి 4 వేల రూపాయల మందులు క్లబ్ తరపున అందించారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం వ్యవసాయ అధికారి



ప్రజాభూమి ఎన్ పి కుంట మండలంలోని మద్రికొమ్మదిన్నె రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి నాగ మధుసూదన్ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన ఐదు పంచ సూత్రాలైనటువంటి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత వ్యవసాయం, వ్యవసాయ సాంకేతికత, ఆహార ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వ మద్దతు మొదలగు అంశాలపై రైతులకు క్లుప్తంగా వివరించారు. అలాగే ముఖ్యమంత్రి ఉద్దేశం అయినటువంటి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్తూ అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ పథకాల ద్వారా రైతులకు పెట్టుబడి సహాయంగా ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ 90% సబ్సిడీ ద్వారా బిందు సేద్యం, సబ్సిడీపై విత్తనాలు, ఉద్యాన రైతులకు చేయూత, పొలం పిలుస్తోంది, ప్రకృతి వ్యవసాయం, వ్యవసాయ యాంత్రికరణ, పాడి రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం మొదలగు పథకాలపై రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ దండే రవి శంకర్, బీసీ అధ్యక్షుడు పాలగిరి మౌలా సాబ్, మాజీ జెడ్పిటిసి అంజనప్ప నాయుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రెడ్డప్ప, మండల యూత్ కన్వీనర్ రాజశేఖర్ యాదవ్, కూటమి నాయకులు మరియు రైతు సేవా కేంద్ర సిబ్బంది నారాయణస్వామి, రైతులు పాల్గొన్నారు.

## చైతన్య గంగిరెడ్డి మృతి పట్ల సంతాపం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణానికి చెందిన జలసాధన సమితి నాయకులు చైతన్య గంగిరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, డాక్టర్ ఈటి రామ్మూర్తి గంగిరెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గంగిరెడ్డి జనవిజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. కాగా గంగిరెడ్డి మృతి తీరని లోటని జలసాధన సమితి ప్రతినిధులు వెంకట్రామిరెడ్డి, ఆర్.రామ్ కుమార్, జలసావతల సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎం. శ్రీనివాసులు, సిద్ధారెడ్డి రైతుసంఘం నాయకులు బొజ్జా దశరథరామిరెడ్డి తదితరులు పేర్కొన్నారు. గంగిరెడ్డి నిరంతరం హంద్రీనీవా సాధన కోసం పోరాటంతో పాటు రైతులు, కార్మికులు, ప్రజా హక్కుల సాధన కోసం పనిచేశారన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులుగా పనిచేశారని, ఆయన మృతి ప్రజా ఉద్యమానికి తీరనిలోటని విచారం వ్యక్తం చేశారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -గ్రామాల్లో రైతన్న మీకోసం వారోత్సవాలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులను అన్ని విధాలా ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య పేర్కొన్నారు. మంగళవా రం రైతన్న మీకోసం వారోత్సవాలలో భాగంగా ఆయన జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్యతో కలిసి కిరికెర పంచాయతీ మిట్టమీదపల్లిలో ఇంటింటా అవగాహన కల్పించారు. ఇంటింటికి వెళ్లి రైతన్న మీకోసం చేపట్టిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు విధానాల గురించి వివరించారు. దీనికి తోడు వ్యవసాయ, అనుబంధ శాఖలలో జరుగుతున్న కార్యక్రమాలు ముఖ్యంగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఎపిఎఐఎంఎస్ యాప్ ఉపయోగాలు, ప్రకృతి వ్యవసాయం , ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు పంటల సాగు వివరాలు మీద రైతులకి ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ హెచ్.ఎన్.రాము, పిఎసిఎస్ చైర్మన్ శంకరప్ప, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, ఉద్యాన అధికారి మహేష్ నాయక్, పట్టు పరిశ్రమ అధికారి ఆదిశేషు, బొజ్జప్ప, నవ్య, రైతులు పాల్గొన్నారు.

## బిట్ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ సమీపంలోని బి.ఐ.టి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మంగళవారం జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన ప్రముఖ మల్టీ నేషనల్ సంస్థ సమోస్ హెట్ ఆధ్వర్యంలో ఈ మేళా నిర్వహించారు. ప్రొడక్షన్ ఇంజినీర్ ఉద్యోగాల కోసం విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ నియామక ప్రక్రియలో కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు ఐశ్వర్య, అర్పిత, సాంకేతిక బృందం సభ్యులు మిలాన్, సంతోష్ విద్యార్థులకు మౌఖిక, ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో బి.ఐ.టి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఆయా కళాశాలలకు చెందిన మొత్తం 40 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. పి. చంద్ర మోహన్, ప్రిన్సిపాల్ డా. ఏ. రమేష్ ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అలాగే ఆయా అభ్యర్థుల భవిష్యత్తు విజయవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా సంబంధిత కంపెనీ మరి కొంతమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమాన్ని ప్లేస్ మెంట్ కోఆర్డినేటర్ సుదర్శన్ రాజు, తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.



# ధర్మవరంలో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ అవగాహన సదస్సు

- చేనేత అంటే ధర్మవరం... ధర్మవరం అంటే చేనేత -- మంత్రి సత్య కుమార్ యాదవ్.
- చేనేత కార్మికుల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం -- సత్య కుమార్ యాదవ్
- ధర్మవరం పట్టు చీరకు గ్లోబల్ గుర్తింపు లక్ష్యం -- మంత్రి సవిత స్పష్టం
- 8 నెలల్లో ధర్మవరం మెగా క్లస్టర్ ప్రారంభిస్తాం -- మంత్రి సవిత

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌పై మంగళవారం చేనేత కార్మికుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. కార్యక్రమం ప్రారంభానికి ముందు ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవిత, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, టెక్స్టైల్ కమిషనర్ రేఖా రాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ,.... తాను ధర్మవరం కూటమి అభ్యర్థిగా వచ్చిన ప్రారంభ దశలో చేనేత రంగంపై పరిమిత అవగాహన ఉన్నప్పటికీ, స్థానిక నాయకులు పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదన్ రెడ్డి ఈ రంగంలోని సమస్యలను వివరించారు. చేనేత కార్మికుల సమస్యలు తనను ఈ రంగంపై లోతుగా అధ్యయనం చేయడానికి ప్రేరేపించాయని తెలిపారు. ధర్మవరం అంటే చేనేత, చేనేత అంటే ధర్మవరం" అనే స్థాయికి ఈ ప్రాంతం ఎదిగిందని, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ధర్మవరం పట్టు చీరలు మన పూర్వీకుల గొప్ప వారసత్వానికి ప్రతీక అని కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు హ్యాండ్లూమ్ మెగా క్లస్టర్‌ను ధర్మవరానికి తీసుకురావడం తనకు ఒక బాధ్యతగా భావించి, కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, సహకారంతో ఈ ప్రాజెక్టును సాధించడం ఒక కీలక విజయమని మంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్ట్ కోసం స్థలం సేకరణలో ఎదురైన సవాళ్లను వివరించి, అనేక ప్రాంతాలు పరిశీలించిన తరువాత మార్కెట్ యార్డ్ స్థలాన్ని ఎంపిక చేసి, ముఖ్యమంత్రి గారు మరియు సంబంధిత మంత్రులు, అధికారుల సహకారంతో ఈ ప్రక్రియను విజయవంతం చేశాం అని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ గారికి, రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవిత, టెక్స్టైల్ కమిషనర్ రేఖారాణికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రూ.40 కోట్ల కేంద్ర నిధులతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టును మాస్టర్ వీవర్స్ భాగస్వామ్యంతో రూ.100 కోట్ల స్థాయికి విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మెగా క్లస్టర్ ద్వారా ఆధునిక టెక్నాలజీ, డిజైనింగ్ సదుపాయాలు, జాక్వార్డ్ వ్యవస్థలు, అలాగే పర్యావరణానికి అనుకూలంగా జీరో లిక్విడ్ డిశ్చార్జ్ విధానంతో ఆధునిక డైయింగ్ యూనిట్ వంటి అన్ని సౌకర్యాలను ఒకే చోట అందించనున్నామని వివరించారు. దీని ద్వారా నేయర్ల ఉత్పాదకత పెరగడంతో పాటు వారి ఆదాయం 25--30 శాతం వరకు పెరుగుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ధర్మవరం చీరలు ఇతర ప్రాంతాల పేరుతో మార్కెట్లోకి వెళ్లిన పరిస్థితిని మార్చి, ధర్మవరం సిల్క్ అనే బ్రాండ్‌ను బలోపేతం చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడం తమ లక్ష్యమని మంత్రి గారు పేర్కొన్నారు. ధర్మవరం చేనేతకు దేశవ్యాప్తంగా పెరుగుతున్న గుర్తింపును ప్రస్తావిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ గారు సహా పలువురు ప్రముఖులు ధర్మవరం పట్టు చీరలను ప్రశంసించారని తెలిపారు. అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ఠలో ధర్మవరం పట్టు వినియోగం, తిరుమల శ్రీవారి సాలువాల ఆర్డర్లు స్థానిక నేతన్నలకు రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. అదేవిధంగా ధర్మవరం నాగరాజ్ వంటి నేతన్నల ప్రతిభ దేశవ్యాప్తంగా చేనేత రంగానికి మరింత గౌరవాన్ని తీసుకువస్తోందని కొనియాడారు. ఇక ధర్మవరం సమగ్ర అభివృద్ధిలో భాగంగా 70 కోట్ల వ్యయంతో రేగాటిపల్లె సమీపంలో ఆయుర్వేద మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే కాకుండా ధర్మవరం ఆర్థికాభివృద్ధికి, చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపే మహత్తర ఉద్యమమని ఆయన స్పష్టం చేశారు. చేనేత రంగాన్ని బలోపేతం చేసి నేతన్నల జీవనోపాధిని మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై సూచనలు అందించాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర జౌళి శాఖ మంత్రి సవిత మాట్లాడుతూ, చేనేత కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నేతన్నల ఆరోగ్య రక్షణకు యూనివర్సల్ హెల్త్ పాలసీలో ప్రాధాన్యతనివ్వనున్నట్లు పేర్కొంటూ, త్వరలోనే "నేతన్న భరోసా" పథకం కింద చేనేతలకు రూ.25 వేల ఆర్థిక సాయం అందించనున్నామని వెల్లడించారు. ధర్మవరం మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌ను సుమారు రూ.38 కోట్లకు పైగా నిధులతో ఏర్పాటు చేసి, ఎనిమిది నెలల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ క్లస్టర్ ఏర్పాటుతో సుమారు 8 వేల మంది మహిళలకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ సాధనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి పాత్ర కీలకమని ప్రత్యేకంగా కొనియాడారు. అలాగే ఏప్రిల్ 1వ తేదీ నుండి చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందజేయనున్నట్లు ప్రకటిస్తూ, మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనివల్ల వారికి సంవత్సరానికి గణనీయమైన ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పెన్షన్లు అందిస్తున్నామని, థ్రిఫ్ట్ ఫండ్ నిధులు విడుదల చేయడంతో పాటు చేనేత సహకార సంఘాల బకాయిలను కూడా చెల్లిస్తున్నామని వెల్లడించారు. చేనేత ఉత్పత్తుల విక్రయాలను పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎగ్జిబిషన్లు, బజార్లు నిర్వహిస్తున్నామని, 90 శాతం సబ్సిడీపై స్టాండ్ లూమ్స్ అందజేస్తున్నామని తెలిపారు. ధర్మవరంలో చేనేత ఉత్పత్తుల ప్రోత్సాహం కోసం ఏపీ సి ఓ షోరూమ్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ధర్మవరం చేనేత రంగానికి కొత్త దిశను చూపించడంతో పాటు నేయర్ల జీవనోపాధిని మెరుగుపరచే కీలక అడుగుగా నిలుస్తుందని, ప్రభుత్వం చేనేత రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ కమిషనర్ రేఖా రాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ధర్మవరం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, జౌళి శాఖ అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

### -కార్మిక నాయకులు రవికుమార్ డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని పారిశ్రామిక వాడ లో ఉన్న పలు కార్మాగారాల్లో పనిచేస్తున్న కార్మికులకు అందాల్సిన వేతనాలు, ఇతరత్రా బకాయిలను వెంటనే మంజూరు చేయాలని పారిశ్రామిక వాడ కార్మిక సంఘం అధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పారిశ్రామికవాడలో కార్మికులకు మద్దతుగా బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, తూమకుంట పారిశ్రామిక వాడలోని షాలిమార్ ఇన్సెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో గతంలో పనిచేస్తున్న కార్మికులు తమ విధులకు రాజీనామా చేసి నెలలు గడుస్తున్నా కార్మికులకు రావాల్సిన బకాయి జీతాలు, గ్రాట్యూటి చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆయా విషయాలను ప్రశ్నించిన కార్మికులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి జైలులో వేయిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. చట్ట ప్రకారం రావాల్సిన జీతభత్యాలు గ్రాట్యూటి అడిగితే జైలులో పెట్టిస్తారా అంటూ ప్రశ్నించారు. కార్మికులకు వేతనాలు, చెల్లించకుండా బెదిరింపులకు పాల్పడుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం తమ పద్ధతి మార్చుకోవాలని, లేనిపక్షంలో కార్మిక శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటాలను ఉద్ధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు శివానంద, సురేష్, అయాజ్ సిపిఐ నాయకులు మారుతి రెడ్డి, పవర్ గేర్ కార్మిక సంఘం నాయకులు తిప్పే స్వామి, ఆనంద్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మాతా, శిశు మరణాలు పునరావృతం కాకూడదు

### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫైరోజా బేగం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

క్షేత్ర స్థాయి సిబ్బంది అతి క్లిష్టమైన గర్భవతులకు సుఖప్రసవం అయ్యే వరకు నిరంతరం గమనిస్తూనే వుండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, లా ప్రభుత్వాసుపత్రి వైద్యులు సిబ్బందితో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. తల్లీ, బిడ్డల ప్రాణాలు చాలా అమూల్యమైనవన్న విషయాలు మరువకూడదని సూచించారు. ఇటీవల ప్రభుత్వ ఆసుపత్రులు ప్రసవం నిమిత్తం వచ్చిన గర్భవతి, బిడ్డ మరణంపై నిన్నటి రోజు ప్రభుత్వ అస్పత్రిలో జరిగిన తల్లీబిడ్డల మరణశీపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మరణించిన గర్భవతి వివరాలు, క్షేత్ర స్థాయిలో అందించిన సేవలు, ఆమె ఇదివరలోని నాలుగు గర్భాల ఆరోగ్య సేవల వివరాలు క్షేత్ర స్థాయి సిబ్బందితో వివరాలను తెలుసుకున్నారు. మాతా, శిశుమరణాలు పునరావృతం కాకూడదని, సకాలంలో స్పందిస్తే ఇటువంటి పరిస్థితులు రావని, ప్రసవ గడువు సమీపిస్తున్నవారి వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బందిని పురమాయించాలని వైద్యాధికారులను ఆమె ఆదేశించారు. అలాగే డిసిహెచ్ఎస్ డాక్టర్ మధుసూధన్ డాక్టర్ బాబాబుడేన్ తో గర్భవతి అస్పత్రిలో చేరినప్పటి నుండి జరిగిన పరిణామాలు అందించిన సేవల గురించి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో గైనిక్ విభాగం వ్యాట్సాప్ గ్రూపుల ద్వారా ఈడిడి నిండిన వారి వివరాలు గమనిస్తూ వారు అస్పత్రిలో చేరే సమాచారం తెలుసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాజగోపాల్, డాక్టర్ జనార్దన్, డి పి హెచ్ ఎన్ ఓ వీరమ్మతో పాటు పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలకు చెందిన వైద్యాధికారులు పాల్గొన్నారు.

## మోతుకపల్లిలో మురికి కాలువ నిర్మాణానికి భూమిపూజ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు మోతుకపల్లి ఎస్సీ కాలనీలో మురికి కాలు వ నిర్మాణానికి మంగళవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, వార్డు ఇన్చార్జిలు చంద్రమోహన్ యాదవ్, రాఘ వేంద్ర భూమిపూజ చేసి పనులను ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హిందూపురం అభివృద్ధి కోసం ఇటీవల విడు దలైన ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నూతన కాలువలు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఆ నిధులతో హిందూపురం పట్టణ రూపురేఖలు మార్చి, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని తెలిపారు. రాష్ట్రంలోనే హిందూపురం అభివృద్ధిలో ముందంజు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శంకర్ బూత్ ఇంచార్జీ రామిరెడ్డి, రాజు, కన్నయ్య, గోపాల్ రెడ్డి,ఆనంద్, శ్రీనివాస్, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.డి.టికి ఎఫ్ ఆర్ సి ఏ పునరుద్ధరణ వెంటనే చేయాలి

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్పెయిన్ దేశం (స్పానిష్) నుంచి వచ్చారు. ఆయన భారతదేశానికి 1969 సంవత్సరం అనంతపురం జిల్లాలో నిరుపేదలకు సేవ చేయడానికి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంస్థను స్థాపించారు. విన్సెంట్ ఫెర్రర్ లక్ష్యం పేదరిక నిర్మూలన, వైద్యం, విద్య, గ్రామీణ అభివృద్ధి జిల్లా ప్రాంతంలో పేదలకు ముఖ్యంగా దళితులు, వెనుకబడిన వర్గాలకు దేవుడిగా సేవలందించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ జిల్లా అధ్యక్షుడు గంటల నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు వై ఆర్ కృష్ణ, రాయలసీమ బీసీ ఐక్యవేదిక కొట్టాల శ్రీరాములు, కార్యదర్శి శ్రీనివాసులు, పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయంలో కలిసి మెమొరండం ఇవ్వడం అయినది. ఆర్ డి టి సంస్థ ను గురించి వక్తలు మాట్లాడుతూ ప్రపంచ దేశాల నుండి విరాళాలు సేకరించి ఆర్.డి.టి. సంస్థను ఏర్పాటు చేసి ఆనాటి నుండి ఈనాటి వరకు నిస్వార్థ సేవ అందిస్తున్నారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా పేద ప్రజల సేవలో నిమగ్నమై ఉన్న ఆర్.డి.టి కి ఇన్ని రోజుల తర్వాత ఎఫ్ సి ఆర్ ఏ నిధులకు అడ్డుకట్ట వేయడం అంటే ఈ ప్రాంత ప్రజలను హింసించడం, అవమానించడమే అని అన్నారు. స్వాతంత్ర్యానంతరం రాయలసీమను మూడుసార్లు విభజించి, ముక్కలుముక్కలుగా విడగొట్టి, చెడగొట్టి రాయలసీమ ప్రాంతంలో దాతు, డొక్కల కరువులు వస్తున్నా, తుంగభద్ర కృష్ణా నదులపై జాతీయ ప్రాజెక్టులను నిర్మించాలని ఏ రోజు ఆలోచించలేదన్నారు. ప్రభుత్వాలు, ఆర్.డి.టి. లాంటి స్వచ్ఛంద సంస్థలను కూడా లేకుండా చేసి "అమ్మ పెట్టొద్దు - అడుక్కు తినొద్దు" అన్నట్లు చేయడం న్యాయం కాదన్నారు.

దేశంలో, రాష్ట్రంలో గల బహుళ జాతి కంపెనీల యజమానులు లాగా ఆర్.డి.టి. సంస్థ రాజకీయ పార్టీలకు, విరాళాలు, వారుచెప్పిన వారికి ఉద్యోగాలు ఇవ్వదన్నారు. పాలకులకు పైసా కూడా ఇవ్వకుండా, ప్రభుత్వాలకు సమాంతరంగా ప్రజలకు సేవ చేస్తూ, ప్రజల మన్ననలు పొందుతున్నదన్నారు. అటువంటి ఆర్.డి.టి. లేకుండా పోతే ముఖ్యంగా అనంతపురము జిల్లాకు జరగబోయే నష్టం ఊహించలేమన్నారు. ఆర్.డి.టితో లబ్ది పొందుతున్న పేద ప్రజలు, అందులో పనిచేస్తున్న ఉద్యోగులు జీవితాలు రోడ్డు మీద పడతాయిన్నారు. కావున కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సంబంధించిన నాయకుడిగా ఆర్.డి.టి.ని రక్షించాల్సిన బాధ్యత సత్య కుమార్ యాదవ్ మంత్రి ఎక్కువగా వుందని భావిస్తున్నాము. ఎఫ్ సి ఆర్ ఏ ఆలస్యం అయ్యే పరిస్థితి ఉంటే తాత్కాలికంగా ప్రజలకు అత్యంత సురక్షిత సేవలను అందిస్తున్న విద్య, వైద్య రంగానికి రాష్ట్ర బడ్జెట్ నుండి 200 కోట్లు వెంటనే మంజూరు చేసి ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణ చేయాలని, తర్వాత ఆ డబ్బును జమ చేసుకొని ఆర్.డి.టికి తక్షణ ఉపశమనం కల్పించవలసినదిగా కోరుచున్నాము. అలాగే కేంద్ర ప్రభుత్వంతో మీకున్న సంబంధాలు రీత్యా హోంశాఖా మంత్రి అమిత్ తో అవసరమైతే ప్రధానమంత్రితో మాట్లాడి ఆర్.డి.టిని ఈ ప్రాంతంలో శాశ్వతంగా నిలబెడతారని ఆశిస్తున్నాము.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

బుధవారం 18 మార్చి 2025

# బుడ్డ శనిగ రైతులకు ఇవ్వాల్సింది కొండంత -ఇచ్చింది గోరంత

## ముఖ్యమంత్రి గారూ!కొత్త పింఛన్లు ఎప్పుడు? - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



ప్రజా భూమి, కడప సిటీ : జిల్లాలో బుడ్డ శనిగ రైతులకు ప్రభుత్వం ఇవ్వాల్సింది కొండంతగాగా ఇప్పటివరకు ఇచ్చింది గోరంతని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ఫిబ్రవరి నెల 19వ తేదీన కడప జిల్లాలో 21 బుడ్డ శనిగ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, క్వింటాలుకు 5875 రూపాయలు చొప్పున మార్క్ ఫెడ్ ద్వారా ఈ కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల వద్ద నుండి కొనుగోలు చేయడం జరిగిందని తులసి రెడ్డి వివరించారు. ఇంతవరకు జిల్లాలో3032 మంది రైతుల వద్ద నుండి,12,630 మెట్రిక్ టన్నుల బుడ్డ శనిగలను కొనుగోలు చేయడం జరిగింది. ప్రభుత్వం వీరికి 74.21 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 1.68 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చింది. ఒకవైపు వరి ధాన్యం రైతులకు కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటూ ఉంది. మరి బుడ్డ శనిగ రైతులకు సంబంధించి నెలరోజులైనప్పటికీ వారి ఖాతాల్లో డబ్బు జమ చేయకపోవడం దురదృష్టకరం. ఇప్పటికే చాలా ఆలస్యమైంది.ఇంక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే బుడ్డ శనిగ రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతున్నప్పటికీ వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పింఛన్లకు సంబంధించి కొత్తగా ఒక్కరికి కూడా ఇవ్వకపోవడం శోచనీయమని తులసి రెడ్డి అన్నారు.ఈ 21 నెలల్లో పింఛన్లు పొందుతున్న వారు కొందరుచనిపోయారు.అనేకమంది కొత్తవారు అర్హులయ్యారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో 2024 మార్చిలో 66 లక్షల 34 వేల 372 మంది పింఛన్లు పొందగా కూటమిపాలనలో 2026 మార్చి లో 60 లక్షల 69 వేల 664 మందికి మాత్రమే పింఛన్లు ఇవ్వడం జరిగింది.అనగా 5 లక్షల 64 వేల 709 మందికి కోత పెట్టడం జరిగింది. 2026 ఫిబ్రవరిలో 60 లక్షల 96వేల 108 మంది పింఛన్లు పొందగా 2026 మార్చిలో 60 లక్షల 69 వేల 664 మంది పింఛన్లు పొందారు. అనగా ఒక నెలలోనే 26వేల మందికి కోత విధించడం జరిగింది. రెండు లక్షల 50 వేల పెండింగ్ దరఖాస్తులున్నాయి. 21 నెలలు అయినప్పటికీ పెండింగ్ దరఖాస్తులను ప్రభుత్వం పరిష్కరించలేదు. బీసీ,ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని కూటమి పార్టీలు సూపర్ సిక్స్ హామీలలో లో చెప్పడం జరిగింది.దాదాపు 17 లక్షల మంది ఈ పథకం కింద అర్హులు ఉన్నారు. నెలకు 4000 రూపాయలు చొప్పున ఈ 21 నెలల్లో ఒక్కొక్కరికి 84 వేల రూపాయలు ప్రభుత్వం ఎగొట్టడం జరిగింది. కొత్తగాఅర్హులైనవృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు 2026 ఏప్రిల్ మాసం నుంచి పెన్షన్ సౌకర్యం కల్పించాలి. కుటుంబంలో ఒక్కరికే పెన్షన్ ఇవ్వడం కాకుండా ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.వృద్ధాప్య,వితంతు,దివ్యాంగుల పెన్షన్లు కుటుంబ పెన్షన్లు కావు.ఇవి వ్యక్తిగత పెన్షన్లు.బిసి,ఎస్సి, ఎస్టి,ముస్లిం మైనారిటీలకు 2026 ఏప్రిల్ నుండి 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్లు ఇవ్వాలి. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రహ్మణ్యం,ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి,వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, బండారు వెంకటేశు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై అధికారులు చొరవ చూపాలి

## - మండల సమావేశంలో ఏంపిపి సుదర్శన్ రెడ్డి ఎదుట సమస్యలు వెల్లువ



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చొరవ చూపాలని ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పలు సమస్యలపై సభ దృష్టికి తీసుకువచ్చారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతుల ఖాతాలలో చాలా మంది రైతులకు నగదు జమ కావడం లేదని సభ్యులు తెలిపారు. మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులను విస్మరించడం బాధాకరమన్నారు. హౌస్ హోల్డ్ మ్యాప్ ఆధారంగా అన్నదాత సుఖీభవ వేయడం చాలామంది రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సభ్యులు సభ ఎదుట వాపోయారు. చుక్కల భూముల సమస్యలు పరిష్కారం చేయకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సభ్యులు వాపోయారు. భూములు రీ సర్వే చేస్తున్న గ్రామస్థాయిలో అది సక్రమంగా అమలు కావడం లేదని వాపోయారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందాల్సిన కోడిగుడ్లు, చిక్కీలు వారానికి రెండు రోజులకు కూడా యిచ్చే పరిస్థితులు లేవని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. వయసు 14 నుండి 15 లోపు గల ఆడపిల్లల కు ప్రభుత్వం ఉచితంగా హెచ్ బి వన్ వ్యాక్సిన్ ను అందిస్తుందని ప్రతి ఒక్కరూ కూడా తప్పకుండా ఆడపిల్లలు వ్యాక్సిన్ను వేయించుకోవాలని వైద్యులు సుమలత తెలిపారు. హెచ్.బి వ్యాక్సిన్ పై పాఠశాలల్లో అవగాహన కల్పించి ఆడపిల్లలకు తప్పక వ్యాక్సిన్ వేయించేలా చూడాలని సభ్యులు వైద్యులను కోరారు. ఐదు సంవత్సరాలగా మండల సమావేశ కార్యక్రమంలో తాము ఎన్నో సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చామని,ఇప్పటివరకు ఐదేలల్లో ఒక సమస్య కూడా పరిష్కారం కాలేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. బూడిద గుంటపల్లెలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని అనేకమార్లు సభ ఎదుట కు తీసుకువచ్చిన తాహసిల్దార్ పట్టించుకోక పోవడం బాధాకరం అని సర్పంచ్ సంధ్యారాణి ఆవేదన చెందారు. తాగునీటి బోరుకు మరమ్మతులు చేయలేకపోవడం కూడా బాధాకరమనీ, ప్రజలు ఆగ్రహ కానికి గురికాకముందే అధికారులు చొరవచూపి మరమ్మత్తులు చేయించాలని కోరారు. చెంచర్ల పల్లెలో తాగునీటి సమస్య తీవ్రతరం అయ్యిందని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పట్టించుకోవడంలేదని వాపోయారు. చౌటుపల్లి ఎస్సీ కాలనీలో మోటార్ రిపేర్ చేయాలని కోరారు. లక్కిరెడ్డిపల్లి స్మశానంలో వేసిన బోర్లకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదని సభ్యులు తెలిపారు. లక్కిరెడ్డిపల్లె కడప, రాయచోటి ప్రొద్దుటూరు కు ఆర్టీసీ బస్సులు నడపాలని గతంలో పలుమార్లు సభ్యులు సూచించిన యిప్పటికి వరకు ఆర్టీసీ వారు పట్టించుకోవడం లేదన్నారు. ఏప్రిల్ 2 తో పదవీకాలం ముగియనున్న సర్పంచులు ను సమావేశం అనంతరం ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,ఎంపీడీవో రెడ్డయ్య లు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి దుశ్యాలు వాళ్ళతో సత్కరించి అభినందించ్చారు. ఈ కార్యక్రమములో ఎంపిడివో రెడ్డెయ్య , డిప్యూటీ తహసీల్దార్ రెడ్డెన్న, మండల ఉపాధ్యక్షులు సమరసింహ రెడ్డి, రౌతు నాగలక్ష్మి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపిటిసి సభ్యులు దస్తగిరి, కోదండ శ్రీలత, రాములమ్మ, లక్ష్మినారాయణ, ఉదయగిరి యల్లమ్మ, సర్పంచ్ లు షేక్ భేగాం భి, వెంకటనారాయణ రెడ్డి,సిద్దక హరిత, అహల్య, మార్ల సంధ్యరాని, కళాడి సోనిరెడ్డి, రమణయ్య, తుమ్మల చంద్రమ్మ, గొర్ల ఓబులేస్వరమ్మా, గడ్డం కళ్యని, సుబ్బమ్మ,, కేశవయ్య, సి. రెడ్డెయ్య, ఎం. ఈ. ఓ చక్రీనాయక్, వ్యసాయధికారి రాజకుమారి, ట్రాన్సకో ఏ.ఈ. హరినాధ, వెలుగు ఏ. పి. ఎం. నిరంజన్, ప్రభాఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సుబ్బరాయుడు, శంకర్ నాయుడు, వలి, మహేంద్ర బాబు, ఓబులేసు ఐసిడిఎస్సి సిడిపిఓ జాహరాభి , ఈవోపీఆర్డి ఉషారాణి,వాటర్ షెడ్ ఏ. పి. ఓ. వెంకట్రామిరెడ్డి, తుమ్మల హరినాధ, పంచాయితీ కార్యదర్సులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

# అగ్నిమాపక అధికారులకు రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవా పథకాలు




మదనపల్లె, ప్రజాభూమి ప్రతినిధి,మార్చి 17 అగ్నిప్రమాదాల నివారణ, ఆపదలో ఉన్న వారిని ప్రాణాలకు తెగించి కాపాడటంలో అసాధారణ ప్రతిభ కనబరిచిన మదనపల్లె అగ్నిమాపక శాఖా అధికారులకు ప్రభుత్వం ఉత్తమ సేవా పురస్కారాలను ప్రకటించింది. మదనపల్లి జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ రెడ్డి కి విధుల్లో ప్రదర్శించిన అంకితభావానికి ఉత్తమ సేవా పథకం లభించింది. మదనపల్లె అగ్నిమాపక కేంద్రంలో లీడింగ్ ఫైర్ మాన్ గా పనిచేస్తున్న వి. విజయ్ భాస్కర్ రెడ్డికి సేవా పథకం దక్కింది. ప్రతి ఏటా ప్రభుత్వం విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే అగ్నిమాపక సిబ్బందికి ఈ అవార్డులను అందజేస్తుంది. మదనపల్లె ప్రాంతంలో జరిగిన పలు అగ్నిప్రమాదాల సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించి, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో, ప్రాణనష్టం జరగకుండా చూడటంలోనూ వీరిద్దరూ కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా తోటి సిబ్బంది, స్థానిక ప్రముఖులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలియజేశారు. ఈ పురస్కారాలు తమపై మరింత బాధ్యతను పెంచాయని, భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో ముందుంటామని జిల్లా అగ్నిమాపక అధికారి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# గెజిట్ ప్రకారము రుసుము వసూలు చేయాలి

## -అధిక రేట్లు వసూలు చేస్తే పాడిన వేలంపాట రద్దు చేస్తాం

## మున్సిపల్ చైర్మన్,ఇన్చార్జి కమిషనర్



ప్రజాభూమి,పులివెందుల పులివెందుల కూరగాయల దినసరి, మటన్ దినసరి, వాహనాల దినసరి గేటుకు సంబంధించి మున్సిపల్ కార్యాలయం లో ఇంచార్జ్ కమిషనర్ ముని కుమార్ అధ్యక్షతన మంగళవారం వేలం పాట నిర్వహించారు. కూరగాయలకు సంబంధించి 59 లక్షల 16వేలకు భగీరధమ్మ వేలం పాట పాడి దినసరి మార్కెట్ ను దక్కించుకున్నారు. వాహనా లకు సంబంధించి సర్కారు వారి పాట 33 లక్షల 71 వేల రూపాయలు పాడగా గుత్తేదారులు పాడేందు కు ఎవరు ముందుకు రాకపోవడంతో వాహనాల పార్కింగ్ సంబంధించి వాయిదా వేశారు. జంతు వధశాలకు సంబంధించి 33 లక్షల 74 వేల రూపాయలు సర్కారు వారి



పాట పాడగా వెంకట చెన్నా రెడ్డి 6,52,000 పాట పాడి దక్కించుకున్నా రు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,ఇన్చార్జ్ కమిషనర్ ముని కుమార్ లు మాట్లాడుతూ వేలం పాట పాడి దక్కించుకున్న గుత్తేదారులు నేటి సాయంత్రం లోపల మొత్తం అమౌంటును చెల్లించాలన్నారు. అలా చెల్లించని యెడల వేలం పాటను రద్దుచేసి తగ్గు పాట పాడిన వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. వేలం పాట పాడిన మొత్తానికి 18% జీఎస్టీ కలిపి మొత్తం చెల్లించాల న్నారు. గెజిట్ ప్రకారం డబ్బులు వసూలు చేయా లని, అంతకుమించి ఎక్కువ వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు సవాలను రద్దు చేయడం జరుగుతుందన్నారు. వాహనాలకు సంబంధించి తొందర్లో మళ్లీ వేలంపాట నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, గుత్తే దారులు పాల్గొన్నారు.

# జనసేన నాయకుడి చేతిలో దారుణంగా మోసపోయాం

## -- ప్రశ్నిస్తే వేధింపులకు గురవుతున్నాం

## -- న్యాయం చేయాలని అర్తిస్తున్నాం

## -- అధికారులు స్పందించాలని బాధితుల వేడుకోలు




మదనపల్లె ప్రజాభూమి ప్రతినిధి, మదనపల్లె జనసేన నాయకుడు మైఫోర్స్ మహేష్ చేతిలో దారుణంగా మోసపోయామని, నమ్మించి మోసం చేశాడని, ప్రశ్నిస్తే వేధింపులకు గురి చేస్తున్నాడంటూ బాధితులు వాపోయారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కండక్టర్ గా పనిచేస్తున్న గుట్ట రూప మాట్లాడుతూ తన తండ్రి రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో వచ్చిన మొత్తం రూ. 18 లక్షలు మైఫోర్స్ మహేష్ తల్లి లక్ష్మీదేవి తనను నమ్మించి ఇంటి స్థలం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకుందన్నారు. వాళ్ళకు సంబంధం లేని స్థలాన్ని అగ్రిమెంట్ రాసిచ్చి రిజిస్ట్రేషన్ చేసివ్వమంటే ఆ స్థలం వివాదంలో ఉందని, మీ డబ్బులిచ్చేస్తామని ఏడాదిగా వేధిస్తున్నారని చెప్పారు. అధికారులకు ఫిర్యాదు చేస్తే మైఫోర్స్ మహేష్ పార్టీ పేరుచెప్పుకొని అధికారులను మేనేజ్ చేస్తుండటంతో తమకు న్యాయం జరగలేదని ఆరోపించారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా పట్టణానికి చెందిన సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మై ఫోర్స్ మహేష్ తన బిల్డింగ్ లో రెండు పోర్షన్లు అద్దెకు తీసుకొని ఎంజి గ్రాండ్ పేరుతో హోటల్ నిర్వహిస్తూ అద్దె చెల్లించకుండా వేధింపులకు గురి చేస్తున్నాడ న్నారు. తాను కోర్టుకు వెళ్లానని, కోర్టు సైతం అద్దె చెల్లించాలని ఆర్డర్ ఇచ్చినప్పటికి కోర్టు ఆర్డర్ ను సైతం బేఖాతరు చేస్తూ తనకు బకాయి చెల్లించకుండా వేధిస్తున్నాడని వాపోయాడు. ఇప్పటివరకు తనకు రూ.45 లక్షలు బకాయి పడ్డాడని, డబ్బులు కట్టకుండా, హోటల్ ను ఖాళీ చేయకుండా పార్టీ పేరు చెప్పుకొని భయపెట్టడం, కులం పేరుతో కేసులు పెడతానని బెదిరించడం చేస్తూ తనను తీవ్ర ఇబ్బంది పెడుతున్నాడని వాపోయాడు. అధికారులు స్పందించి మోసపోయిన తనకు న్యాయం చేసి, జనసేన నాయకుడి నుంచి రక్షణ కల్పించాలని వేడుకుంటున్నాడు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

# పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తాం



మదనపల్లె ప్రజా ప్రతినిధి, మార్చి 17, మదనపల్లె పట్టణం, నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తామని 20 సూత్రాల కార్యక్రమాలు అమలు ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు.మంగళవారం మదనపల్లె పర్యటనలో భాగంగా సిల్క్ టౌనుగా ప్రసిద్ధిగాంచిన నీరుగట్టువారిపల్లి, చౌడేశ్వరి నగర్ -1 నందు గల శ్రీ రాజరాజేశ్వరి సిల్క్స్ యూనిట్ ని బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్, ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి ప్రశాంత్, ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓసూరి కిరణ్ కుమార్, శ్రీకాంత్, కోసూరి భవాని, పీట్ల అంజలి లతో కలిసి పరిశీలించారు. ముందుగా వారికి శ్రీరాజరాజేశ్వరి సిల్క్స్ అధినేత ఎం.సి. నరసింహులు, ఎం.కాంతమ్మ దంపతులు స్వాగతం పలికారు. ఇందులో భాగంగా లంకా దినకర్ పట్టుచీరలకు ఉపయోగించే ముడిసరుకు, ఒక చీర నేయడానికి పట్టే సమయం, చేనేత కార్మికుల పరిస్థితి తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ చేనేత పట్టుచీరల తయారీ అద్భుతంగా ఉన్నాయన్నారు. ధర్మవరం, పోచంపల్లి, గద్వాల్, కంచి ప్రాంతాలలో తయారయ్యే చీరలకు బ్రాండ్ ఇమేజ్ ఉండడంతో అవి ధర ఎక్కువ పలుకుతున్నాయన్నారు. అదేతరహాలో నీరుగట్టువారిపల్లె పట్టుచీరలకు బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలో పట్టు రాయితీ, చేనేత కార్మికులకు రాయితీ రుణాలు అందుతున్నాయమన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## - టిడిపి క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్



ప్రజాభూమి, వేంపల్లె రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని టిడిపి టౌన్ క్లస్టర్ ఇంచార్జీ మహమ్మద్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలోని 7వ సచివాలయం పరిధిలో “అన్న దాత సుఖీభవ” పథకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో రూ.6,000 చొప్పున జమ చేసినట్లు తెలిపారు. “అన్నదాత సుఖీభవ” పథకం కింద అందిన నిధులను పంటల పెట్టుబడులకు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎద్దుల రాము, ఫయాజ్ (యాంగ్ భాయ్), గండికోట శివ, రమణ, మాజీ ఆర్మీ శివ, ఇస్మాయిల్, ప్రసాద్, భరత్, గంగాధర్, రమేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.


# టోల్ గేట్ మినహాయింపు కల్పించాలి

## - జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి




ప్రజాభూమి, చక్రాయపేట మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండలాధ్యక్షులు మాధవి బాలకృష్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది. ఈ సమా వేశంలో జడ్పీటీసీ తాటిగుట్ల శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, చక్రాయపేట మండలంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న టోల్ గేట్ వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. మండల వాసులకు టోల్ ఫీజు నుంచి మినహాయింపు కల్పించాలని ఆయన సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనికి సర్వసభ్య కమిటీ ఆమోదం తెలపడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా, వెలిగల్లు నుండి బోడిగుండుపల్లె మీదుగా వరికుంటపల్లె చెరువులకు నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వరికుంటపల్లె చెరువుకు నీరు చేరితే గొట్లమిట్ట, మహదేవపల్లె, కుప్పం, కుమ్మలోని గుట్ట, నర్సపల్లె చెరువులకు కూడా నీరు అందుతుందని తెలిపారు. దీంతో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, వ్యవసాయం పండుగలా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ రాజకీయ విశ్లేషకునితో వేణుగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, వేముల ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ఏపి ఫైబర్ నెట్ మాజీ చైర్మన్, సీనియర్ న్యాయవాది జీవిరెడ్డిని తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి కలిశారు. మంగళవారం హైదరాబాద్ లోని ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించారు. అలాగే భవిష్యత్ లో రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడారు. అనంతరం జీవి రెడ్డికీ తన స్నేహ మిత్రులతో కలిసి ముందస్తు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఏడాది ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, సురేంద్ర, శ్యాంబాబు, సుబ్బు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులను వెలివేయవద్దు



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య క్షయ వ్యాధిగ్రస్తులను వెలివేయకుండా ఆదరించాలని క్షయ వ్యాధి సూపర్వైజర్ హరి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెలుగు పాఠశాల లో క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు క్షయ క్రీములు గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతాయని వీటికి దూరంగా ఉండాలన్నారు .రెండు వారాలకు మించి దగ్గు, గళ్ళ, జ్వరము, బరువు తగ్గుట, ఆకలి తగ్గడం, ఉమ్మిలో రక్తం పడటం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా గల్ల పరీక్ష ,ఎక్రే ఆధునికమైన సీబీఎన్ ఏఏటి మరియు ఆర్టిపిసి తో పరీక్ష చేయించుకోవాలన్నారు .క్షయ వ్యాధి ఉన్నవారు ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్షయ వ్యాధిగ్రస్తునికి చికిత్స సమయంలో నెలకు ప్రభుత్వం రూ.500 పోషకాహారం కొరకు ఆర్థిక సాయం ప్రభుత్వ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి , ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు . విద్యార్థులు సమావేశంలో మాట్లాడుతున్న క్షయ వ్యాధి సూపవైజర్ హరి.

# సాయంకాలం రిపోర్టర్ కు పితృవియోగం

## - రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ మండల నాయకులు



ప్రజా భూమి తొండూరు : మండలంలో సాయంకాలం రిపోర్టర్ గా పనిచేస్తున్న భాస్కర్ రెడ్డి తండ్రి వెన్నపూస అశ్వర్థ రెడ్డి సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి,మండల పరిశీలకుడు బండి రామ మునిరెడ్డిలు ఈరోజు ఇనగలూరు గ్రామంలోని భాస్కర్ రెడ్డి ఇంటికి వెళ్లి అశ్వర్థ రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట వైసిపి తాలూకా ప్రధాన కార్యదర్శి దశరథ రామిరెడ్డి,పలువురు వైసిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 18 మార్చి 2025


## ఉగాది పండుగ మన సంస్కృతి, చరిత్రకు ప్రతీక

### -- కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్.




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

భారతీయ సంస్కృతి, చరిత్రలో ఉగాది పండుగకు ప్రత్యేకమైన స్థానం ఉందని కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్ తెలిపారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉగాది పండుగ కేవలం కొత్త సంవత్సరం ప్రారంభం మాత్రమే కాకుండా భారతీయుల సంప్రదాయం, చరిత్ర, సంస్కృతిని గుర్తు చేసే పవిత్రమైన పండుగ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాతవాహనుల మహారాజు గౌతమీపుత్ర శాతకర్ణి భారతదేశ చరిత్రలో గొప్ప పరాక్రమశాలి రాజుగా నిలిచారని తెలిపారు. శాతవాహన వంశానికి ఆయన అత్యంత గొప్ప ప్రతిష్టను తీసుకొచ్చారని చెప్పారు. శాలివాహన లేదా శాతవాహన వంశం దాదాపు నాలుగు శతాబ్దాలకు పైగా భారతదేశంలోని విస్తారమైన ప్రాంతాలను పరిపాలించి దేశ సంస్కృతి, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి కీలక పాత్ర పోషించిందన్నారు. ఉగాది పండుగ సందర్భంగా తయారు చేసే ఉగాది పచ్చడి జీవితం యొక్క ఆరు రుచులను సూచిస్తుందని రవికుమార్ వివరించారు. తీపి, పులుపు, చేదు, ఉప్పు, కారంపు, వగరు వంటి రుచులు జీవితంలో ఎదురయ్యే సుఖాలు, దుఃఖాలు, విజయాలు, పరీక్షలను సూచిస్తాయని చెప్పారు. అందుకే ఉగాది పండుగ మన జీవితాన్ని మధురంగా మార్చే సందేశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. అలాగే సంప్రదాయ పండుగల ద్వారా మన సంస్కృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ముఖ్యంగా గ్రామీణ కళలు, వృత్తులు, ముఖ్యంగా కుమ్మరి వృత్తి భారతీయ సంప్రదాయానికి మూలస్తంభమని ఆయన పేర్కొన్నారు. ఈ వృత్తిని రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముందస్తుగా ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరం అందరికీ ఆరోగ్యం, ఆనందం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## భళా రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులు

**–రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులకు డిజిపి అవార్డు**

**– ఎస్పి సుబ్బరాయుడు ఆధ్వర్యంలో డిజిపి చేతుల మీదుగా అవార్డు**




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

: రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులు అత్యుత్తమ సేవలు అందించినందుకు ప్రతిష్టాత్మకమైన ఏబిసిడి అవార్డును డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా అందుకున్నారు. రేణిగుంట సబ్ డివిజనల్ అధికారి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు పలు కేసులు చేదించినందుకు గాను పోలీసులకు అందించే అత్యుత్తమ అవార్డును అందుకున్నారు. సబ్ డివిజన్ పరిధిలో జరిగిన ఓ హత్య కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డిఎస్పి శ్రీనివాసరావు సబ్ డివిజన్ పోలీసులతో చక్కటి ప్రణాళికతో కేసును 48 గంటల్లో చేదించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ప్రశంసలు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించిన రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులకు రాష్ట్ర డిజిపి చేతుల మీద అవార్డు అందుకోవటంతో పలువురు అభినందనలు తెలియజేశారు. గాజులమండ్యం సీఐ మంజునాథరెడ్డి, అప్పటి గాజులమండ్యం ఎస్సై సుధాకర్, ఐడి పార్టీ కానిస్టేబుల్ రాజశేఖర్, బారూషా, గోపి, మణి, సబ్ డివిజన్ పోలీసులు అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. రేణిగుంట సబ్ డివిజన్ పోలీసులకు పట్టణ ప్రముఖులు అన్ని రాజకీయ పార్టీ నాయకులు వ్యాపారస్తులు అభినందనలు తెలిపారు.

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం లో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.



ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఆలయ శుద్ధి కార్యక్రమమైన 'కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం'లో తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ముఖ్యమంత్రి . నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిపించాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన అన్నారు. పరమ పవిత్రమైన ఈ శుద్ధి కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవ చేసుకునే భాగ్యం కలగడం నా అదృష్టం. గోవిందుని కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం అధ్యక్షుడు, బోర్డు సభ్యులు, దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మల్లారపు వారి వివాహ రిసెప్షన్‌లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.


మల్లారపు కుటుంబ సభ్యులు నిర్వహించిన సందీప్ మరియు కీర్తిల వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి తుడా ఛైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అక్రమ కేసులపై ఆగ్రహం వ్యక్తం చేసిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

- దాడి చేసిన వారిని వదిలి బాధితులపైనే కేసులా, పోలీసుల తీరుపై ఎంపీ గురుమూర్తి ఆగ్రహం
- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై కేసు నమోదు, వైసీపీ ప్రజాప్రతినిధుల అరెస్టు దుర్మార్గం
- తిరుపతిలో వైసీపీ మహిళా నాయకుల అరెస్టు సిగ్గుచేటు
- అందరం అండగా ఉంటాం, పార్టీ నుంచి న్యాయ సహాయం అందిస్తాం

ప్రజాభూమి ప్రతినిధి సూళ్లూరుపేట .




నియోజకవర్గాల పరిధిలో సోమవారం పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి ఢిల్లీ నుంచి స్పందించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్న ఆయన ఈ ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపై అధికార పార్టీకి చెందిన వ్యక్తులు దాడి చేయగా వారిని వదిలిపెట్టి, దాడిలో గాయపడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపైనే అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. చట్టాన్ని వక్రీకరించి రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించడం తగదన్నారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండలం కలవకూరు గ్రామంలో ఇసుక అక్రమ రవాణా విషయమై ప్రశ్నించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై అక్రమ కేసు నమోదు చేయడం, మాజీ డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, గ్రామానికి చెందిన మరికొంత మంది నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం దుర్మార్గమని ఎంపీ గురుమూర్తి మండిపడ్డారు. పోలీసుల వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందేందుకు అక్రమ కేసులు బనాయించి వేధించే ఏ అధికారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. అన్యాయంగా నమోదు చేసిన అక్రమ కేసులను ఏ మాత్రం ఉపేక్షించబోమని, న్యాయస్థానాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నిజంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జరిగే సంఘటనల్లో బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతూ, రాజకీయ కక్ష సాధింపుల కోసం చట్టాన్ని దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని ఎంపీ గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసుల్లో అరెస్టు అయిన వారికి పార్టీతోపాటు తామందరం అండగా ఉంటామని, పార్టీ న్యాయ విభాగం తరపున న్యాయ సహాయం అందిస్తామని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు.

## రేణిగుంటలో దోపిడీ కేసు ఛేదనం -- ఇద్దరు అరెస్ట్, సొత్తు రికవరీ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో జరిగిన దోపిడీ కేసును పోలీసులు వేగంగా ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి దోపిడీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి క్రైమ్ నంబర్ 58/2026 కింద( బి, ఎన్, ఎస్ )చట్టాల ప్రకారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, పాత రేణిగుంట రోడ్డు అంకమనాయుడు మిట్టకు వెళ్లే రైల్వే గేటు వద్ద 17వ తేదీ ఉదయం రేణిగుంట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. జయచంద్ర ఆధ్వర్యంలో, ఎస్ఐ శ్రీ కె. ధర్మారెడ్డి మరియు సిబ్బంది కలిసి నిందితులను అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన నిందితులు బండి జయచంద్ర ఏ జై (26), చెంగారెడ్డిపల్లి గ్రామం, రేణిగుంట మండలం మరియు సొంబ రమేష్ (31), సూల్లూరుపేటకు చెందినవారని గుర్తించారు. వారి వద్ద నుంచి ఒక మోటార్ సైకిల్ (ఆప్రా 39 ఖ్హా 0462), సుమారు 11 గ్రాముల వెండి గొలుసు, రియల్మీ మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బండి జయచంద్రపై గతంలో అలిపిరి, గాజులమాండ్యం, రేణిగుంట మరియు శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్లలో బైక్ దొంగతనం, గొడవలు లాంటి కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. సొంబ రమేష్‌పైనా పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తు రేణిగుంట ఎస్డీపీవో శ్రీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో, జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చేపట్టారు. ఈ బృందంలో సీఐ, ఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ మరియు క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు. కేసును త్వరగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసి సొమ్ము రికవరీ చేసినందుకు ఫిర్యాదుదారు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్డీపీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు అపరిచిత వ్యక్తులతో మద్యం సేవించడం లేదా ఒంటరి ప్రదేశాలకు వెళ్లడం వంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కేసును విజయవంతంగా ఛేదించిన పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## గీతం జూనియర్ కళాశాల విద్యార్థి అదృశ్యంపై వైఎస్సార్ విద్యార్థి విభాగం ఆగ్రహం

**- యాజమాన్యంపై చర్యలకు డిమాండ్**

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్



తిరుపతి రూరల్ మండలం, మల్లం గుంటలోని గీతం జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న జస్వంత్ రెడ్డి గత ఆరు రోజులుగా కనిపించకుండా పోవడంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తంబాలపల్లికి చెందిన జస్వంత్ రెడ్డి కళాశాల హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్నాడు. అయితే, విద్యార్థి అదృశ్యమై ఆరు రోజులు గడుస్తున్నా, అటు కళాశాల యాజమాన్యం కానీ, ఇటు పోలీసులు కానీ ఆచూకీ కనుగొనేందుకు కనీస ప్రయత్నం చేయకపోవడంపై వైఎస్సార్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలల్లో విద్యార్థులకు కనీస భద్రత మరియు పర్యవేక్షణ కరువైందని, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు. తక్షణమే ఇంటర్ బోర్డు అధికారులు, పోలీసులు స్పందించి జస్వంత్ రెడ్డిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించాలని, బాధ్యులైన కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గీతం జూనియర్ కళాశాల ముట్టడి కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు జంగంరెడ్డి కిషోర్ దాస్, సీనియర్ విద్యార్థి విభాగ నాయకులు కొండ వెంకటరమణారెడ్డి, యశ్వంత్ రెడ్డి, వినోద్ కుమార్, నరేష్ కుమార్, గూడూరు రఫీ, ముని, దాము రెడ్డి, జగదీష్ మరియు ఇతర విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఎదుట వైసీపీ శాంతియుత నిరసన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



తమపై టీడీపీ రౌడీయిజాన్ని వ్యతిరేకిస్తూ తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ ఎదుట డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసీపీ నిరసన ప్రదర్శించింది. అత్యంత ప్రతిష్టాత్మక ఆధ్యాత్మిక సంస్థ టీటీడీకి చైర్మన్ బీఆర్ నాయుడు పరాయి మహిళతో రాసలీలల్లో మునిగితేలడానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఇటీవల వెలుగు చూశాయి. దీంతో టీటీడీ చైర్మన్ పదవికి రాజీనామా చేసి టీటీడీ ప్రతిష్టను కాపాడాలని వైసీపీ డిమాండ్ చేస్తోంది. అయితే సమాజంలో పరువు పోగొట్టుకున్నప్పటికీ, టీటీడీ చైర్మన్‌గా కొనసాగుతుండడం అనైతికమని, ఇప్పటికైనా పునరాలోచించాలని కోరుతూ బీఆర్ నాయుడు బస చేస్తున్న హోటల్ వద్ద శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేయడానికి వెళ్లిన వైసీపీ శ్రేణులపై టీడీపీ గూండాలు భౌతికదాడికి పాల్పడ్డాయి. కనీసం మహిళలన్న గౌరవం కూడా లేకుండా దాడికి పాల్పడ్డాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అలాగే బాధితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్ని బనాయించి , జైళ్లకు పంపడాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కూటమి ప్రభుత్వ అధికార దుర్వినియోగాన్ని, తమపై వేధింపుల్ని వ్యతిరేకిస్తూ వైసీపీ అధిష్టానం రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుత నిరసనకు పిలుపు ఇచ్చింది. ఇందులో భాగంగా తిరుపతిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త భూమన అభినయ్ నేతృత్వంలో శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకులు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా భౌతికదాడులకు పాల్పడుతున్నారంటూ మండిపడ్డారు. తిరుపతిలో చెడు సంప్రదాయానికి శ్రీకారం చుట్టారని, భవిష్యత్‌లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తీవ్ర హెచ్చరిక చేశారు. ఇందులో మాజీ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి , చెవిరెడ్డి హర్షిత్ , ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం , సత్యవేడు ఇంచార్జి రాజేష్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి రెడ్డి తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్ర, రెడ్డి , రేణిగుంట వైస్సార్సీపీ నాయకులు సిద్ధగుంట సుధాకర్ రెడ్డి హరి ప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి,షేక్ పర్వీన్ రఫీ ఉల్లా పాల్గొన్నారు..



## ఉగాది సందర్భంగా తిరుపతి జిల్లా పోలీసులకు రాష్ట్ర సేవా పతకాలు - ఉత్తమ సేవలకు గుర్తింపు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.


N. Vikram, Inspector of Police, SB, Tirupati. Seva Pathakam

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసే సేవా పతకాలు, ఉత్తమ సేవా పతకాలు ఈ సంవత్సరం తిరుపతి జిల్లా పోలీస్ అధికారులకు, సిబ్బందికి లభించడం గర్వకారణమని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖకు చెందిన 10 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి సేవా పతకాలు, అలాగే ఒకరికి ఉత్తమ సేవా పతకం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ అవార్డులు అందుకోవడం జిల్లా పోలీస్ శాఖకు గౌరవకారణమని పేర్కొన్నారు. పతకాలు పొందిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అభినందిస్తూ ప్రజలకు నిబద్ధతతో సేవలు అందిస్తూ పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కర్తవ్యనిబద్ధతతో పనిచేసి పోలీస్ శాఖకు ఉత్తమ సేవలను అందించాలని కొనియాడారు. జిల్లా పోలీస్ శాఖలో కృషి, అంకితభావంతో పనిచేసే పోలీస్ సిబ్బందికి ఇలాంటి గుర్తింపులు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని తెలిపారు.

## రాస్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.




రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో ,శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్డ్ రీసర్చ్ వారి సహకారంతో రేణిగుంట మండలంలోని, వెంకటాపురం గ్రామంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాస్ ట్రస్ట్ మెంబర్ ముని లక్ష్మి . రావడం జరిగింది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముని లక్ష్మీ . మాట్లాడుతూ రాస్ పొదుపు సంఘాల సభ్యులు, వారి కుటుంబ సభ్యులకు ఎన్నో ఆర్థికేతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఇందులో భాగంగా టాటా ట్రస్ట్ అధికారి హేమంత్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పై ముందస్తు క్యాన్సర్ మహమ్మారిపై తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పిస్తూ ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న మహిళలకు, పురుషులకు మధుమేహం, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, రక్తపోటు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లకు సంబంధించి అన్ని పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి 87 మంది ఆడవాళ్లు , మగవాళ్ళు రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి టాటా ట్రస్ట్ సిబ్బంది డాక్టర్ వెంకయ్య బాబు, హేమంత్ కుమార్, రెడ్డి కుమారి, మహేంద్ర, మెహతాజ్ మొదలైన వారు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రవి, సిబ్బంది అన్బలగన్ , రామానుజులు, స్వాతి, ఇందుమతి, శంకరయ్య, రాస్ బి బి సి స్టాఫ్ నాగేంద్ర, శైలజ,తదితరులు పాల్గొన్నారు



## తిరుపతి అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించిన మున్సిపల్ కమీషనర్ మౌర్య..!

ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి :(తిరుపతి)



ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యంగా తిరుపతి లో మున్సిపల్ కమిషనర్ గా మౌర్య కమిషనర్ గా తిరుపతి అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించారు ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చిన వెంటనే అక్కడికి చేరుకుని ఆ సమస్యను సత్వరమే పరిష్కరించి ప్రజలకి ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ తిరుపతి అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించారని మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ వారి పదవీకాలం పూర్తవుతున్న సందర్భంలో వారు కమిషనర్ ని మర్యాద దపూర్వకంగా కలిసి తిరుపతి అభివృద్ధికి వారు చేసిన కృషి గుర్తుచేస్తూ వారిని అభినందించడం జరిగింది. అలాగే వారి కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్న వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు మెండుగా వారికి కలగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నరసింహ చారి. నరేంద్ర. తిరుపతి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధికార ప్రతినిధి ఊట్ల సురేంద్ర నాయుడు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు. సుధాకర్ రెడ్డి. జగ్గా. ధనంజయ్. పెంచలయ్య. శీనుతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎల్పీజీ డొమెస్టిక్ గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోంది

## - ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్పీసీఎల్ సంస్థల ద్వారా సిలిండర్ల సరఫరా నిరంతరంగా జరుగుతోంది

- జిల్లాలో తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి
- ఎల్పీజీ సరఫరాపై సమస్యలు ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 0877-2236007 కు సమాచారం ఇవ్వాలి
- సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలు, రూమర్లను నమ్మవద్దు
- గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించిన వారిపై నిత్యావసర సరుకుల చట్టం--1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం :

### జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి జిల్లాలో ఎల్పీజీ డొమెస్టిక్ గ్యాస్ సరఫరా సాధారణంగా కొనసాగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. జిల్లాలో తగినంత గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఆయిల్ కంపెనీలు ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్పీసీఎల్ ద్వారా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరా నిరంతరంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలు, రూమర్లను ప్రజలు నమ్మవద్దని అధికారులు కోరారు. వంట గ్యాస్ లేదా వాణిజ్య గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టించిన వారిపై నిత్యావసర సరుకుల చట్టం, 1955లోని సెక్షన్ 7(1) ప్రకారం కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీలు మరియు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో సమావేశం నిర్వహించి గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. విద్యాసంస్థలు, హాస్టళ్లు, ఆసుపత్రులు మరియు ఆలయాలకు గ్యాస్ సరఫరా నిరంతరంగా కొనసాగించబడుతుందని పేర్కొన్నారు. ఎల్పీజీ సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్యలు లేదా ఫిర్యాదులు ఉన్నా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 0877-2236007 కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అలాగే గ్యాస్ సిలిండర్ బుకింగ్ విషయంలో రూరల్ ప్రాంతాల్లో 45 రోజులు, అర్బన్ ప్రాంతాల్లో సింగిల్ సిలిండర్‌కు 25 రోజులు, డబుల్ సిలిండర్‌కు 32 రోజుల గ్యాప్ ఉండే విధంగా నిబంధనలు ఉన్నాయని గుర్తు చేశారు. జిల్లాలో గ్యాస్ సరఫరాలో ఎటువంటి సమస్యలు లేవని, ప్రజలు భయాందోళనలకు గురై అనవసరంగా గ్యాస్ బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదని తెలిపారు. సాధారణ రోజుల్లో ఎలా బుక్ చేసుకుంటారో అదే విధంగా బుక్ చేసుకుంటే అందరికీ సమయానికి గ్యాస్ సరఫరా చేయబడుతుందని ఆయన తెలిపారు.

# వినియోగదారుల హక్కులు - బాధ్యతలు పైన అవగాహన సదస్సు







ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లోని సెనేట్ హాల్ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామెట్రిక్స్, డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషియల్ డెవలప్మెంట్ మరియు ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు మరియు బాధ్యతలు పైన అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ ఎస్ వి యూ కాలేజ్ ఆఫ్ పార్ట్స్ ఆచార్య సుధారాణి ప్రసంగిస్తూ వినియోగదారుడు అనేక వస్తువులను కొనుగోలు చేసే సమయంలో మీ యొక్క ఎక్స్పైరి డేట్ చూసుకోకుండా తీసుకోవడం వల్ల ఎంతోమంది నష్టపోతున్నారని అందుకు ఉదాహరణగా శీతల పానీయాలు తీసుకుని త్రాగిన కొద్దిసేపటికి ఇద్దరు పిల్లలు తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని ఇది చాలా బాధాకరమైన విషయమని బంగారు ఇతర వస్తువులు కొన్నప్పుడు దాని పైన ఉండే బి ఐ ఎస్ నెంబర్ చూసుకుని కొన్నా కూడా అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి అని వస్తువులు పోతే ఆ నష్టానికి తిరిగి పరిహారం పొందవచ్చునని కానీ ప్రాణాలు పోతే తిరిగి తీసుకురాలేమని కాబట్టి వినియోగదారుడు ప్రతి విషయంలో జాగ్రత్తగా తమ హక్కులను బాధ్యతలను తెలుసుకుని నడుచుకోవాలని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తిదారుడు అమ్మకం దారుడు మరియు వినియోగదారుడు ఈ ముగ్గురి మధ్యన విలువలతో కూడిన సంబంధం ఉన్నప్పుడు ఎవరికీ కూడా నష్టం జరగదని ఒకరినొకరు మోసగించుకోవాలి అనుకున్నప్పుడు వినియోగదారుడు నష్టపోతాడని కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలిగినప్పుడే వినియోగదారుడికి న్యాయం జరుగుతుందని తెలియజేసినారు అనంతరం ముఖ్య వక్తలుగా విచ్చేసిన జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుడు అడుగడుగునా మోసపోతున్నాడని ప్రతి వస్తువులో కల్తీ ఎక్కువై అనేక రకాల రోగాలకు గురి అవుతున్నాడని ఒకప్పుడు ఎక్కువగా షుగర్ ఉండేదని కానీ ఇప్పుడు ట్రెండ్ మారిందని కల్తీ వస్తువులు ఇతర కలర్ ఫుడ్స్ తినడం వల్ల క్యాన్సర్ ఎక్కువ అవుతున్నదని కాబట్టి వినియోగదారుడు ప్రతి క్షణం మెలకువగా వస్తువు కొనేటప్పుడు ఉపయోగించేటప్పుడు జాగ్రత్త వహించి తమ హక్కులను బాధ్యతలను కాపాడుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రశ్నించినప్పుడే న్యాయం జరుగుతుందని తెలియజేసినారు వినియోగదారులకు నష్టం జరిగితే జిల్లా స్థాయిలో కన్స్యూమర్ ఫోరమ్స్ మరియు రాష్ట్రస్థాయిలో కన్స్యూమర్ ఫోరమ్స్ కంప్లైంట్స్ స్వీకరించి వినియోగదారులకు తగు న్యాయం చేస్తుందని తెలియజేశారు. అనంతరం ఫుడ్ అండ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి విచ్చేసి ప్రసంగిస్తూ చిన్న హోటల్స్ నుంచి పెద్ద పెద్ద స్టార్ హోటల్స్ వరకు అనేక రకాల కల్తీలు జరుగుతున్నాయని నూనెలు కారంపొళ్ళు పసుపు పొడి టేస్టింగ్ సాల్ట్ ఇలా అనేక రకాల వంటలలో ఉపయోగించే వస్తువులను కల్తీ చేసి వినియోగదారుడుకు నష్టం కలగజేస్తున్నారని కాబట్టి ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కుల గురించి తెలుసుకుని వ్యాపారస్తుల చేతులలో మోసపోకుండా జాగ్రత్త వహించాలని అంతేకాకుండా తమ హక్కుల తో పాటు బాధ్యతలను కూడా ఎరిగి నష్టం జరిగినప్పుడు వినియోగదారుల ఫోరం ను సంప్రదించి ఫిర్యాదు చేసి తగు పరిహారం పొందుటకు ప్రభుత్వ చట్టాలు ఉన్నాయని వాటిని ప్రతి ఒక వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసినారు అనంతరం ఎస్ యు క్యాంపస్ హై స్కూల్ మరియు శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాలలో వినియోగదారుల హక్కుల పైన నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విజేతలైన పిల్లలకు సర్టిఫికెట్స్ అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎకనామెట్రిక్స్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ సునీత, మానవ హక్కులు మరియు సామాజిక అభివృద్ధి విభాగ ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ ఎం రవిబాబు డాక్టర్ ఎం శ్రీధర్ డాక్టర్ జి రంజిత్ కుమార్ డాక్టర్ జే ఎం జే వినోదిని డాక్టర్ నరేంద్ర డాక్టర్ సతీష్ నాథ్ రెడ్డి డాక్టర్ లీలావతి యూనివర్సిటీలోనే వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గల్ఫ్ యుద్ధం.. కేవీబీ పురం మహిళ ఆందోళన

- బతుకుదెరువు కోసం కువైట్ వెళ్లి యుద్ధంలో చిక్కుకున్న గంగ
- బాంబుల మోతతో భయం భయం.. తనను కాపాడాలని కన్నీటి వేడుకోలు
- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలాన్ని ఆశ్రయించిన బంధువులు



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

బతుకుదెరువు కోసం వెళ్ళిన గల్ఫ్ దేశంలో యుద్ధ మేఘాలు కమ్ముకోవడంతో ఓ నిరుపేద మహిళ ప్రాణ భయంతో అల్లాడుతోంది. ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య జరుగుతున్న భీకర పోరుతో కువైట్‌లో ఉంటున్న కేవీబీ పురం మండలానికి చెందిన మహిళ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ తనను స్వదేశానికి రప్పించాలని వేడుకుంటోంది. వివరాల్లోకి వెళ్తే. మండలంలోని లక్ష్మీపురం ఎస్టీ కాలనీకి చెందిన గంగ (43) అనే మహిళ కొద్దికాలం క్రితం ఓ ఇంట్లో పని మనిషిగా కువైట్ వెళ్ళింది. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో యుద్ధ పరిస్థితులు నెలకొనడం, ఆమె ఉంటున్న ప్రాంతంలో బాంబులు పడుతుండటంతో గంగ ప్రాణ భయంతో వణికిపోతోంది. తాను ఉంటున్న చోట ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని భయానక స్థితిలో ఉన్నానని, ఎలాగైనా తనను ఇండియాకు రప్పించాలని కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి కన్నీటి పర్యంతమైంది. విషయం తెలుసుకున్న గంగ బంధువులు శనివారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ను కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. యుద్ధం కారణంగా గంగ ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, ప్రభుత్వంతో మాట్లాడి ఆమెను క్షేమంగా స్వగ్రామానికి తీసుకురావాలని వేడుకున్నారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే.. ఈ విషయాన్ని వెంటనే రాష్ట్ర విద్యుత్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చా రు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడుతున్న తెలుగు వారిని ఆదుకోవడంలో లోకేష్ గారు ఎప్పుడూ ముందుంటారని, వారి చొరవ తో విదేశీ వ్యవహారాల శాఖ ద్వారా గంగను క్షేమంగా స్వగ్రామానికి రప్పిస్తామని భరోసా ఇచ్చారు. ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని కుటుంబ సభ్యులకు స్పష్టం చేశారు

# టీటీడీ విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు : టిటిడి జేఈవో డా. ఎ. శరత్..!





ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుపతి)

టీటీడీ విద్యాసంస్థల్లో వచ్చే ఏడాది నుండి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని టిటిడి జేఈవో (వైద్యం, విద్య) డా. ఎ. శరత్ సూచించారు. మంగళవారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల సమావేశ మందిరంలో డీఈవో వెంకట సునీలు, టిటిడి కళాశాలలు, పాఠశాలల ప్రిన్సిపాల్స్, హెడ్ మాస్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర మార్గదర్శకత్వంలో విద్యాసంస్థల్లో పలు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు జ్ఞానం, నైపుణ్యాలు, విలువలను పెంపొందించి మంచి పౌరులుగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కలిసి పని చేయాలని తెలిపారు. విద్యార్థుల చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు పర్యవేక్షణ, మార్గదర్శకత్వం, ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. విద్యార్థులను వారి ప్రతిభ ఆధారంగా గ్రూపులుగా విభజించి, ప్రతి గ్రూపులో అన్ని రకాల విద్యార్థులు ఉండేలా చూసి, మంచి ప్రతిభ కలిగిన వారు ఇతరులకు సహాయం చేసే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించాలని, చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ఉపాధ్యాయులు పాఠాలు మరింత బాగా బోధిస్తే పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించవచ్చని తెలిపారు. అలాగే ఉపాధి ఆధారిత కోర్సులు, కొత్త విద్యా విధానంపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను సకాలంలో నవీకరించాలన్నారు. డిజిటల్ బోధన పద్ధతులు, స్మార్ట్ క్లాసులు ఉపయోగించాలని, ముందుగానే లెసన్ ప్లాన్ సిద్ధం చేసి బోధించే విధంగా కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, కౌన్సిలింగ్ తో పాటు వారి పురోగతిని నిరంతరం నమోదు చేయాలన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభిప్రాయాలను సేకరించి, విద్యార్థుల సంక్షేమంపై కూడా దృష్టి పెట్టాలన్నారు. డోలు విద్యార్థిని అభినందించిన జేఈవో.. ఎస్వీ మ్యూజిక్ కాలేజీకి చెందిన కె. ప్రదీప్ జాతీయ స్థాయి డోలు వాయిద్య పోటీల్లో ప్రథమ బహుమతి సాధించినందుకు జేఈవో అభినందించారు. చెన్నైలోని సత్యభామ విశ్వవిద్యాలయంలో జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 150 విశ్వవిద్యాలయాల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రదీప్‌కు డోలు వాయిద్యంలో శిక్షణను హెచ్ఓడీ వైఎల్. శ్రీనివాస్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎస్పీడబ్ల్యూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణమ్మ, ఎస్పీడబ్ల్యూ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ భువనేశ్వరి, ఎస్పీడబ్ల్యూ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతమ్మ, ఎస్వీ మ్యూజిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఉమ ముద్దుల తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నల అభ్యున్నతే లక్ష్యం -- కాటూరు పంచాయతీలో ఘనంగా 'రైతన్న మీకోసం'



ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ:

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలం లో రైతుల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా "రైతన్న మీకోసం" కార్యక్రమం కాటూరు పంచాయతీ పరిధిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక రైతుల సమస్యలు, పంటల సాగు విధానాలు, ఎరువులు-విత్తనాల అందు బాటు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి ముఖ్య అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు మావిళ్ళపల్లి సుధాకర్ నాయుడు మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సింగిల్ విండో అధ్యక్షులు వేంపల్లి భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ రైతులకు రుణ సదుపాయాలు, సబ్సిడీ పథకాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సకాలంలో వినియోగించుకోవాలని కోరారు. నీటి సంఘం అధ్యక్షుడు కృష్ణమూర్తి సాగునీటి పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఏఎంసీ మెంబర్ సురేష్, మాజీ సర్పంచ్ శశి యాదవ్ తదితర రైతు నాయకులు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కే షణ్ముగం. నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ల శిక్షణ తీసుకుని సంవత్సరం పూర్తవుతున్న ఇప్పుడు వరకు మిషన్లు సర్టిఫికెట్లు అందజేయలేదు



ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.

వరదయ్యపాలెం మహిళా సాధికారత కోసం చేపట్టిన ఓ మంచి కార్యక్రమం ఇప్పుడు వివాదాలకు నిలయంగా మారింది. మెప్మా ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు అండగా ఉండాల్సిన యంత్రాంగం.. వారి ఆశలపై నీళ్లు చల్లింది. శిక్షణ ముగిసి సంవత్సరం అవుతున్న అటు సర్టిఫికెట్లు లేవు, ఇటు కుట్టు మిషన్ల ఆచూకీ లేదు. అసలు ఆ మిషన్లు ఏమయ్యాయన్నది ఇప్పుడు వరదయ్యపాలెం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

**అట్టహాసంగా ప్రారంభం... ఆపై అంతా శూన్యం..!**

సుమారు సంవత్సరం క్రితం వరదయ్యపాలెం పంచాయతీ కార్యాలయం దగ్గర వంద మంది మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు శ్రీకారం చుట్టారు. ఈ శిక్షణ అధికారులు ఆర్భాటంగా ప్రారంభించారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది... శిక్షణ ఇచ్చినవరకు, సిబ్బందికిఇప్పుడు వరకు జీతాలు అందించలేదు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామని, సర్టిఫికెట్లు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పిస్తామని నాడు అధికారులు వేదికల మీద గంభీరమైన హామీలు ఇచ్చారు.

# టాస్క్‌ఫోర్సును వరించిన ఏడు ఉగాది-2026 సేవా పతకాలు..!










ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:(తిరుపతి)

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) విభాగానికి ఏడు ఉగాది-2026 సేవా పతకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు , ఎస్పీ పీ.శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పనితీరును గుర్తించి, వీరికి పతకాలను సిఫారసు చేశారు. అధికారులు, సిబ్బందిల ఉత్తమ సేవలకు గుర్తింపుగా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఏడుగురుకి ఉగాది-2026 సేవా పతకాలను ప్రభుత్వం ప్రకటించింది. వివరాలు ఇలా ఉన్నాయి. టాస్క్ ఫోర్స్ రిజర్వు ఇనస్పెక్టర్ బి. సత్యసాయి గిరిధర్ కు సేవా పతకం, రిజర్వు సబ్ ఇనస్పెక్టర్ సి. వినోద్ కుమార్ కు కఠిన సేవా పతకం, కానిస్టేబుల్ ఎం. మణికంఠకు కఠిన సేవా పతకం, హెడ్ కానిస్టేబ్లుళ్లు కే రాజేష్ రాజుకు కఠిన సేవా పతకం, ఎం. వెంకటరమణకు సేవా పతకం, కానిస్టేబుళ్లు ఎం. రాజేష్ కు ఉత్తమ సేవా పతకం, డి. కిరణ్ కు సేవాపతకం లభించాయి. ఉగాదిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ సేవా పతకాలను ప్రతిష్టాత్మకంగా ప్రదానం చేసిందని టాస్క్ ఫోర్స్ హెడ్ సుబ్బారాయుడు తెలిపారు. ఇదే విధంగా భవిష్యత్తులోనూ ఇదే తరహాలో కర్తవ్య నిబద్ధతతో పని చేసి మరెన్నో పతకాలను పొందాలని టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ సూచించారు. పతకాలను పొందిన వారికి వీరిద్దరూ అభినందనలు తెలిపారు.


# రైతు మహా సభలను జయప్రదం చేయండి




ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్

22వ తేదీన శ్రీకాళహస్తిలో నిర్వహించనున్న ఏపీ రైతు సంఘం జిల్లా రెండవ మహాసభలను జయప్ర దం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో మంగళవారం రైతు సంఘం జిల్లా ముఖ్య నేతల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హేమలత హాజరై ప్రసంగించారు. జిల్లాలోని రైతాంగం సమస్యలపై కూటమి ప్రభుత్వం శీతకన్ను వేస్తోందన్నారు. పంటకు గిట్టుబాటు దరలేకుండా పోయిందని వాపోయారు. అన్నదాత సుఖీభవ నిధులు అక్కరకు రాలేదని విమర్శించారు. తూర్పు మండలాల్లో గిట్టుబాటు ధర లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్క గింజ కొనుగోలుచేయలేదని మండిపడ్డారు. మహా సభల వేదికగా రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతులంతా సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, అంగేరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పులికాట్ సరస్సులో అంతర్రాష్ట్ర మత్స్యకారుల చొరబాట్లపై కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ గురుమూర్తి



ప్రజాభూమి ప్రతినిధి :తిరుపతి

పులికాట్ సరస్సులో కొనసాగుతున్న అంతర్రాష్ట్ర మత్స్యకారుల వివాదం గురించి తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి ప్రత్యేక అధికరణ 377 ద్వారా లోక్‌సభలో ప్రస్తావించారు. తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు సుమారు 24 గ్రామాల ప్రజలకు ప్రధాన జీవనాధారమని, ఆ ప్రాంతంలో సుమారు 70 శాతం మంది ప్రజలు చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్నారని వివరించారు. పన్నంగాడు ప్రాంతం జీపీఎస్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ భౌగోళిక పరిధిలోనే ఉన్నాయని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, పొరుగు రాష్ట్రానికి చెందిన మత్స్యకారులు తరచూ చొరబడుతున్నారని సభ ద్వారా కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. ఈ చొరబాట్ల వలన మత్స్యకారుల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతున్నాయని, పక్క రాష్ట్రానికి చెందిన మత్స్యకారులకు బెదిరింపులు ఎదురవుతున్నాయని, చేపల వేటకు ఆటంకం ఏర్పడటంతో స్థానిక మత్స్యకారుల జీవనాధారం తీవ్రంగా దెబ్బతింటోందని ఎంపీ గురుమూర్తి తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు వివాదం తోపాటు పెద్ద పడవల ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రిజర్వ్ మత్స్యకార ప్రాంతాల్లో అక్రమంగా ప్రవేశించి చేపల వేట నిర్వహిస్తున్నారని, గతంలో కూడా రూల్ 377 కింద కూడా ప్రస్తావించినప్పటికీ ఇప్పటికీ సమస్య కొనసాగుతోందని ఆయన అన్నారు. పులికాట్ సరస్సు ముఖద్వారం తెరవడానికి సాగరమాల పథకం కింద సూత్రప్రాయ అనుమతి లభించినప్పటికీ ఆ ప్రాజెక్టు ఇంకా పెండింగ్‌లోనే ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతర్రాష్ట్ర సరిహద్దులను కట్టుదిట్టంగా అమలు చేయడం, గస్తీ చర్యలను బలోపేతం చేయడం, జియోఫెన్సింగ్ వ్యవస్థను అమలు చేయడం, పులికాట్ సరస్సు ముఖద్వారం తెరవడానికి సంబంధించిన ప్రాజెక్టును వేగవంతం చేయడం, రెండు రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంచడం ద్వారా స్థానిక మత్స్యకారుల జీవనాధారాన్ని రక్షించే చర్యలు తక్షణం చేపట్టాలని ఎంపీ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 18 మార్చి 2025


# 18 న 'దివ్యాంగ శక్తి' పథకానికి శ్రీకారం

- రాష్ట్రమంతటా దివ్యాంగులకు ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందవచ్చు
- 40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు పథకం వర్తింపు
- 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు 'దివ్యాంగ శక్తి' వర్తింపు
- వెంట వచ్చే సహాయకులకు ఛార్జీల్లో 50 శాతం రాయితీ
- జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో దివ్యాంగ శక్తి ప్రారంభోత్సవం

**చేయాలి : జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు**






ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ముఖ్యమంత్రి దివ్యాంగులకు ఉగాది కానుకగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు దివ్యాంగ శక్తి పథకం పై డి ఆర్ ఓ నరసింహులు, ఆర్ టి సి ఆర్ ఎం జగదీష్, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి వినోద్ పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, ఆర్డీవోలు,ఎంపీడీవో ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆ. ప్ర. ముఖ్యమంత్రి దివ్యాంగులకు ఉగాది కానుకగా ఏపీఎస్ ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్రంలోని దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేలా 'దివ్యాంగ శక్తి' పథకాన్ని మార్చి 18 వ తేదీన ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. దివ్యాంగ శక్తి' ప్రారంభోత్సవం జరిగే ప్రదేశాలలో వికలాంగులకు ప్రత్యేక వసతి సౌకర్యాలను కల్పించాలని తెలిపారు.

**'స్త్రీశక్తి' బస్సులే 'దివ్యాంగ శక్తి'కి వర్తింపు :** ప్రస్తుతం 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు, 100 శాతం కంటి చూపు కోల్పోయిన వాళ్లకు, 100 శాతం మూగ, చెవిటి వారికి, అలాగే 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న మానసిక దివ్యాంగులు మాత్రమే ఏపీఎస్ ఆర్టీసీ సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. పల్లెవెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో వీరికి 50 శాతం రాయితీ లభిస్తోంది. 100 శాతం అంధత్వం, మానసిక వైకల్యం ఉన్నవారితో వచ్చే సహాయకులకు 50 శాతం రాయితీ లభిస్తోంది. అయితే 'దివ్యాంగ శక్తి' పథకం కింద దివ్యాంగులకు పూర్తిగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. 40 శాతం, లేదా అంత కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులు అందరికీ స్త్రీశక్తి పథకం కింద వర్తించే బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. అంటే దివ్యాంగులు ఇకపై సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఒక్క రూపాయి కూడా ఛార్జీ లేకుండా రాష్ట్రమంతా ప్రయాణం చేసే వెసులుబాటు లభించింది. అంతేకాదు, వారితో పాటు వచ్చే సహాయకులకు ఈ బస్సుల్లో 50 శాతం రాయితీ లభిస్తుంది.

**4 నుంచి 21 వర్గాలకు పథకం విస్తరణ**

ఇప్పటివరకు కేవలం 4 వర్గాల దివ్యాంగులకు మాత్రమే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండేది. ఇకపై 21 వర్గాల దివ్యాంగులకు ఈ సౌకర్యాన్ని విస్తరించింది. శారీరక-మానసిక దివ్యాంగులు, ఆటిజం, నాడీ సంబంధ వ్యాధులు, పార్కిన్సన్స్, తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ వంటి వ్యాధిగ్రస్తులకు ఈ పథకంతో భరోసా కలుగుతుంది.

**బస్సుల్లో ఉచిత ప్రయాణం**

ఉచిత ప్రయాణానికి అవసరమైన డిజిటల్ పాస్‌లు మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్, ఏపీఎస్ ఆర్టీసీ యాప్ ద్వారా పొందవచ్చు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్లలోని ఏర్పాటుచేసిన కౌంటర్లలో దివ్యాంగులకు సేవలు అందుతాయి. ఈ యాప్స్‌ను సదరం యాప్‌తో అనుసంధానించినందున ఫిజికల్ సర్టిఫికేట్ చూపించాల్సిన అవసరం లేదు. క్యూఆర్ కోడ్‌తో ఉచిత డిజిటల్ పాస్‌లు జారీ చేస్తారు.

## శ్రీకాళహస్తి పట్టణం నగర్చిపాల్యం నందు వున్న"మస్జిద్ ఎ ఉమర్" లో వైభవంగా షబ్బె ఖదర్ ప్రార్ధనలు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత ప్రాముఖ్యత గల షబ్బె ఖదర్ సందర్భంగా శ్రీకాళహస్తిలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో, ఐకమత్యంతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పట్టణంలోని మసీదులు దీపాల కాంతులతో కళకళలాడగా, భక్తులు రాత్రంతా జాగారం చేసి నమాజులు, జికీర్‌లతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు.ముఖ్యంగా "మస్జిద్ ఎ ఉమర్"లో ముస్లిం సోదరులు రాత్రి మొత్తం ప్రార్ధనలలో నిమగ్నమై,ఉదయం సహారీ విందుతో ఉపవాసాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లిం సోదరులు అన్నీ వర్గాల వారు కలిసి కట్టుగా పాల్గొనడం విశేషం.పట్టణంలోని సుమారు 21 మసీదులను అందంగా అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఎటు చూసినా భక్తులు "లాయిలాహ ఇల్లల్లా" అంటూ ప్రార్ధనలు చేస్తూ కనిపించారు. షబ్బె ఖదర్ రాత్రి వెయ్యి నెలల కంటే గొప్పదిగా భావించి భక్తులు ప్రత్యేక ప్రార్ధనలు, ఖురాన్ పఠనంతో గడిపారు.మస్జిద్ ఎ ఉమర్ మరియు తదితర మసీదుల్లో హాఫీజులు ఖురాన్ పఠనం చేసి భక్తులకు వినిపించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, సమాజ శాంతి, సౌభ్రాతృత్వం కోసం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. శ్రీకాళహస్తిలో షబ్బె ఖదర్ వేడుకలు వైభవంగా, భక్తి పూర్వకంగా కొనసాగాయి.

## సెట్విన్ సౌజన్యంతో కెరీర్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని ఎస్ వి ఎ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న డిగ్రీ విద్యార్థిని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ డెవలప్మెంట్ అనే అంశం పైన కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా సెట్విన్ వారి సౌజన్యంతో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహింపబడింది. కళాశాల ప్రిన్సిపల్ డా. కె. నరసింహ వర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ విద్యార్థుల భవిష్యత్ కార్యాచరణ క్రమబద్ధంగా, ప్రణాళిక బద్దంగా రూపొందించుకుంటే అదే విజయానికి సోపానమవుతుందని తెలియజేశారు.



కార్యక్రమంలో సెట్విన్ తిరుపతి జిల్లా సి ఇ ఓ కె మోహన్ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, పాజిటివ్ థింకింగ్, లక్ష్య నిర్దేశము నైపుణ్యాభివృద్ధి వంటి అంశాల పైన ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ మోటివేటర్ శ్రీ ఎన్ ఎస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉండే ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూలంకషంగా వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డా. రమేష్ బాబు నిర్వహించగా, అధ్యాపకులు డా.వి. మునయ్య, రాజేంద్రుడు, డా.చంద్రమౌళి, డా.సతీష్, డా. సాయి వెంకటేష్, రామ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు

### సిలిండర్ల కొరత ఉందన్న వార్తలు పూర్తిగా అవాస్తవం: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్


ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



చిత్తూరు జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల కొరత ఉందన్న వార్తలు పూర్తిగా అవాస్తవమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వివరిస్తూ గత మూడు నాలుగు రోజులుగా సోషల్ మీడియా మరియు ఇతర వేదికలలో సిలిండర్ల కొరతపై తప్పుడు సమాచారం ప్రచారం అవుతోందని, ప్రజలు ఆ వార్తలను నమ్మి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం మొత్తం 42 గ్యాస్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయని, వాటిలో ఎటువంటి కొరత లేకుండా తగినంత న్రా+ సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 16 వేల న్రా+ సిలిండర్లు నిల్వగా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. డొమెస్టిక్ మరియు గార్హిక వినియోగదారులు సిలిండర్ బుక్ చేసుకున్నట్లయితే ఒకటి నుంచి రెండు రోజులలోపే వారి ఇళ్లకు సిలిండర్లు డెలివరీ అవుతున్నాయి అని చెప్పారు. జిల్లాలో ఎల్పీజీ సరఫరా వ్యవస్థ సక్రమంగా కొనసాగుతున్నదని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పరిపాలన నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రతి గ్యాస్ ఏజెన్సీకి జిల్లా పరిపాలన తరఫున ప్రత్యేక అధికారులను నియమించామని, వారు సరఫరా మరియు డిమాండ్ పరిస్థితులను నిరంతరం విశ్లేషిస్తూ పర్యవేక్షిస్తున్నారని వివరించారు.అదేవిధంగా జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఎల్పీజీ సిలిండర్లు బుక్ చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## కొత్త నెన్నూరు దగ్గర 220 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం నెన్నూరు పంచాయతీ కొత్త నెన్నూరు దగ్గర 220 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం మండల తాసిల్దార్ మధుసూదన్ రావు స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ అధికారులు 220 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఈ పంచాయతీలో సర్వే 169. లో 5.10 సెంట్లు, 170లో 7.65 సెంట్లు, 171 లో 5.95 సెంట్లు భూమి మెత్తం 18.70 ఎకరాలు కావాలు కేటాయిస్తే సబ్ స్టేషన్ నిర్మాణానికి అనుకూలంగా ఉంటుందని వారు కోరారు అన్నారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అవుతే ఇక్కడి నుంచే చంద్రగిరి, అలిపిరి, తిరుమలకు పవర్ సప్లై ఉంటుందని వారు తెలియజేశారన్నారు.

## రైతన్నకు సమగ్ర ప్రోత్సాహం .. రైతన్నా.. మీకోసం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

### రైతన్నా మీకోసం కార్యక్రమంలో రైతులకు ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు, అన్ని విషయాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి - ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఏ. రాజేంద్రన్

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:



మంగళవారం ఐరాల మండలం,45 కొత్తపల్లి వ్యవసాయ అధికారి కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల అభివృద్ధి కోసమే రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని ఈనెల 16, 17, 18, 23, 24, 25వ తేదీలలో ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వహించడం జరుగుతోందన్నారు. సాంప్రదాయ పద్ధతులను అవలంబించి ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల్లో నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించారు. సీఎం చెప్పినట్లు తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించుకోవాలి, డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి, పంట మార్పిడి పాటించాలి, రాగులు, జొన్నలు, సజ్జలు వంటి పతి రైతుపండించా నంకితుడను అందించాలని, 90 నుంచి 100 శాతం రాయితీతో డ్రిప్ పథకం అందిస్తున్నామని, పంటల పిచికారీకి డ్రోన్లు ఉపయోగించాలని, రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎంఎఫ్ఎం, పిఎంఈజీపి లాంటి పథకాలు అమలు చేస్తోందని, ఇందులో 35 శాతం సబ్సిడీ పోగా, 10 శాతం రైతు వాటా చెల్లించాల్సి ఉంటుందని, మిగిలినది రుణం తీసుకోవచ్చన్నారు. అనంతరం ఇన్చార్జి కలెక్టర్ చేతుల మీదుగా పి ఎం డి సి కిట్ ను రైతులకు అందజేశారు0. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళి మాట్లాడుతూ రైతన్న మీకోసం కార్యక్రమాన్ని పరిశీలించడానికి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. రైతులకు వ్యవసాయంలో మెలకువలు, విధివిధానాలను, ప్రభుత్వ కార్యక్రమాల గురించి తెలియజేయాలని, ఏ పంటలు వేసుకోవాలి, ప్రకృతి వ్యవసాయం పద్ధతులు, తదితర వాటి గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి ు. ఉమా, శివ ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారులు తదితరులు పాల్గన్నారు.

# రేణిగుంట అండర్ బ్రిడ్జ్ తాత్కాలిక మూసివేత




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



నూతన రైల్వే ట్రాక్ నిర్మాణం కోసం 30 రోజులు ట్రాఫిక్ డైవర్షన్ రేణిగుంట పట్టణంలోకి శ్రీకాళహస్తి--కడప--చెన్నై వైపు నుంచి వచ్చే ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జ్ ను నూతన రైల్వే ట్రాక్ నిర్మాణం, బలోపేత పనుల కోసం తాత్కాలికంగా మూసివేయనున్నట్లు ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు. మంగళవారం రైల్వే అండర్ బ్రిడ్జను పోలీసు, రెవెన్యూ, రైల్వే అధికారులు సంయుక్తంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ ఈ నెల మార్చి 23 సోమవారం నుంచి అండర్ బ్రిడ్జను పూర్తిగా మూసివేయనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత అండర్ బ్రిడ్జ్ సుమారు 50 సంవత్సరాల కిందట నిర్మించబడినదని, రైల్వే శాఖ ఫిట్‌నెస్ తనిఖీల్లో దీన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా కొత్త రైల్వే లైన్ నిర్మాణ పనులు కూడా చేపడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. రైల్వే శాఖ ఆధ్వర్యంలో అండర్ బ్రిడ్జ్ పైన రెండు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్‌లు నిర్మించనున్నట్లు తెలిపారు. సాధారణంగా ఒక్కో ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి సుమారు 25 రోజులు పట్టే అవకాశం ఉన్నప్పటికీ, రెండు పనులను ఒకేసారి చేపట్టడం ద్వారా సుమారు 30 రోజుల్లో పనులు పూర్తి చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అందువల్ల మార్చి 23 నుంచి ఏప్రిల్ 22 వరకు రేణిగుంట అండర్ బ్రిడ్జ్ నుండి వాహన రాకపోకలు పూర్తిగా నిలిపివేయబడతాయని తెలిపారు. ఈ కాలంలో ప్రజలు ట్రాఫిక్ డైవర్షన్ మార్గాలను ఉపయోగించాల్సిందిగా సూచించారు.

**ట్రాఫిక్ డైవర్షన్ మార్గాలు:** కరకంబాడి రోడ్ సంత మార్కెట్ రోడ్ (ఇక్కడ ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి) కొత్త బైపాస్ రోడ్ (నారాయణ ఆసుపత్రి మార్గం) భారీ వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు కరకంబాడి రోడ్ బైపాస్ రూట్లను ఉపయోగించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికే ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అండర్ బ్రిడ్జ్ మూసివేతకు ముందుగానే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు సమాచారం అందజేస్తామని చెప్పారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు, అధికారులు కలిసి పనిచేస్తారని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ పనులు పూర్తయిన తర్వాత రేణిగుంట--తిరుపతి మార్గంలో ట్రాఫిక్ సౌలభ్యం మెరుగుపడటంతో పాటు రైల్వే మార్గంలో కూడా రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా ప్రయాణించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో రైల్వే ఇంజనీర్ మాధవరావు, ప్రభాకర్, ప్రాజెక్టు మేనేజర్ శంకర్ రెడ్డి, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు, జయ చంద్ర, ఎస్ఐ ధర్మారెడ్డి, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, ఆర్ఐ జై కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కారాకొల్లు రోడ్డుపైనే కల్లు విక్రయాలు -పట్టించుకోని అధికారులు

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు



మండలంలోని కారా కొల్లు గ్రామానికి వెళ్లే రోడ్డుపై బహిరంగంగా కల్లు విక్రయాలు యదేచ్ఛగా చేస్తున్నారు. దీంతో మందు బాబులు రోడ్డుపై వచ్చే మహిళల పట్ల అసభ్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు మహిళలు వాపోయారు . గతంలో కలువిక్రయాలు గ్రామ శివారు ప్రాంతాల్లో కల్లు విక్రయాలు చేసేవారని అయితే రోడ్డుపైనే కల్లును బహిరంగగా విక్రయిస్తుండడంతో మహిళలు, పాఠశాలకు వెళ్లే విద్యార్థుల పట్ల మందుబాబులు అసహ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో కల్లు,మద్యం వ్యక్రయాలను కలువిక్రయాలను అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి నుండి కారాకొల్లు గ్రామం వరకు సుమారు 3 కిలోమీటర్లు దూరంలో ఉన్న వారి స్వగృహాలకు వెళ్లే మహిళలు మందుబాబుల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వున్నారని స్థానికులు తెలిపారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని రోడ్డుపై కల్లు విక్రయాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిలో ఘోర రోడ్డు ప్రమాదం..!

### -- ఒకరు మృతి-మరొకరికి తీవ్ర గాయాలు..



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి:

పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిలోని చంద్రగిరికోటసమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఈ ప్రమాదంలో ఒకరుఅక్కడికక్కడే మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.పోలీసులు తెలిపిన వివరాలు మేరకుచిత్తూరు జిల్లా లోని బంగారుపాళ్యం నుండి తిరుపతికి కారులో వస్తుండగా, నియంత్రణ కోల్పోయి వాహనం బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.బాధితులు బంగారు పాళ్యం మండలానికి చెందిన నరేంద్ర నాయుడు(48) మృతి చెందారు. ఇదే ప్రమాదంలో సురేంద్ర నాయుడు తీవ్ర గాయాలకుగురయ్యారు. మృతిచెందిన నరేంద్ర నాయుడుమృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు.తీవ్రంగా గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.జరిగిన ప్రమాదం విషయంలో చంద్రగిరి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.

## రీ సర్వే లోపాలను సరిదిద్దండి: సిపిఎం డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



భూముల రీ సర్వేలో జరిగిన లోపాలను సరిదిద్ది రైతులకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి మండలంలో భూముల రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాల్లో సాంకేతిక లోపాల కారణంగా ఎల్పిఎం నంబర్లు జాయింట్ ఖాతాలుగా నమోదయ్యాయనీ, సమస్యాత్మక రెవెన్యూ గ్రామాల్లో ఎల్పిఎం నంబర్లను సబ్ డివిజన్లు చేసి రైతులకు రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలు అందజేయాలని కోరారు. మంగళవారం ఆయన శ్రీకాళహస్తి తహశీల్దార్ వినతి పత్రం అందజేశారు. పాసు పుస్తకాలు లేకపోవడం మూలాన రిజిస్ట్రేషన్, తనఖా, రుణ సమస్యలు తలెత్తుతున్నాయని నాగరాజు చెప్పారు. అమ్మ చెరువు రెవెన్యూ గ్రామ ఖాతా 65లో సర్వే నంబర్ 17/6ఏ, 42/5, 49/4, 58/8బి 52/4లలో ఎల్పిఎం నంబర్లు జాయింట్ గా వచ్చాయని ఉదహరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాల్లో ఉచితంగా సర్వేలు నిర్వహించి సబ్ డివిజన్లు చేయాలని కోరారు. సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి పాల్గొన్నారు.

# ధర్మవరంలో చేనేత క్లస్టర్ తో పెను మార్పులు రానున్నాయి

- చేనేత అనుబంధ రంగాలకు ఇది గొప్ప వరంగా మారబోతోంది
- చేనేత క్లస్టర్ అవగాహన సదస్సులో ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు సత్యకుమార్, సవిత, జనసేన నేత మధుసూదన్ రెడ్డి
- ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కుటుంబాలకు న్యాయం చేయాలని శ్రీరామ్ విజ్ఞప్తి

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరంలో ఏర్పాటు కాబోతున్న చేనేత క్లస్టర్ తో పెనుమార్పులు చూడబోతున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం-బత్తలపల్లి రహదారిలో ఉన్న సీ.ఎన్.బి ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీరామ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, జనసేన నేత మధుసూదన్ రెడ్డి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్ కమిషనర్ రేఖారాణి, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, వంద లాది మంత్రి చేనేత కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏ రంగంలో అయినా కొత్తదనం, టెక్నాలజీని అందిపుచ్చుకోకపోతే వెనుకబడు తారన్నారు. చేనేత రంగంలో కూడా టెక్నాలజీ బాగా వచ్చిందని.. అయితే అందరికీ చేరలేద న్నారు. మంత్రి సత్యకుమార్ చొరవతో



ధర్మవరంకి చేనేత క్లస్టర్ రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ చేనేత క్లస్టర్ అన్నది మగ్గం నేసే వారికి మాత్రమే కాదని.. పట్టుపురుగుల నుంచి పోగులు తీసే దగ్గర నుంచి చీరను విక్రయించే వరకు అందరికీ ఉపయోగపడుతుందన్నారు కొత్తగా కంప్యూటర్ రంగంపై అవగాహన ఉన్న వారికి కూడా ఇక్కడ ఉపాధి దొరుకుతుందన్నారు. అందుకే ఇక్కడ ప్రతి ఒక్కరూ శిక్షణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ధర్మవరం అంటే గతంలో హోల్ సేల్ వ్యాపారం మాత్రమే అని అనే వారని.. కానీ ఇప్పుడు రిటైల్ గా కూడా వ్యాపారం పుంజుకుందన్నారు. జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కూడా శుభకార్యాల కోసం చీరలు కొనేందుకు వస్తున్నారన్నారు. ఇది మంచి పరిణామం అన్నారు. ఈ చేనేత క్లస్టర్ వలన ఇది ఇంకా పుంజుకుంటుందన్నారు. దీని వలన ధర్మవరం పర్యాటకంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి రోజు ఇక్కడికి వందల మంది రావడం వలన చీరలు ఎలా తయారు చేస్తారన్నది తెలుసుకోవాలనే కుతూహలం కూడా ఉంటుందన్నారు. ఈ రకంగా పర్యాటకంగా కూడా ధర్మవరం అభివృద్ధి చెందుతుందన్నారు. మరోవైపు ఇదే వేదికగా చేనేతలతో కలిసి శ్రీరామ్ మంత్రి సవితకు పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ధర్మవరంలో చేనేతలు ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వాలు చేనేతల కోసం ముడి పట్టు రాయితీని, అలాగే ఏడాదికి 24వేల రూపాయలు సంక్షేమాన్ని అమలు చేశారన్నారు. అందుకే ఇప్పుడు కూడా ప్రభుత్వం కూడా 25 వేల రూపాయల నేతన్న భరోసా కార్యక్రమాన్ని త్వరగా అమలు చేయాలని కోరారు. అలాగే వర్షాకాల మందు లోతట్టు ప్రాంతాలలో మగ్గం గుంతల్లో నీరు ఊరి వర్షాకాలం 3 నెలలు పాటు చేనేతలు ఉపాధిని కోల్పోతున్నారన్నారు. గత 2014 - 2019 నందు తెలుగుదేశం ప్రభుత్వం తలపెట్టిన వర్షాకాల భృతిని ఇప్పుడు అమలు చేయాలన్నారు. అలాగే గత 6సంవత్సరాలలో అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న 27 మంది చేనేత కార్మికులకు సంబంధించిన కుటుంబాలను ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు. వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని.. అలాగే కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్లస్టర్ లో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో అత్యధికంగా చేనేతలు ఉన్న ప్రాంతం ధర్మవరం కావున చీనిజ సంబంధించిన కార్పొరేషన్ ను ఇక్కడ కొనసాగించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. కచ్చితంగా వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా చూస్తామని మంత్రి సవిత హామీ ఇచ్చారు..

## భక్తి శ్రద్ధలతో శ్రీ దుర్గమ్మ ఆలయంలో అభిషేకాలు

### - ఆలయ వ్యవస్థాపకుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని సాయి నగర్‌లో రూ.2 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట అనంతరం ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపకుడు, జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి తెలిపారు. ప్రతిష్ట అనంతరం నిర్వహించే మండల పూజల్లో భాగంగా మంగళవారం ఆలయ అర్చకులు నంద్యాల ఇందీవర శ్యామ్ నేతృత్వంలో వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీ దుర్గమ్మకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ధూపదీప నైవేద్యం, మహా మంగళహారతి వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి విశేష అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు తమ వంతు సహకారంతో అభిషేకాలకు ఉభయదారులుగా పాల్గొంటూ భక్తిని చాటుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## పులివెందుల అభివృద్ధిలో భాగస్వాములైన మున్సిపల్ ప్రజలకు ధన్యవాదాలు

**పదవీ ముగింపు నందర్భంగా పులివెందుల ప్రజలకు వరప్రసాద్ కృతజ్ఞతలు**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మున్సిపల్ ఛైర్మన్‌గా ఐదు సంవత్స రాల పదవీకాలం మంగళవారంతో విజయవంతం గా ముగిసింది అని మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయంలో పదవి ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూ,తన ఐదేళ్ల ప్రయాణంలో సహకరించి న కౌన్సిలర్లకు, అధికారులకు, ప్రజలకు, మున్సిప ల్ కార్మికులకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మున్సిపల్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రోజు నుండి నేటి వరకు పులివెందుల పట్టణ ప్రజలు నాపై చూపిన నమ్మకం, మద్దతు వెలకట్టలేనివి అని ఆయన కొని యాడారు.ఈ ఐదేళ్ల కాలంలో పట్టణ అభివృద్ధి కోసం చేసిన ప్రతి ప్రయత్నంలోనూ ప్రజల ప్రోత్సా హం మరువలేనిది అని పేర్కొన్నారు.అభివృద్ధి పనుల్లో అంకితభావంతో పనిచేసిన సచివాలయం సిబ్బందికి,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకె ళ్లిన గత ప్రభుత్వంలో ఉన్న వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల నిబద్ధతను ఆయ న కొనియాడారు.నాయకుల సహకారం,సిబ్బంది కృషి వల్లే అనేక విజయాలు సాధించగలిగామని ఆయన అన్నారు.పదవీకాలం ముగిసినప్పటికీ, పులివెందుల ప్రజల పట్ల నాకున్న నిబద్ధత ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుందన్నారు. మీకు సేవ చేయడం నాకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నాను అని బాధ్యతల్లో ఉన్నా లేకపోయి నా,పట్టణ ప్రజలకు ఏ అవసరం వచ్చినా నాకు చేతనైన రీతిలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

## సిద్ధవటం జెడ్పీ హైస్కూల్‌లో సీసీ కెమెరాల పరిశీలన

### సీఐ నరసింహారావు పరిశీలిస్తున్న దృశ్యం



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షల కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మంగళవారం ఒంటిమిట్ట సీఐ నరసింహారావు పాఠశాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. రెండు గదుల్లోని కెమెరా వైర్లను కత్తిరించినట్లు గుర్తించిన ఆయన, తాళాలు వేసి ఉన్నా కెమెరాలు ఎలా దెబ్బతిన్నాయనే కోణంలో ఆరా తీశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 అరుణ, హెచ్ఎం సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేడు మదనపల్లె లో మొబైల్ రికవరీ మేళా...

### -జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి



మదనపల్లె ప్రజాభూమి ప్రతినిధి,

అన్నమయ్య జిల్లా, టెక్నికల్ టీం రికవరీ చేసిన మొబైల్ ఫోన్లను బుధవారం బాధితులకు అందజేయనున్నట్లు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. మంగళవారం ఎస్పీ విలేకరులతో మాట్లాడుతూ రేస్ కళాశాల మైదానంలోని జిల్లా పోలీసు కార్యాలయం లో బాధితులకు ఫోన్ లు అందజేయనుమన్నారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి ఫిర్యాదులపై స్పందించిన టెక్నికల్ టీం, అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి భారీ సంఖ్యలో ఫోన్లను స్వాధీనం చేసుకుంది. పోలీసు టెక్నికల్ టీమ్ నుండి ఫోన్ కాల్ లేదా అధికారిక సమాచారం అందిన బాధితులు కార్యక్రమానికి హాజరై వారి ఫోన్లను తీసుకెళ్లాలన్నారు. ఫోన్ క్లెయిమ్ చేయడానికి అవసరమైన గుర్తింపు కార్డులు (ఆధార్ కార్డ్), ఫోన్ కొన్న రశీదు లేదా బాక్స్ వంటి ధృవీకరణ పత్రాలను వెంట తెచ్చుకోవాలన్నారు. అలాగే మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, తద్వారా వాటిని త్వరగా రికవరీ చేసే అవకాశం ఉంటుందన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంచి మన భూమాతను కాపాడుదాం

ప్రజాభూమి,పులివెందుల



మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి మన భూమాత ను కాపాడుకుందామని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ వన్ అండ్ టూ వాలంటీర్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం శ్రీనివాసులు అధ్యక్షతన ఆదిత్య బిర్లా లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు.శ్రీనిత, ఎన్. శ్రీనివాసులు రెడ్డి,జోష్ణ,వాలంటీర్లు పాల్గొని ఆదిత్య బిర్లా మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 200 గుంతలు తీసి 200 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మొక్కలు పెరిగి వృక్షాలై ప్రగతికి మెట్లుగా నిలుస్తా యన్నారు.ఈ మొక్కల వలన పర్యావరణ పరిరక్షణ,భూసారం పెరగటం,స్వచ్ఛమైన గాలి,వాతావరణ సమతుల్యత, జీవితాంతం ఆక్సిజన్ అందించబడటం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగాఆదిత్య బిర్లా మేనేజర్ వాలంటీర్ల ను అభినందించారు.

## గతంలో ఎప్పుడూ లేని విధంగా పేదల వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేస్తోంది

**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా పరిటాల శ్రీరామ్**

**-మొత్తం 27మందికి రూ.36లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత**

**-21 నెలల్లోనే 360మందికి రూ.2.55కోట్ల సాయం**

ప్రజా భూమి, ధర్మవరం



గతంలో ఎప్పుడూ లేని విధంగా పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోందని.. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజవర్గంలోని మొత్తం 27మందికి గాను రూ.36లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గతంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా చాలా కొంత మందికి మాత్రమే సాయం అందేదన్నారు. కానీ ఇప్పుడు పేదల ఆరోగ్యానికి ఖర్చు చేసి ఇబ్బందులు పడ్డారని చెప్పగానే ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పంచింది.. సాయం చేస్తున్నారన్నారు. ఈ 21నెలల్లోనే నియోజకవర్గంలో మా వైపు నుంచి 360మందికి రూ.2.55కోట్ల రూపాయల సాయం అందిందన్నారు. ఆపద సమయంలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీరామ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు...

## వెబ్‌సైట్ డిజైనింగ్‌లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాభూమి, వేంపల్లె



ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు వెబ్‌సైట్ డిజైనింగ్ రంగంలో తమ ప్రతిభను చాటుతూ మరో మైలురాయిని సాధించారు. ఈసీఈ విభాగంలో మూడవ సంవత్సరం చదువుతున్న యువ ఇంజనీరింగ్ విద్యార్థి సాయినాథ్ రెడ్డి రూపొందించిన "స్వర్గధామం" వెబ్‌సైట్ నంద్యాల లో ఘనంగా ఆవిష్కరించబడింది. "మరణం అనే మౌన సత్యాన్ని గౌరవంగా నిలబెట్టే సంకల్పమే స్వర్గధామం" అనే భావనతో రూపొందించిన ఈ వెబ్‌సైట్, సంబంధిత సేవలను ప్రజలకు సమకాలీనంగా అందించాలనే లక్ష్యంతో రూపుదిద్దుకుంది. ఆధునిక డిజైన్, వేగవంతమైన పనితీరు, వినియోగదారులకు సులభమైన అనుభవం వంటి అంశాలను సమన్వయం చేస్తూ ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ రూపొందించబడింది. ఈ ప్రాజెక్ట్‌కు నాయకత్వం వహించిన యువ పారిశ్రామికవేత్త సాయినాథ్ రెడ్డి ప్రత్యేక ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఆయనతో పాటు సొల్యూషన్ స్పాట్ టీమ్‌ను సత్కరించి అభినందించారు. వారి ప్రతిభ, సేవా దృక్పథం, నిబద్ధతను కొనియాడుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, "మా అంచనాలకు మించి సమగ్ర డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను సొల్యూషన్ స్పాట్ అందించింది" అని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో గౌసియా, లహరి, మణికుమార్ వంటి యువ ఇంజనీర్లు కృషి చేసి వెబ్‌సైట్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

## సకాలంలో పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించండి -సిద్ధవటం ఎంపీడీవో



ప్రజాభూమి,సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి కీలక ఆదేశాలు జారీ చేశారు. మండలంలోని 18 గ్రామాల ప్రజలు తమ ఇంటి పన్ను, నీటి పన్నులను తప్పనిసరిగా చెల్లించాలని ఆమె కోరారు. గ్రామాల్లో సిసి రోడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కల్పన పన్నుల వసూళ్లపైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలు సహకరిస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆమె పేర్కొన్నారు. పన్నులు చెల్లించని పక్షంలో గృహాలకు ఉన్న త్రాగునీటి కనెక్షన్లను తొలగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు మెహతాబ్ యాస్మిన్, రవీంద్ర వర్మ, ఏవో సోమశేఖర్ రాజు, ఏపిఓ నరసింహులు మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఎర్రచందనం స్మగ్లర్‌కు 5 ఏళ్ల జైలు శిక్ష

ప్రజాభూమి, సిద్ధవటం: ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితుడైన తమిళనాడుకు




చెందిన అన్నామలై పలని స్వామికి తిరుపతి ఎర్రచందనం ప్రత్యేక కోర్టు సోమవారం కీలక తీర్పు వెల్లడించింది. నిందితు డికి ఐదు సం వత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 6 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయ మూర్తి తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే 2017 సంవ త్సరంలో కడప జిల్లా సిద్ధవ టం రేంజ్ పరిధిలోని సిద్ధవటం బీట్‌లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ అన్నామ లై పలని స్వామి అటవీ శాఖ సిబ్బందికి పట్టుబడ్డారు. దీనిపై సుదీర్ఘ విచారణ జరిపిన కోర్టు, నేరం నిరూపితం కావడంతో నేడు తుది తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా సిద్ధవటం ఎఫ్.ఆర్.ఓ కళావతి గారు మాట్లాడుతూ.. ఈ కేసులో ముద్దాయికి శిక్ష పడేలా చేయడంలో సిద్ధవటం అటవీ శాఖ సిబ్బంది సాక్ష్యాధారాలను సేకరించి, విశేష కృషి చేశారని కొనియాడారు. అటవీ సంపదను కాపాడటంలో రాజీ పడేది లేదని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

## ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతిపత్రం

ప్రజాభూమి ఎన్ పి కుంట



వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కార నిమిత్తం దశల వారి పోరాటంలో భాగంగ గా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. శ్రీ సత్య సాయి జిల్లాలో వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పివి రమణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంషీద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి లీలా ఇంద్ర ఆధ్వర్యంలో పుట్టపర్తిలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందించడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మెరుగైన పిఆర్సి ఇస్తామని ఐఆర్ ఇస్తామని నమ్మబలికి ఇప్పటికి ప్రకటించకపోవడం, నాలుగు డిఎ ల పెండింగ్ అదేవిధంగా పిఆర్సి కమిటీని వేయకపోవడం ఐ ఆర్ ప్రకటించకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయటం బాధాకరం. అదేవిధంగా సిపిఎస్ విషయంలో కూడా సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని చెప్పి హామీ ఇచ్చి దాన్ని కూడా తుంగలో తొక్కిన విధానాన్ని గట్టిగా ఖండిస్తున్నాము.అని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆర్థిక సంబంధమైన సమస్యలతో పాటు యాప్ ల పేరుతో అనేకమైన ఇబ్బందులు ఉపాధ్యాయులు గురిచేస్తూ వారిని బోధనకు దూరం చేస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము . ఉపాధ్యాయులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఉపాధ్యాయుల కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో విజయవాడ ధర్నా చౌక్ లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని వైఎస్ఆర్ టీచర్ అసోసియేషన్ నాయకులు పివి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి, జమీర్, ధనుంజయ రాజు, ప్రతాప్ రెడ్డి, మనోహర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మహమ్మద్ అలీ, సుబ్బారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, అనేకమంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## తల్లీ, బిడ్డ మృతి ఘటనలో అన్ని విధాలా న్యాయం చేయాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రసవం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి వచ్చిన గర్భవతి అనూరాధకి వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వహించి తల్లీ, బిడ్డ మృతికి కారణమైన వైద్యులు, ఇబ్బందిపై చర్యలు తీసుకోవడంతోపాటు ఆ కుటుంబానికి అన్ని విధాలూ న్యాయం చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రజాసంఘాల నాయకులు సంబంధిత కుటుంబానికి సంఘీభావం తెలిపారు. ప్రసవం కోసం వచ్చిన అనురాధకు సరైన సమయంలో డాక్టర్ అందుబాటు లేకపోవడంతో ప్రసవం అనంతరం అనంతరం తల్లీ, బిడ్డ మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఇదే విషయమై రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయకర్త దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని వివరించారు. డాక్టర్ల అలసత్వం కారణంగా పేద వర్గాలు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై బీసీ హెచ్ ఎస్ డాక్టర్ల కొరత కారణంగా ఇలా జరుగుతున్నాయని చెప్పడం తీవ్ర బాధాకరమన్నారు. డాక్టర్ల కొరతను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలి తప్ప ఇలా పేదలను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అనూరాధ కుటుంబానికి అన్ని విధాలా న్యాయం చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, దళిత సమైక్య నాయకులు ఎస్. నారాయణ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్, జై భీమ్రావు భారత్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు నాగరాజు, మధు, వెంకటేష్, బాబా, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాధవరంలో వరుస దొంగతనాలు

### బెంబేలెత్తుతున్న గ్రామస్థులు!



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం గ్రామంలో వరుస చోరీలు ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. తాజాగా కొత్త మాధవరం 1, 2, 3 వార్డుల పరిధిలో నివాసముం టున్న సుధాకర్ అనే వ్యాపారి దుకాణం లో సోమవారం అర్ధరాత్రి దుండగులు చొరబడి భారీ నగదును అపహరిం చారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సుధాకర్ గత ఎనిమిదేళ్లుగా ఇక్కడే దుకాణం నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి దుకాణం ముగించుకుని ఇంటికి వెళ్లగా, మంగళవారం ఉదయం వచ్చి చూసేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. దుకాణంలో ఉంచిన వ్యాపార నగదు ?25,000, తన భార్య సురేఖ పొదుపు చేసుకున్న 40,000, బీరువాలోని మరో 80,000.. మొత్తంగా 1.45 లక్షల నగదును గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నా చోరీలు ఆగకపోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఘటనపై సిద్ధవటం ఎస్ఐ సుబ్బరామచంద్ర స్పందిస్తూ.. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# పట్టుబడిన గంజాయి మాదకద్రవ్యాలను నిలువ చేసేందుకు అవసరమైన గోదాములు నిర్మించేందుకు స్థలాన్ని గుర్తించాలి



రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి బట్టు దేవానంద్

మచిలీపట్నం. ప్రజాభూమి జిల్లాలలో పట్టుబడిన, కనుగొనిన గంజాయి మాదకద్రవ్యాలను నిలువ చేసేందుకు అవసరమైన గోదాములను నిర్మించేందుకు స్థలాలను గుర్తించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జస్టిస్ బట్టు దేవానంద్ అమరావతి లోని ఉన్నత న్యాయస్థానం నుండి జిల్లా కలెక్టర్లతో గంజాయి నిలువలు. గోదాముల నిర్మాణం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాల వారీగా సమీక్షించారు.జస్టిస్ బట్టు దేవానంద్ మాట్లాడుతూ జిల్లాలలో పట్టుబడిన, కనుగొనిన గంజాయి లేదా మాదక ద్రవ్యాలను నిలువ చేసేందుకు తాత్కాలికంగానూ, శాశ్వతంగానూ భవనాలను ఏర్పాటు చేసుకోవాలని ఇందుకోసం భద్రత కలిగిన స్థలాలను గుర్తించాలన్నారు.కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నగరంలోని కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొని మాట్లాడుతూ మచిలీపట్నంలో ఇనగుదురు పోలీస్ స్టేషన్ సమీపంలో శిధిలావస్థలో ఉన్న పాత పోలీసు క్వార్టర్స్ పడగొట్టడం జరిగిందని ఆ స్థలం ప్రస్తుతం ఖాళీగా ఉందని గోదాము నిర్మాణానికి ఆ స్థలం గుర్తించామని న్యాయమూర్తికి చెప్పగా ఆయన వెంటనే స్పందిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తితో సమన్వయం చేసుకొని భద్రత దృష్ట్యా జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో సరైన స్థలాన్ని గుర్తించాలన్నారు.జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు వారి కార్యాలయం నుండి, డిఆర్ఓ చంద్రశేఖర రావు కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు.



## నేడు ఉగాది వేడుకలు విజయవంతం చేద్దాం.!

### బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, ఏ ఆర్ కే మూర్తి

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

బుధవారం స్థానిక శంకర్ మఠంలో నిర్వహించే ఉగాది వేడుకలను విజయవంతం చేయాలని బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పి ఆర్ కె మూర్తి కోరారు.పట్టాభి స్మారక భవన నిర్మాణానికి నగర పాలక సంస్థ ఆఖరి సమావేశంలో అనుమతులు ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. బ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సమావేశం మంగళవారం ఈడేపల్లిలో నిర్వహించారు. సమావేశంలో ఈనెల 19వ తేదీన గొడుగు పేట శంకరమఠంలో నిర్వహించే శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు కరపత్రాలను ఆవిష్కరించారు.రేపు అనగా గురువారం గొడుగు పేట శంకరమఠంలో బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఏ ఆర్ కె మూర్తి కోరారు. శంకరమఠంలోసంగీత గానామృతం,బ్రహ్మశ్రీ విష్ణుభట్ల సూర్యనారాయణ శర్మ ( ఘనాపాటి) వారిచే పంచాంగ శ్రవణం అనంతరంవివిధ రంగాలలో నిష్ణాతులైన బ్రాహ్మణ ప్రముఖులకు సన్మానాలు జరుగుతాయని తెలిపారు. ఉగాది వేడుకలను విజయవంతం చేయాలని మూర్తి కోరారు.మంత్రి రవీంద్ర, ఎంపీ బాలసౌరి, ఆర్టీసీ చైర్మన్, కొనకళ్ళ నారాయణరావు, జనసేన నియోజకవర్గం ఇన్చార్జి, బండి రామకృష్ణ, నియోజకవర్గం ఇన్చార్జి, సోడిశెట్టి బాలాజీ తదితరులు పట్టాభి స్మారక భవనం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, హైకోర్టుకు వెళ్లినా కౌన్సిల్ సమావేశంలో వైసిపి కార్పొరేటర్లు పట్టాభిస్ మారక భవన నిర్మాణానికి ఆమోదం తెలపకపోవడం బాధాకరమన్నారు.జిల్లా కలెక్టర్ సముచిత నిర్ణయం తీసుకుని, పట్టాభి స్మారక భవనం కొరకు అనుమతులు వెంటనే ఇచ్చి పనులు ప్రారంభించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పివి ఫణి కుమార్మోపర్తి సుబ్రహ్మణ్యం ,పి ఎస్ ఎస్ ఆర్ శర్మ, వడ్లమన్నాటి మారుతి దివాకర్, నిమ్మగడ్డ శ్రీధర్ లు పాల్గొన్నారు.

## ఉగాది, రంజాన్ ఉత్సవాలు నిర్వహించండి



### డిఆర్ఓ కు వినతి

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉగాది, రంజాన్ ఘనంగా నిర్వహించాలని డిఆర్ఓ కె. చంద్రశేఖర్ రావు కు మంగళ వారం మైనార్టీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, అసీం బేగ్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, పి. వి. ఫణి కుమార్ లు వినతి పత్రం అందజేశారు. ఉగాది పండుగను ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించాలన్నారు. ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే రంజాన్ వేడుకలను ప్రభుత్వపరంగాజిల్లా యంత్రాంగం పక్షాన నిర్వహించాలన్నారు. ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు నియమించిన డైరెక్టర్లను అభివృద్ధి కార్యక్రమాలకు, ఉత్సవాలకు, ప్రోటోకాల్ పరంగా ఆహ్వానించాలని డిఆర్ఓ ని కోరారు.

## తక్షణం ఐ.ఆర్, ప్రకటించండి

### బకాయి పడ్డ డిఏలు ఇవ్వండి
### అమరావతి జేఏసీ రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి



రాబోయే ఉగాదిలోపు ప్రభుత్వ ఉద్యోగులకు, సకాలంలో ఇస్తానన్న, పిఆర్సి గానిఐ ఆర్ గాని, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు గాని ఇవ్వకపోతే ఉద్యమిస్తామని జేఏసీ ఉద్యోగస్తుల అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా బొప్పరాజు మీడియాతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అయినా అధికారంలోకి రాగానే రెండు నెలలో ఐఆర్ ప్రకటి స్తూ వచ్చాయి. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ప్రభుత్వ ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ఐ.ఆర్ ప్రకటిస్తామని , పిఆర్సి వేస్తామనీ, చెప్పి ప్రకటించకపోవడం అన్నమాట తప్పడం చరిత్రలో ఇదే తొలిసారని అన్నారు. అంతే కాకుండా కూటమి ప్రభుత్వం ఇస్తానన్న సరెండర్ లీవులు, డీ.ఎలు, సైతం పెండింగ్లో ఉన్నా య న్నారు. చనిపోయిన పెన్షన్ దారుల కుటుంబాల పరిస్థితులు దయనీయంగా మారాయని, హెల్త్ కార్డులు కూడా పనిచేయడం లేదని అన్నారు. ప్రభుత్వం నుండి అందవలసిన ఒక రూపా యి కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైర్ అయిన ఉద్యోగస్తులకు రావలసిన బెనిఫిట్ లు తీసుకోకుండానే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన బకాయిలు సకాలంలో అందకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు.ఇప్పటివరకు రావలసిన ఉద్యోగస్తులకు ఇప్పటివరకు రావలసిన బకాయిలు సుమారు30,000 కోట్లు, పెన్షన్ దారులకు 10,000 కోట్లు బకాయిలు, ఉండగా ప్రభుత్వానికి ఉద్యోగులుగా మేము సహకరిస్తున్న ప్రభుత్వం నుండి మాకు ఎటువంటి సహకారం అందడం లేదన్నారు.కనుక తక్షణమే ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించి వారికి రావలసిన బకాయిలు ఇవ్వకపోతే ఈ ఉగాది నుండి అనంతపురం లో నిరసన మొదలు పెడతామని అవసరమైతే ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం అని తెలియజేశారు.

## వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించి వంట గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ గ్యాస్ సరఫరా ఏజెన్సీలను హెచ్చరించారు.కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గ్యాస్ సరఫరా ఏజెన్సీలతో సమావేశమై వంట గ్యాస్ సరఫరా, నిల్వలపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహావసరాలకు సంబం ధించి గ్యాస్ కొరత లేదని, ఇండెంట్ ప్రకారం ఆయిల్ కంపెనీలు సరఫరా చేస్తున్నాయని తెలిపారు. సిలిండర్లను నిల్వ చేసినా, బ్లాక్ మార్కెటింగ్కు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరఫరా చేయాలన్నారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీలకు సూచించారు.గృహ విని యోగ దారులతో పాటు ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడి కేంద్రాలకు ఎలాంటి ఆటంకం లేకుండా గ్యాస్ సరఫరా చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. గ్యాస్ బుకింగ్ కోసం గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు, పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు గ్యాప్ నిబంధన పాటించాలని సూచించారు. గ్యాస్ కు సంబంధించిన నిల్వలు, ధరలు ఏజెన్సీ వద్ద తప్పనిసరిగా ప్రదర్శించాలని చెప్పారు.మధ్య ప్రాచ్యంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వంటగ్యాస్ సరఫరాకు ఆటంకం లేకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి వదంతులు నమ్మవద్దని, నిబంధనల ప్రకారం బుకింగ్ చేసుకుంటే డోర్ డెలివరీ కొనసాగుతుందని జాయింట్ కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ కొరత లేదని, వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందనవరం లేదని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. అవసరం మేరకు మాత్రమే గ్యాస్ బుక్ చేసుకొని సహకరించాలని వినియోగదారులను కోరారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ సేల్స్ ఆఫీసర్ రాజశేఖర్, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాలు వెంటనే కల్పించాలి



### కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం. ప్రజాభూమి

జిల్లాలోని 61 ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో 10.35 కోట్ల రూపాయల వ్యయంతో మంజూరైన మౌలిక వసతుల మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతుల మరమ్మతు పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోనీ 61 ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలకు ప్రహరీ, దోమల వలలు, పైకప్పు, తలుపులు, విద్యుత్తు, మంచినీరు, రంగులు తదితర మరమ్మతు పనులు చేపట్టుటకు 10.35 కోట్ల రూపాయలను జిల్లా ఖనిజాల నిధులు (డి ఎం ఎఫ్), ప్రభుత్వ నిధులు నుండి మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 5 కోట్ల రూపాయల మేరకు ఖర్చు చేసి 46 వసతి గృహాల్లో పనులు పూర్తయ్యాయన్నారు.మిగిలిన పనులు కూడా వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.వసతి గృహాల్లో ఎట్టి పరిస్థితిలోనూ మంచినీరు ఆహారం కలుషితం కాకుండా శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలన్నారు.ఏ విద్యార్థికైనా చిన్నబి చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే స్పందించి తగిన ఆరోగ్య చికిత్సలు చేయించాలన్నారు. వసతి గృహాలకు ఎలాంటి వంటగ్యాస్ కొరత రాకుండా చూడాలని ఆదేశించారు.ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి షాహిద్ బాబు, బీసీ సంక్షేమ సాధికారతాధికారి రమేష్, డిటిడబ్ల్యుఓ ఫణి ధూర్జటి, డీఎస్ఓ మోహన్ బాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయకర్త మురళి, ఏపీఈడబ్ల్యుఐడీసీ ఈఈ రాయన్న పలువురు ఏఎస్డబ్ల్యూఓ లు పాల్గొన్నారు.

## దైవ సేవకుల ఐక్య సదస్సుకు హాజరైన దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు

ప్రజాభూమి,పులివెందుల



రైల్వే కోడూరు బొజ్జవారి పల్లి లో ఉన్న ఇమ్మాని యేల్ రక్షణ స్వస్థతశాల మందిరము యందు (యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ కౌన్సిల్,) దైవ సేవకుల ఐక్య సదస్సు కన్వీనర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి గాళ్ళ, శాంతయ్య మంగళవారం నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్, మదర్ తెరిసా హ్యూ మానిటీ అవార్డు గ్రహీత డాక్టర్ కోలా ప్రసాద్, యు సి పి ఐ సి కమిటీ మెంబర్స్ పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ కృపా రాజు, పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ దేవరాజు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని బొజ్జవారి పల్లి వాటర్ ట్యాంకు నుంచి భారీ జన సమూహంతో, బ్యాండ్ మేళాతో, చర్చి వరకు ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోలా ప్రసాద్ సభలో మాట్లాడుతూ యూసిపిఐసి అనే సంస్థ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు రక్షణగా నిలుస్తుందని ఆయన అన్నా రు. దేశంలో గాని, రాష్ట్రంలో గాని మతోన్మాద శక్తులకు క్రైస్తవులు చేసే కార్యక్రమాలకు ఎవరూ భయపడకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. క్రైస్తవులు ఏ కార్యక్రమం చేసిన అండగా నిలుస్తామని, వారి యొక్క అభివృద్ధిలో ముందు ఉంటామని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఏ క్రైస్తవుడు పైన దాడి జరిగిన అక్కడ యు సి పి ఐ సి సమస్త గట్టిగా నిలబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ క్రైస్తవం అనేది మతం కాదు అదొక మార్గం అని, రాష్ట్రంలో ఏ దళితులపైన ఏ క్రైస్తవుడు పైన ఏ విధమైనటువంటి దాడి జరిగితే అక్కడ మేము ఉండి ఆ సమస్యకు పరిష్కారం చేసి వారికి కఠినమైన శిక్ష పడేవిధంగా యూసిపిఐసి ఆధ్వర్యంలో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి బిషప్ సుందర్ సింగ్ , పాస్టర్ చంద్రపాల్ ,పాస్టర్ లూకా, సమతా నగర్ చర్చి ఫాస్టర్ ఉదయ్ ,బొజ్జవారిపల్లి చర్చిస్థాపకుడు జకరయ్య, సంఘ పాస్టర్ కిరణ్, పాస్టర్ సత్యం సర్దార్, పాస్టర్ శ్యాముల్ , పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ జోసెఫ్ , పాస్టర్ అహరోన్, పాస్టర్ పౌలు, తదితరులు పాల్గొని సభను జయప్రదం చేశారు.

## జిల్లాలో అర్హులైన వారందరికీ రుణాలు మంజూరు చేయండి !

### బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసిన కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం. ప్రజాభూమి ప్రతినిధి

జిల్లాలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాల కింద విరివిగా రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక పురోభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా బ్యాంకర్ల సంప్రదింపుల సమితి సమావేశం నిర్వహించి బ్యాంకుల వారీగా ప్రభుత్వ పథకాల పురోగతిని సమీక్షించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ప్రాధాన్యత, ప్రాధాన్యేతర రంగాలకు రుణ ప్రణాళిక ప్రకారం డిసెంబర్ మాసం వరకు 22 వేల కోట్ల రూపాయలకు గాను 21 వేల కోట్ల రూపాయల మంజూరు తో 93 శాతం లక్ష్యాన్ని సాధించారన్నారు పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ పథకం కింద ఇంకను పెండింగ్లో ఉన్న 10 దరఖాస్తులను పరిశీలించి రుణాలు మంజూరు చేసి రైతులను ప్రోత్సహించాలన్నారు.రైతులు వ్యాపారవేత్తలుగా తయారు కావడానికి తమ వంతు సహకారం అందించాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం కింద ఇంకను పెండింగ్లో ఉన్న 89 దరఖాస్తులను పరిశీలించి వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఇటువంటి సమావేశం నిర్వహించడం వలన సరిగా పురోగతి కనిపించడం లేదని, ఇకపై డిఐసి జిఎం, ఎల్ డి ఎం, లబ్ధిదారులతో కలుపుకొని రుణాలపై చర్చించాలన్నారు. అంతే కాకుండా ఒక గూగుల్ షీట్ రూపొందించి అందులో ఎప్పటికప్పుడు ప్రభుత్వ పథకాల రుణాల మంజూరు వివరాలను పొందుపరచాలని ఏమైనా లోటుపాట్లు ఉంటే సకాలంలో సరిదిద్దుకొని రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. ఆర్బిఐ మేనేజర్ ఎలమందరెడ్డి మాట్లాడుతూ పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ, పిఎంఈజీపి పథకాల కింద రుణాలను 14 రోజులలో మంజూరుఅయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని గ్రామీణ బ్యాంకుల పరిధిలో ప్రతినెల ఒక ఆర్థిక అక్షరాస్యత శిబిరాన్ని ఏర్పాటు చేయాలన్నారువిద్యా రుణాలు 30% మంజూరు చేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇండియన్ బ్యాంక్ ప్రాంతీయ మేనేజర్ ఎం రాజేష్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, డిఐసి జిఎం వెంకటరావు, మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జే జ్యోతి, టిడ్కో పివో చిన్నోడు, బీసీ కార్పొరేషన్ ఈడీ రాజేంద్ర బాబు, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి తదితర జిల్లా అధికారులు, వివిధ బ్యాంక్స్ మేనేజర్లు పాల్గొన్నారు.

## అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా

ప్రజాభూమి నందిగామ:






నందిగామ కి మునేరు సౌకర్యం ఉన్న ఏళ్ల తరబడి నీటి సమస్య తీరని లోటుగానే మిగిలిపోతుంది పాలకులు మారిన ఎప్పటికి అప్పుడు నాయకులు పబ్బం గడుపుకుంటూ ప్రజలని మోసం చేస్తున్నారని త్రాగునీరుని అందించలేక కేవలం హామీలు ఇస్తున్నారని నందిగామ పట్టణ ప్రజలు నుండి విమర్శలు వినబడుతున్నాయి. ఈ క్రమంలో ఎండాకాలం వస్తే నీటికి కటకట... నేలపాలు అవుతున్న త్రాగునీరు.. నందిగామ నుండి గుడిమెట్ల వైపు వెళ్లే దారిలో వాటర్ పైప్ లైన్ లీకేజీ అయి త్రాగునీరు వరదలై పారుతు వృధా...వారం రోజులు పైగా అవుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు సిబ్బంది. వాహనదారులకు ఇబ్బందికరంగా మారిన గుడిమెట్ల రోడ్డు... నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపల్ అధికారులు సిబ్బంది. నందిగామ మున్సిపల్ పరిధిలో త్రాగునీరు లేక నందిగామ పట్టణ ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని తెలిసి కూడా ఇంత నిర్లక్ష్యమా అని నందిగామ మున్సిపల్ పరిధిలోని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. నందిగామ పట్టణ 20 వార్డుల ప్రజలకు వారానికి ఒకసారి త్రాగునీటిని ఇస్తున్నారు.కనీసం త్రాగు నీటిని రోజు విడిచి రోజు ఇవ్వాలని నందిగామ పట్టణ ప్రజలు కోరుతున్నారు. దీనికి కారణం సిబ్బందిపై అధికారుల పర్యవేక్షణ కొరబడింది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి త్రాగునిరు వృధా కాకుండా, నందిగామ పట్టణ ప్రజలకు నీటి కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని నందిగామ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## లక్ష్యాన్ని అధిగమించిన సింహాద్రిపురం మార్కెట్ కమిటి

### నాలుగేళ్ళలో తొలిసారి లక్ష్య సాధన

ప్రజాభూమి, పులివెందుల టౌన్

పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇంచార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ రెడ్డి (బి.టెక్ రవి) సూచనలతో సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమిం చినట్లు మార్కెట్ కమిటి చైర్మన్ బండి రామసూరా రెడ్డి తెలిపారు. సింహాద్రిపురం లోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటికి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్ రుసుము రూ.24.00 లక్షలు లక్ష్యంగా ఉన్నతాధికారులు నిర్ణయిం చినట్లు తెలిపారు. మార్కెట్ రుసుముమంగళవారం నాటికి రూ.24.15లక్షలు సాధించినట్లు తెలిపారు. సింహాద్రిపురం వ్యవసాయ మార్కెట్ కమిటి ఏర్పడి ఇప్పటికి నాలుగేళ్ళు అయిందని, కూటమి ప్రభుత్వ హయాంలోనే మొదటి సారి లక్ష్యాన్ని సాధించినట్లు చైర్మన్ బండి రామ సూరా రెడ్డి తెలిపారు. లక్ష్య సాధనకు కృషి చేసిన ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వి. శ్రీధర్ రెడ్డి, పర్యవేక్షకులు సి. హర్ష వర్ధన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

# చంద్రబాబు, పవన్లకు రెండున్నర సంవత్సరాలు చొప్పున ముఖ్యమంత్రి పదవి?

- జనవరి నెల 2027 లో సీఎంగా పవన్ ప్రమాణస్వీకారం!
- డిప్యూటీ సీఎంగా నారా లోకేష్?
- మంత్రివర్గంలోను కీలక మార్పులు
- జైల్లోనే ఒప్పందాలు జరిగాయని ప్రచారం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ప్రస్తుత ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ప్రధాని, లేక గవర్నర్గా, లేక ఉప రాష్ట్ర పతి గా వెళతారని అప్పుడు సీఎం పదవి ఎవర్కిస్తారనే దానిపై మళ్లీ చర్చకు తెరలేసింది. ఇటీవల కాలంలో బీహార్ సీఎం నితీష్ కుమార్ను కేంద్రానికి పంపడంతో ఆయన కుమారుడుకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిన విషయం తెలిసిందే. అప్పటినుంచి కూడా ఏపీ సీఎం పదవిపై కూడా ఏపీలో ఎక్కడ చూసినా ఇదే చర్చిన్నేయాసం గా మారింది.ఇదే విధంగా ఏపీ లోను రాజకీయ మార్పులు జరుగుతాయి అని ప్రచారం జోరుగా సాగితోంది.

**చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు ఒప్పందాలు ఇవే నట అంటూ ప్రచారం:**

చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పుడు ఆయనను వైఎస్ఆర్సిపి పార్టీ ఒక అవినీతి కేసు ఆరోపణలు పై జైలుకు పంపిన విషయం తెలిసిందే. అయితే అప్పుడు చంద్రబాబు నాయుడును ఆయన తనయుడు లోకేష్ తో సహా ఎవరు బయటకు తీసుకురాలేని పరిస్థితి నెలకొంది. అదే సమయంలో డేరింగ్ అండ్ డాషింగ్ ప్రదర్శించి చంద్రబాబుకు భరోసా ఇచ్చి నేనున్నా అని చెప్పి చంద్రబాబు ను జైలు నుంచి విడిపించడానికి కారకులైన విషయం తెలిసిందే. ఆ సమయంలో తాను రెండున్నర సంవత్సరాలు సీఎం పదవి చేసి సెంట్రల్ కు వెళ్ళిపోతానని అనంతరం మిగిలిన రెండున్నర సంవత్సరాలు మీరే సీఎం గా ఉంటారని చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు హామీ ఇచ్చినట్లు మళ్ళీ ఇప్పుడు ప్రచారం జరుగుతుంది.ఇది వారిద్దరి మధ్యే కుదిరిన రహస్య ఒప్పంద మని మరి కొందరు వ్యాఖ్యానించడం గమనార్హం.

**2027 జనవరిలోనే ప్రమాణ స్వీకారం**

చంద్రబాబు నాయుడుకు, పవన్ కళ్యాణ్ కు మధ్య జైలు లో కుదిరిన ఒప్పందం మేరకు రెండున్నర సంవత్సరాలు సీఎంగా డిసెంబర్,2026 నాటికి పూర్తవుతుందని, జనవరి 2027 కొత్త సంవత్సరంలో పవన్ కళ్యాణ్ సీఎంగా పదవి బాధ్యతలు



చేపడతారని, 2029 ఎన్నికలు వచ్చేవరకు ఆయనే సీఎంగా ఉంటారని జోరుగా మళ్ళీ ప్రచారం కు తెర లేచింది.

**డిప్యూటీ సీఎంగా నారా లోకేష్:**

చంద్రబాబు నాయుడు కేంద్రానికి వెళ్ళిన తర్వాత పవన్ కళ్యాణ్ కు సీఎం బాధ్యతలు అప్పగించిన అనంతరం ఆ మరు క్షణమే డిప్యూటీ సీఎం బాధ్యతలు నారా లోకేష్ కు అప్పగిస్తారని ప్రచారం సాగుతోంది. ఈ మార్పులు వెనుక కేంద్ర అది ష్టానం హస్తంకూడా ఉందని పలువురు అంటున్నారు.

**మంత్రివర్గంలో నూ కీలక మార్పులు**

ఏపీ సీఎంగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టినప్పుడు మంత్రివర్గంలో కూడా కీలక మార్పులు ఉంటాయని పలువురు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. క్యాబినెట్ మంత్రులు కొందరిని మార్పులు చేర్పులు జరుగుతాయని తెలుస్తోంది. మార్పులు చేర్పులు భాగం గా జనసేన ఎమ్మెల్యేలకు కూడా కీలక మంత్రి పదవులు లభించే అవకాశాలు ఉన్నాయని మరొక ప్రచారం నడుస్తోంది. ఏది ఏమైనప్పటికీ సీఎం పదవి ఏపీలో అతిపెద్ద సమాజక వర్గం కాపు సామాజిక వర్గం అయినందున సీఎం పదవి పవన్ కళ్యాణ్కు ఇవ్వడం సమంజసం అని ఇటు కాపు సామాజిక వర్గం నేతలు అలాగే ప్రతిపక్ష వైసిపి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కూడా డిమాండ్ చేయడం గమనార్హం. అయితే ఈ మార్పులు ఎంతవరకు జరుగుతాయనేది వేచి చూడాల్సిందే మరి.

# కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు మేలు

- పంచ సూత్రాలతో వ్యవసాయం పండగ.
- పలివెల శేరిపాలెంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, పంచ సూత్రాలతో వ్యవసాయం పండగలా మారుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం పలివెల సేరిపాలెంలో జరిగిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతన్నా మీకోసం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్



అయ్యిందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలను మూడు దఫాలుగా రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలియజేశారు. రైతన్న మీకోసం కార్యక్రమం లో పంచ సూత్రాలతో రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. నీటి భద్రత కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పోలవరం వెలిగొండ తదితర ప్రాజెక్టులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అగ్రిటెక్ లో భాగంగా ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు మొదలైనవి సబ్సిడీపై అందిస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులు ఆ అవగాహన పెంచుకోవాలన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, వ్యవసాయధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో రైతులను నిలువునా మోసం చేశారన్నారు. ఏడాదికి రూ.7500 మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లుగా రూ.20 వేలను పీఎం కిసాన్ పథకంతో కలిపి రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరణ నగదు రైతులకు జమ కావడానికి ఆరు నెలల వరకు సమయం పట్టేది అన్నారు. ఇప్పుడు ధాన్యం అమ్మిన వెంటనే 24 గంటల్లో రైతులు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. ఈ విధంగా అన్నదాతల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం ముంపు రైతులను కూడా ఆదుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం

మండలంలోని పోలవరం ప్రాజెక్టు వల్ల నిర్వాసిత ముంపు రైతులను కూడా అన్నదాత సుఖీభవ వర్తింప చేసి ఆదుకోవలని, చిన్న మట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటం జయరాజు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఒక ప్రకటనలో చిన్న మట్టపల్లి పంచాయతీ నుండి సర్పంచ్ పిట్ట రామారావు ఎస్టీ సెల్ అధ్యక్షుడు కోటం జయరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు వల్ల సర్వం కోల్పోతున్న బాధితుల రైతులకి అన్నదాత సుఖీభవ డబ్బులు వెయ్యకపోవటం చాలా బాధాకరం, ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న కూటమి ప్రభుత్వం ఇప్పుడు రైతులను ఆదుకోవడం విష్లమవుతుంది ఎందుకంటే పోలవరం ప్రాజెక్టు వల్ల నష్టపోతున్న రైతులకి పీఎం కిషోర్ డబ్బులు మాత్రమే పడుతున్నాయి, అన్నదాత సుఖీభవ డబ్బులు కూడా పడితే బాగుండేది అని అన్నారు. ఈ కార్యక్రమం లో రైతు విధాగ అధ్యక్షుడు గూటాల ముత్యా లరావు, పిసా కమిటీ సభ్యులు సోశీడి రామా రావు, పిట్ట టింకు, కర్ణాకర్ పాయం సత్యనా రాయణ, రైతు సోదరులు వడనపు ఆశీజరావు, ఉయక లక్ష్మరావు, కోటిపల్లి దుర్గారావు, సోశీడి రాముడు, కోటశీ సురేసు, ముత్యాల వేశీకన్న, కుంజా రాజులు, కన్నయ తదితరులు పాల్గొన్నారు.

## చింతలూరు నూకాలమ్మ జాతర మహోత్సవం ఘనంగా ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరులోని శ్రీ నూకాంబికా అమ్మవారి జాతర మహోత్సవాలు నేడు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. నెల రోజుల పాటు కొనసాగే ఈ ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య జరుగుతున్నాయి. చంటి పిల్లల రక్షక దేవతగా ప్రసిద్ధి చెందిన నూకాలమ్మను దర్శించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులతో తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం ఈ జాతర ప్రత్యేకతగా నిలుస్తోంది. జాతరలో భాగంగా 18న తీర్థ మహోత్సవం, 19న ఉగాది ఉత్సవాలు కన్నులపండువగా



నిర్వహించనున్నారు. వారపోతలు, తుళ్ళ బిళ్ళ, గండ దీపం వంటి ప్రత్యేక మొక్కుబడులు భక్తులు నిర్వర్తిస్తున్నారు. రెండున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ ఆలయం పిఠాపురం మహారాజు సహకారంతో నిర్మితమైందని చరిత్ర చెబుతోంది. సంప్రదాయాల నడుమ బుట్ట గరగ, మోదుగు పూల సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఉత్సవాల నిర్వహణకు ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు, అధికార యంత్రాంగం సమన్వయంతో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఈ ఏడాది నిర్వహించిన వేలంపాటల ద్వారా సుమారు రూ.70 లక్షల ఆదాయం లభించింది. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయగా, అధిక ధరలు వసూలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జాతర్లకే జాతరగా పేరొందిన చింతలూరు నూకాలమ్మ ఉత్సవాలు భక్తుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి.

## ప్రభుత్వ నిరంకుశ పాలనపై తీవ్రంగా ఖండించిన డాక్టర్ పినిపే శ్రీకాంత్

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

తిరుపతిలో వైఎస్సార్సీపీ మహిళా నేతలపై జరిగిన అమానుష దాడిని మరియు అక్రమ కేసులను ఖండిస్తూ అమలాపురంలో భారీ నిరసన. తిరుపతి గ్రాండ్ రిడ్జ్ హోటల్ వద్ద టీటీడీ చైర్మన్ బి.ఆర్. నాయుడు రాజీనామా డిమాండ్తో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మా పార్టీ మహిళా నేతలపై జరిగిన దాడి అత్యంత హేయమైనది.దాడికి గురైన బాధితులపైనే తిరిగి తప్పుడు కేసులు పెట్టడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి,



కక్షసాధింపు రాజకీయాలకు పరాకాష్ట నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ, మహిళా నేతలపై భౌతిక దాడులకు దిగడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని
"తప్పు చేసిన వారిని వదిలేసి, బాధితులపైనే కేసులు పెట్టడం ఏ రకమైన న్యాయం? ప్రభుత్వ అండతో సాగుతున్న ఇటువంటి అరాచకాలను వైఎస్సార్సీపీ చూస్తూ ఊరుకోదు. బాధితులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని డాక్టర్ పినిపే శ్రీకాంత్, అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ తెలిపారు,

## ఏలూరు ఆర్ఆర్ పేటలో యుఎస్ పిజ్జా, రెస్టారెంట్ లో ఆహార భద్రత అధికారులతో తనిఖీలు.




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు ఆర్.ఆర్ పేటలోని యూ.ఎస్ పిజ్జా కో రెస్టారెంట్పై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల నేపథ్యంలో తనిఖీలను చిత్రీకరించేందుకు వెళ్లిన జర్నలిస్టులను అడ్డుకునే ప్రయత్నం చేయడం ఇప్పుడు నగరం మొత్తం చర్చనీయాంశంగా మారింది, మాజీ కార్పొరేటర్ జర్నలిస్టులతో వాగ్వాదానికి దిగటంతో అక్కడ మరింత వివాదానికి దారి తీస్తుంది.ఇదే సమయంలో రెస్టారెంట్ షట్టర్లు మూసివేసి లోపలే ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించడం పలు అనుమానాలకు తావిస్తోంది. మేము లోపలి తనిఖీలు చేస్తుంటే ఎవరిని లోపలికి రానివ్వకుండా వాళ్లే షట్టర్లు మూసేసి ఉంచారని తర్వాత విషయం మాకు తెలిసిందని ఫుడ్ సేఫ్టీ అధికారులు చెబుతున్నారు. వీడియో చిత్రీకరించేందుకు ఎందుకు అనుమతించలేదు? మీడియాను ఎందుకు అడ్డుకున్నారు? అయితే అక్కడ ఇంకేమైనా అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నారా అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.? స్పెషల్ ఆపరేషన్స్ జరిగినప్పుడు పర్మిషన్ తీసుకోలేదని అంటే సరేగాని,, అధికారులు తనిఖీలు చేస్తున్నప్పుడు కూడా వీళ్లు షట్టర్లేసేసి ఎవరిని లోపలికి రానీయకుండా జులుం ప్రదర్శిస్తుంటే ...... దీని వెనక అర్థం పరమార్థం ఏమిటనేది తెలియాల్సింది. అక్కడే ఉన్న మరొక వ్యక్తి అతని కాసేపు నేను సెక్యూరిటీ ఆఫీసర్ అని కాసేపు సూపర్వైజర్ను అని హడావిడి చేయడమే కాకుండా నలుగురు యువకుల్ని అక్కడికి తీసుకుని వచ్చి దాదాగిరీ చేసేందుకు ప్రయత్నం కూడా చేశాడు.. ఏలూరు నగరంలో ప్రశ్నించే గొంతుకుని నొక్కేద్దామని చూస్తున్నారా?? ప్రశ్నలే లేకుండా మూగబోవాలని అనుకుంటున్నారా? అనేది ప్రశ్నగా మారింది.

## మండల పరిషత్ కార్యాలయంలో వార్డు సభ్యులకు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎల్ఎస్డిజిఎస్) స్థానికీకరణపై వార్డు సభ్యులకు శిక్షణా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ వెంకట రామన్ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, స్థానిక పాలన వ్యవస్థ బలోపేతానికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అత్యంత కీలకమని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ఈ లక్ష్యాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. శిక్షణలో భాగంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ (ఎల్ఎస్డిజిఎస్) ద్వారా గ్రామ స్థాయిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ఎలా అమలు చేయాలనే అంశంపై వివరణ ఇచ్చారు. అలాగే గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో చేర్చవలసిన 9 ప్రధాన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించి, స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తే సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించవచ్చని ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ఎంపిడిఓలు పి.వి.ఆర్.కె. రాజు, కె. రమేష్ బాబు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామ స్వరూప్, శిక్షణ టి.ఓ.టి.లు యు. చంద్రశేఖర్, కె. యశ్వంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణ పొందారు.

## ఎంపీ పుట్టా మహేష్ ను వెంటనే బర్తరఫ్ చేయాలి

-వైసీపీ నేత కుంచే రమణారావు

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



అమలాపురం టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ డ్రగ్స్ పార్టీలో అడ్డంగా దొరికిపోయిన ఘటనపై వైఎస్సార్ సీపీ నాయకులు కుంచే రమణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏలూరు లోక్ సభ సభ్యుడు మహేష్ యాదవ్ ఇతర మాజీ ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలతో కలిసి రేవ్ పార్టీలో డ్రగ్స్ సేవిస్తూ పోలీసులకు చిక్కడం రాష్ట్రానికే అవమానకరమని అన్నారు. బయట డ్రగ్స్ నిర్మూలన గురించి ఉపన్యాసాలు ఇచ్చే చంద్ర బాబు, లోపల ఇలాంటి డ్రగ్స్ బానిసలను చట్టసభల్లో కూర్చోబెట్టారని ధ్వజమెత్తారు. పట్టుబడిన తర్వాత పోలీసుల ఈగిల్ టీం పైనే కాల్పులు జరపడం గూండా రాజ్యానికి నిదర్శమని అన్నారు. ఇంత దారుణంగా అధికార పార్టీ ఎంపీ ఇలా డ్రగ్స్ సేవిస్తూ పట్టుబడినా ఇంకా టీడీపీ స్పందించక పోవడం దారుణమన్నారు. ఆయనతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని ప్రశ్నించారు. డ్రగ్స్ నిర్మూలించాలని బయట ప్రచారాలు చేస్తూ లోపల మాత్రం అవే డ్రగ్స్ తీసుకుంటుండడం సిగ్గు చేటు అనిపించడం లేదా అని రమణారావు నిలదీశారు.

# రాజకీయాల్లో పదవీ విరమణ ఉండదు

- ప్రజల్లో ఉంటేనే మానసిక ప్రశాంతత:
- మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు పురపాలక సంఘం 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంప్ ఆవిష్కరణ
- పదవీకాలం ముగిసిన మున్సిపల్ పాలకవర్గానికి అభినందనలు
- వివిధ సంఘాలకు కమ్యూనిటీ హాళ్ల స్థలాల పట్టాల పంపిణీ
- వేసవి దృష్ట్యా ఆర్టీసీ డిపో వద్ద చలివేంద్రం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-నిడదవోలు

నిడదవోలు పట్టణ మున్సిపల్ కౌన్సిల్ హాలులో నేడు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. నిడదవోలు పురపాలక సంఘం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని, కేంద్ర పోస్టల్ శాఖ రూపొందించిన ప్రత్యేక పోస్టల్ కవర్, స్టాంపును మంత్రి కందుల దుర్గేష్ ఆవిష్కరించారు.

**పదవీ విరమణ కాదు.. కేవలం విరామం మాత్రమే:మంత్రి కందుల దుర్గేష్**

నేటితో నిడదవోలు మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ఉద్యోగులకు రిటైర్మెంట్ ఉంటుంది కానీ రాజకీయ నాయకులకు ఉండదు. ఇది పదవీ విరమణ కాదు, కేవలం ఒక చిన్న విరామం మాత్రమే" అని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా పట్టణాభివృద్ధికి కృషి చేసిన మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణను, వైస్ ఛైర్మన్లను మరియు అన్ని పార్టీల కౌన్సిలర్లను ఆయన అభినందించారు.ప్రజల్లో నిత్యం ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, కౌన్సిలర్లు తమ పదవీకాలం ముగిసినా ప్రజల్లోనే ఉండి సేవ



చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో పదవుల్లో ఉండటం, కోల్పోవడం సాధారణ అంశం అన్నారు. భవిష్యత్ జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వదిస్తూ శుభాభినందనలు తెలిపారు.

**అభివృద్ధికి చిరునామాగా నిడదవోలు:మంత్రి కందుల దుర్గేష్**

గడిచిన 20 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వ సహకారంతో సుమారు 140 కోట్ల రూపాయల నిధులతో నిడదవోలును అభివృద్ధి పథంలో నడిపించామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గడిచిన రెండేళ్లలో పలువురు అధికార పార్టీలోకి రావడం వల్ల ఈ మున్సిపాలిటీ జనసేన వశం అయిందని, కూటమిలో జనసేన భాగస్వామ్యంకావడం వల్ల తాను మంత్రిగా ఉండటం వల్ల అభివృద్ధి వేగవంతం చేశామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ టీంను భవిష్యత్ లో ఇలాగే నడిపించాలని సూచించారు. నిడదవోలు పట్టణాన్ని అన్ని రంగాల్లో సర్వతోముఖంగా అభివృద్ధి చేయడానికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సమస్యలేమైనా ఉంటే తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ సహకారంతో నిధులు వెల్లువలా తెచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేశానన్నారు. నిడదవోలుకు స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ హోదా సాధించామన్నారు. రాబోయే రోజుల్లో వారి సహకారంతో మరిన్ని నిధులు రాబట్టి, పట్టణాన్ని సర్వతోముఖాభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.



**పట్టాల పంపిణీ**

అనంతరం పురపాలక కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. నాయి బ్రాహ్మణ సంఘం, పండ్లు మరియు పూల వర్తకుల సంఘం, పట్టణ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, జ్యోతిర్మయి దివ్యాంగుల సంక్షేమ సంఘాల వారికి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల పట్టాలను మంత్రి దుర్గేష్ పంపిణీ చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిడదవోలు పట్టణం 10వ వార్డులో రజకుల కమ్యూనిటీ హాల్ మరమ్మతుల నిమిత్తం రూ.10 లక్షల నిధులు కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కందుల దుర్గేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రజాసేవలో చలివేంద్రం ప్రారంభం**

పెరుగుతున్న ఎండల దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. స్వయంగా ప్రజలకు మజ్జిగ, చల్లని తాగునీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, కౌన్సిలర్లు, అధికారులు, వివిధ పార్టీల నేతలు, కూటమి నాయకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

జనరల్ 14

బుధవారం 18, మార్చి 2026


సబ్బేవారిపేట హనుమాన్ నగర్‌లో

## 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

పాలకొల్లు మండలం పాలకొల్లు రూరల్ గ్రామ పంచాయితీ సబ్బేవారి పేట హనుమాన్ నగర్ ప్రాంతంలో 100 కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను కూటమి నాయకులు కలిసి ప్రారంభించారు. ఆ ప్రాంతంలో వోల్టేజీ సమస్య ఎక్కువగా ఉందని నిత్యం విద్యుత్ బాధలు అనుభవిస్తున్నామని మంత్రి రామానాయుడు ను కలిసి ఆవేదన వ్యక్తం చేయగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కొత్త ట్రాన్స్ఫార్మర్ తో ఆ ప్రాంతవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ మంత్రి రామానాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ మోహన్, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉన్నమట్ల కపర్ది, విద్యుత్ శాఖ ఐజు మధుకుమార్ ఏ డి ఈ సి హెచ్ రామకృష్ణ, ఏఈ ఎల్ శ్రీనివాసరావు, నాయకులు పాముల రజనీ కుమార్, దొడ్డ శ్రీనివాస్ రావు (ఏడుకొండలు,) సాధనల దుర్గ బాబు, అంబటి శేష గిరి,కొండేటి సూర్యనారాయణ, దిండి లక్ష్మణ రావు, అందే కోటి వీర భద్ర రావు, కౌరు సందీప్ కుమార్,నిల్ల వీర భద్ర రావు,బోడపాటి కాశీ విశ్వనాధం తదితర నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌పై కఠిన చర్యలు

–ప్రత్యేక బృందాల ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండల వ్యాప్తంగా అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని మండల తహసిల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలో వీఆర్వోల బాధ్యతగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశామని పేర్కొన్నా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా చెరువులు, గట్లు లేదా ఇతర ప్రదేశాల నుంచి గ్రావెల్, మట్టి వంటి వనరులను అక్రమంగా తరలిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అప్రమత్తంగా ఉండి అధికారులకు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా, రెవెన్యూ సిబ్బంది తరచూ తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ మైనింగ్‌పై నిఘా పెంచుతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.

## జూదాలపై పోలీసుల ఉక్కుపాదం – ముగ్గురు అదుపులో

ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

జూదాలపై ఉక్కుపాదం మోపి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, జూదాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై శుభ శేఖర్ హెచ్చరించారు. మంగళవారం ఆగిరిపల్లి గ్రామ శివారులో నిర్వహిస్తున్న జూదాలపై పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 4,800 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఎల్ఎస్‌డీజీఎస్‌పై అవగాహన – అభివృద్ధి దిశగా ముందడుగు



ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎల్ఎస్‌డీజీఎస్‌పై మంగళవారం ఒకరోజు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని వార్డు సభ్యులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం అనుసరించాల్సిన విధానాలపై అధికారులు విపులంగా వివరించారు. పంచాయతీల పురోగతిని సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికలు మరియు అమలు విధానాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, ఎంపీడీవో అబ్దుల్ సలాం మాట్లాడుతూ స్థానిక స్థాయిలో సమర్థవంతమైన పాలన ద్వారా అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవచ్చని తెలిపారు. కార్యక్రమాన్ని అధికారులు సమర్థవంతంగా నిర్వహించి జయప్రదం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై సమగ్ర తనిఖీ

– మెరుగైన వైద్య సేవలకు చర్యలు తీసుకోండి -- డాక్టర్ పద్మావతి




ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పద్మావతి మంగళవారం సందర్శించి వివిధ అంశాలను పరిశీలించారు. హాజరు నమోదు పుస్తకాన్ని పరిశీలించడంతో పాటు బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ, ఎలక్ట్రానిక్ ఆరోగ్య నమోదు విధానం అమలు పరిస్థితిని తనిఖీ చేశారు. అదేవిధంగా గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ టీకాల కార్యక్రమం, ప్రసవాల నిర్వహణ విధానం, అత్యవసర చికిత్స గది సదుపాయాలు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రతపై సమగ్రంగా తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. మందుల లభ్యత, రోగుల రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సమయానుకూలంగా మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని సిబ్బందిని హెచ్చరించారు.

ములగలంపల్లి గ్రామంలో రంజాన్ మాసం పురస్కరించుకొని స్థానిక మసీదులో నిర్వహించిన

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

మసీదుకు చేరుకున్న ఎమ్మెల్యేకు ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు హృదయపూర్వకంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, పరస్పర స్నేహభావాన్ని మరింత బలోపేతం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, రంజాన్ మాసం శాంతి, సహనం, పరస్పర గౌరవానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి పండుగల



ను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి ప్రతీక అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ సర్పంచ్ సరియం రాజు, సరియం ముత్యాలరావు, కొప్పుల శ్రీకాంత్, కోలా మధు,పాలోజి పండు,నారగాని నరేంద్ర, జిలుగుల శివ, సొంటి రామకృష్ణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ చాప రవి,టీడీపీ సీనియర్ నాయకులు ఉండవల్లి సోమసుందరం, బాజీ, మరీదు పండు, ఆకి రెడ్డి ప్రసాద్, తమ్మన సాంబశివరావు, గూడెల్లి లక్ష్మీనారాయణ,ఊడా కొండయ్య, మిడత నాగరాజు, తదితర కూటమి నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి–పెదవేగి

రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మంగళవారం ఉదయం పెదవేగి మండలం వేగివాడ గ్రామంలో పర్యటించి గ్రామంలోని రైతుల ఇంటి వద్దకు వెళ్లి రైతన్నల అభివృద్ధి సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నా పలు సంక్షేమ పథకాలను వివరించారు.ఎన్నికల హామీల్లో భాగంగా రైతన్నలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ.20వేల రూపాయల పెట్టుబడి సాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు.వ్యవసాయాన్ని లాభసాటీగా మార్చడం కోసం కూటమీ ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాలను పాటించాలని, అదేవిధంగా సాంకేతికతను అందిపుచ్చుకొవాలని, కూటమి ప్రభుత్వం రైతన్నల సంక్షేమానికి అన్ని విధాల అండగా నిలుస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్యకర్తల పట్టుదల కృషితోనే పార్టీ అభివృద్ధి

### కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వీరబాబు.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

కార్యకర్తల కృషి పట్టుదల ఐక్యత ద్వారానే పార్టీ అభివృద్ధికి దోహదం పడుతోందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు అభిప్రాయపడ్డారు.ఈమేరకు మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కార్యక్రమానికి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 28 మండలాల్లో ప్రతిష్టాత్మకంగా జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ ఆధ్వర్యంలో శరవేగంతో ఉత్సాహంగా జరుగుతున్న ప్రశిక్షణ కార్యక్రమాలకు గాను ఆయా మండలాలలో పుస్తకాలు, టాగ్స్, జెండాలు, కండువాలు, పార్టీకి చెందిన తదితర మెటీరియల్ మండల అధ్యక్షులకు అందజేశారు. జిల్లా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ,ప్రశిక్షణ జిల్లా కన్వీనర్, సలాది వీరబబు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలో బిజెపి పార్టీ రోజురోజుకు పురోగతిలో



ముదంజలో ఉంటూ దేశ ప్రజలు మనలను పొందుతున్నారు అన్నారు. ఇందుకు పార్టీ కార్యకర్తలు పార్టీ కోసం నిరంతరం చేస్తున్న కృషి పట్టుదలే కారణమని వీరబాబు పేర్కొన్నారు.

## ఈనెల 22న ఆర్యావటంలో శరీరం సౌష్టవ పోటీలు

### ప్రథమ 40వేలు ద్వితీయ 20 వేలు రూపాయలు నగదు బహుమతులు.

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

ఈనెల 22 న జోనల్ స్థాయిలో 9 జిల్లాలు పాల్గొనేలా శరీర సౌష్టవ పోటీలుజరిగనున్నాయి. ఇండియన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ అనుబంధ సంస్థ అయిన ది ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ మరియు గోల్డెన్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, కాజులూరు మండలం ఆర్యావటంలో చందాల ఆదినారాయణ ట్రస్ట్ , దక్ష జిమ్ , సాలిడ్ ఫిట్నెస్ కాకినాడ వారి సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈమేరకు బహుమతులను మీడియా మిత్రుల సమక్షంలో చందాల ఆదినారాయణ , గ్రామ పెద్దలు, కాకినాడ జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులు సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చందాల ఆదినారాయణ , తాడి మచారెడ్డి (రామా రెడ్డి), రిటైర్డ్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సనపల ధనరాజు , ఆర్యావటం సొసైటీ అధ్యక్షులు కోట తబ్బాయి , కూటమి పార్టీకు చెందిన నాయకులు , గ్రామ పెద్దలు , జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సెక్రటరీ అధికారి మొహిద్దీన్ , రాయపల్లి శ్రీనివాస్ తదితరులు విచ్చేసారు. ఈ పోటీలు 10 విభాగాల్లో నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ప్రతి విభాగం లో మొదటి మూడు స్థానాలకు 3వెలం, 2వేలు , వెయ్యి రూపాయ నగదు తోపాటు ట్రోఫీలను విజేతలకు బహుమతులుగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు.



అలాగే ఈ విభాగాల్లో మొదటి స్థానం లో నిలిచిన క్రీడాకారులకి చాంపియన్ ఆఫ్ చాంపియన్ రౌండ్ జరుగుతుందని అందులో మొదటి బహుమతిగా 40వేలు నగదు మరియు ట్రోఫీ, రెండవ స్థానానికి 20వేలు నగదు మరియు ట్రోఫీ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పోటీలకి న్యాయ నిర్ణేతలగా ఆంధ్ర బాడీ బిల్డర్స్ అసోసియేషన్ జడ్జి కమిటీ మరియు డిస్పినరీ కమిటీ చైర్మన్ గల్లా శ్రీమివాస్ ,ట్రెజరర్ జగన్ సెక్రటరీ వాడపల్లి శ్రీనివాస్‌లు వ్యవహరిస్తారు. అలాగే అఫీషియల్స్ గా అజయ్ రెడ్డి ,ప్రకాష్ , వెంకటేశ్వరావు , పోలయ్య లు వ్యవహరించగా ఈపోటిలపట్ల ఆసక్తి గల క్రీడా కారులందరు పాల్గొనాలని కొరారు.

## పదవిలో ప్రజలకు చేసిన సేవలతోనే గుర్తింపు

- మంత్రి సుభాష్ తండ్రి సత్యం.
- మున్సిపాలిటీ కౌన్సిల్‌కు ఘన వీడ్కోలు.
- సేవలు తృప్తి నిచ్చాయి ఛైర్పర్సన్ శ్రీదేవి.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలకు, సమాజానికి చేసిన మంచి పనులే శాశ్వతంగా గుర్తింపు నిస్థాయని మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. రామచంద్రపురం మున్సిపాలిటీ కౌన్సిల్ పదవీకాలం మంగళవారంతో ముగిసిన నేపథ్యంలో చివరి అత్యవసర సర్వసభ్య సమావేశం చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గత ఐదేళ్ల అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించడంతో పాటు, పట్టణ ప్రగతిలో కౌన్సిల్ చేసిన గత స్మృతులు,సేవలను గుర్తుచేసుకున్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక సత్కార కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు పాల్గొని



కౌన్సిల్ సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ తనని కౌన్సిలర్ గా ఎన్నుకుని అవకాశం ఇచ్చిన 22వ వార్డు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని మున్సిపల్ అభివృద్ధిలో గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో వైసీపీ ,కూటమీ రెండు ప్రభుత్వాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు తోపాటు కౌన్సిలర్లు సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేశానని గడచిన కాలంలో తనకు ఈ పదవి ఎంతగానో తృప్తినిచ్చిందని ఆమె పేర్కొన్నారు . అలాగే సత్యం మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఐదేళ్లపాటు కృషి చేసిన చైర్ పర్సన్, ప్రతి కౌన్సిలర్ అభినందనీయులు అని పేర్కొన్నారు. ఎంతకాలం పదవిలో ఉన్నామన్నది ముఖ్యం కాదని, ప్రజల మనసులో సుస్థిరమైన స్థానం సంపాదించుకోవడమే ప్రజాప్రతినిధులకు ఆత్మసంతృప్తి, గౌరవం అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ నాయకత్వంలో మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పట్టణానికి కొత్త దిశను చూపారని ఆయన కొనియాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని ప్రశంసలు కురిపించారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి సుభాస్ పార్టీలకు అతీతంగా అభివృద్ధి,సంక్షేమం చేస్తూ ముందుకు వెళుతున్నారన్నారు. విజయవంతంగా పదవీకాలం ముగించుకున్న ప్రజాప్రతినిధులందరికీ శుభాకాంక్షలు, ఘన వీడ్కోలు పలికారు. అనంతరం సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవితో పాటు వార్డుల కౌన్సిలర్లను జ్ఞాపికలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్. రాజు, మున్సిపల్ సిబ్బంది కూడా పదవీకాలం ముగిసిన ప్రజా ప్రతినిధులను ఘనంగా సత్కరించి వారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సేవతో ద్వారానే జీవితం సార్థకం.

### అలయిన్స్ సేవలను విస్తరించాలి: డా. చప్పిడి

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం.

సామాజిక సేవలో మనం చేసిన సేవల ద్వారానే తృప్తితోపాటు సార్థకత లభిస్తుందని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక నాగమల్లి తోట జంక్షన్ ఐ.ఎం.ఏ హాల్ నందు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 కన్వెన్షన్ ను జిల్లా గవర్నర్ అలై వెంకే గోవిందరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ వీల్ కమిటీ మెంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ అలై డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ సేవతోనే జీవితం సార్థకం అవుతుందని మానవ జన్మ కు ఏదో ఒక సేవ కార్యక్రమాలు చేసి పరులకు సహాయపడాలని అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ లో డిస్ట్రిక్ట్ 106 కి ప్రత్యేక గుర్తింపు ఉంది అని జిల్లాలో ప్రతి క్లబ్ ఎన్నో మంచి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నాయి అని ఈ సంవత్సరం మొత్తం గవర్నర్ గోవిందరాజు ఆధ్వర్యంలో ప్రతి క్లబ్ కూడా మంచి మంచి సేవ కార్యక్రమాలు అంతర్జాతీయ సదస్సులో గోవిందరాజుకి నూరు శాతం జిల్లా గవర్నర్ అవార్డు రావడం జరిగింది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాబోయే మూడు సంవత్సరాలకు గవర్నర్ల ఎన్నిక జరిగింది ఈ ఎన్నికల అధికారిగా డాక్టర్ చప్పిడి బాధ్యతలు చేపట్టి ఈ సంవత్సరం గవర్నర్ గా కె వి వి సత్యనారాయణ, అలాగే వైస్ గవర్నర్ వన్ గా మాధవరావు, వైస్ గవర్నర్ టూ గా వాణిశ్రీని ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం గత సంవత్సరం సేవా కార్యక్రమాలు చేసి నా



ఉత్తమ క్లబ్బులకు, క్లబ్ సభ్యులకు అవార్డుల ప్రధానం చేయడం జరిగింది. అనంతరం గవర్నర్ పెంకె గోవిందరాజు మాట్లాడుతూ తన పదవికి వన్నె తెచ్చేలా సేవా కార్యక్రమాలు చేసి సహాయ సహకారాలు అందించిన ప్రతి క్లబ్బులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వ్యాఖ్యాతగా వ్యవహరించిన శశికళను జిల్లా క్యాబినెట్ కార్యదర్శి పింకే శివకుమార్ను డాక్టర్ చప్పిడి ప్రత్యేకంగా అభినందించారు కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు అందర్నీ సత్కరించడం జరిగింది కార్యక్రమంలో అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఇన్నర్ విల్ కమిటీ మెంబర్ అలై మాటూరి శిరీష, జిల్లా కార్యదర్శి అలై పెంకె శివకుమార్, కోశాధికారి అలాయి కిరణ్ కుమార్, పి. డి. జి లు అలై టి వరలక్ష్మి, కె మునిరెడ్డి, టి ఎస్ ఎన్ రెడ్డి, కొయ్యన కుమారి, హోమ్ క్లబ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు అలై మద్ద వికాస్, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అలై పెంకె శ్రీనివాస్ బాబా అలై నీలపాల శ్రీనివాసరావు, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, అలై కాకరపల్లి శ్రీనివాస్, భద్రం ఇతర క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.